ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
19-12-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 319, పేజీలు : 12 వెల : 6.50


**జ్ఞానవాపి కేసులో కోర్టుకు ఎఎస్ఐ నివేదిక** 9లో

**క్రిస్మస్ వేడుకల్లో కాల్పులు: 16 మంది మృతి**

# ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డుల పంపిణి


సోమవారం లబ్దిదారులకు నూతన ఆరోగ్యశ్రీ కార్డులను అందజేస్తున్న సిఎం జగన్

**● వైద్య సేవల కోసం 55 నెలల్లో రూ. 32,279 కోట్ల వ్యయం ● 4.52 కోట్ల మందికి ఆరోగ్యశ్రీ సేవలు ● 'కంటి వెలుగు'లో 5 లక్షల మందికి కళ్లజోళ్లు ● గుంటూరు, కర్నూలు, విశాఖ, కడప, కాకినాడ, అనంతపురంలో ఆరు కేన్సర్ కేర్ సెంటర్లు ● జనవరి 1 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభం: సిఎం జగన్**

**విజయవాడ,డిసెంబరు18,ప్రభాతవార్త ప్రతినిధి:** వైద్యరంగంలో తమ ప్రభుత్వ దేశంలోనే ఎక్కడా లేని రీతిలో పలు విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి తెలిపారు. గత 55నెలల తమ పాలనలో వైద్య వ్యవస్థలో సంస్కరణలపై మొత్తం రూ.32,279 కోట్లు వ్యయం చేసినట్లు వివరించారు. ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరాపరిధిలో తమప్రభుత్వం ఏటా రూ.4,100 కోట్లు వ్యయం చేస్తుందన్నారు. ఆరోగ్యశ్రీ కింద పలు అంశాల్లో ప్రయోజనం కలిగించే నూతన స్మార్ట్‌కార్డులు రూపొందించామన్నారు. కంటి వెలుగు పరిధిలో 5లక్షల మందికి కళ్ళజోళ్ళు అందించే కార్యక్రమం జరుగుతుందన్నారు. సంక్రాంతినాటికి ఈ జోళ్ల అందించే కార్యక్రమం పూర్తి చేసే దిశలో చర్యలు తీసుకోవాలన్నారు. హృద్రోగ బాధితుల కోసం విశాఖ, గుంటూరు, కర్నూలులో మూడు వైద్యహబ్‌లు ఏర్పాటు చేసామన్నారు. గుంటూరు, కర్నూలు, విశాఖ, కడప, కాకినాడ, అనంతపురంలో ఆరు కేన్సర్ కేర్‌సెంటర్లు ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద ఉచిత చికిత్సల వ్యయపరిమితిని ప్రభుత్వం రూ.25లక్షలకు పెంచింది. మరింత మెరుగైన స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీతో పాటు లబ్దిదారులకు దిక్సూచి మాదిరిగా పని చేసే ఆరోగ్యశ్రీ యాప్‌ను ప్రతి ఒక్కరి సెల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేయించే కార్యక్రమాన్ని అమలులోకి తీసుకుని వచ్చింది. దీనివలన ఆరోగ్యశ్రీ పరిధిలో ఉచిత వైద్యసేవలు ఎలా పొందాలి, ఎవరిని అడగాలి అనే సందేహాలకు సమాధానం లభిస్తోంది.

ఈ యాప్ గురించి ప్రతి ఇంట్లో వివరించే కార్యక్రమంతో పాటు నూతన ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీకి ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. సోమవారం తాడేపల్లిలోని తన మజిలీ కార్యాలయం నుంచి సిఎం జగన్ ఈ కార్యక్రమాలన్నింటిని వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ≫11


ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రాన్ని సోమవారం వారణాసిలో ప్రారంభించిన ప్రధాని మోడీ. చిత్రంలో యుపి సిఎం ఆదిత్యనాథ్ తదితరులు

**ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రం** 9లో

## పార్టీ ఎమ్మెల్యేలతో సిఎం వరుస భేటీలు

**రానున్న ఎన్నికల నేపథ్యంలో వారితో విడివిడిగా చర్చలు**

**విజయవాడ,డిసెంబరు18,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే ఏడాది జరుగునున్న సార్వత్రిక ఎన్నికలకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తున్నారు. ఎంఎల్ఏలతో వరుస భేటీలను నిర్వహిస్తున్నారు. ఆయా నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితిపై ఆయన ఇప్పటికే నివేదికలను తెప్పించుకున్నారు. ఎక్కడ ఏ శాసన సభ్యుడు సమర్థవంతంగా వ్యవహరిస్తున్నారో, ఎవ్వరికి విజయ అవకాశాలున్నాయో ఆయన నివేదికలనను తెప్పించుకుని అధ్యయనం చేస్తున్నారు. రాష్ట్రంలో పార్టీ మొత్తం అసెంబ్లీ స్థానాల్లో గెలవాలన్న లక్ష్యంతో పనిచేయా లని ఆయన పార్టీ క్యాడర్‌కు, ప్రజాప్రతినిధులకు పిలుపు నిచ్చారు. ఈ క్రమంలో 11 నియోజక వర్గాలకు ఇన్‌చార్జ్‌లను మార్చారు. అంటే అభ్యర్థులను మార్చారు. మంత్రులు ఆదిమూలపు సురేష్, మెరుగు నాగార్జున, విడదల రజనిలను వేరే నియోజకవర్గాల అభ్యర్థులుగా నియమించారు. ఆయా నియోజకవర్గాల్లో ప్రజల్లో పార్టీ గత ఎన్నికల తరువాత బలీష్టంగా ఉందనే నివేదికలను క్షుణంగా అధ్యయనం చేసిన తరువాతనే ఆయన అభ్యర్థులను మార్చారని పార్టీలో కీలకనేతలుగా వ్యవహరిస్తున్న వారి వ్యాఖ్య, తమను నియోజక వర్గం మార్చినా అక్కడ తాము గెలుస్తామని మంత్రులు ఆదిమూలపు సురేష్, మెరుగ నాగార్జున, విడదల రజనీ దీమాను వ్యక్తం చేసారు.

సిఎం జగన్ మరో 30వరకు నియోజక వర్గాల అభ్యర్థులను మారుస్తారనే కథనాలు ప్రచారంలో ఉన్నాయి. వారిలో కొద్దిమంది అసలు టిక్కెటు ఎక్కడా లభించదనే ఊహాగానాలున్నాయి. ఈ నేపథ్యంలో సిఎం జగన్ సోమవారం పలువురు ఎంఎల్ఏలను ఒక్కొక్కరిగా తన కార్యాలయానికి పిలుపించుకుని వరుస భేటీలు నిర్వహించినట్లు కీలక సమాచారం. వారి, వారి నియోజకవర్గాల పరిస్థితులపై సిఎం జగన్ సమీక్షను నిర్వహించినట్లు చెబుతున్నారు. ఆయా నియోజకవర్గాలో పార్టీకున్న గుర్తింపు, ఎంఎల్ఏల గ్రాఫ్ గురించి కీలకంగా సిఎం జగన్ మాట్లాడినట్లు సమాచారం. నేడు ఆయన పోలవరం ఎంఎల్ఎ తెల్లం బాలరాజు, పిఠాపురం, జగ్గంపేట, ప్రత్తిపాడు, గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యేలకు సిఎం జగన్ కార్యాలయం నుంచి పిలుపు అందింది. వీరితో సిఎం జగన్ విడి. విడిగానే ఎక్కువ సమయం తీసుకుని మాట్లాడినట్లు కీలక సమాచారం. గోదావరి జిల్లాల్లో రాజకీయ పరిస్థితులపై ఆయన ఎంఎల్ఏలే ఆశ్చర్యపోయే అంశాలు సీఎం జగన్ వారికిచెప్పినట్లు సమాచారం. మనం గతంలో కన్నా ఆ జిల్లాలో ఎక్కువ సీట్లు గెలుస్తామనే ≫2

## 79 మంది ఎంపీల సస్పెన్షన్

**భద్రతా వైఫల్యంపై కొనసాగుతున్న ఆందోళనలు**

**హోంమంత్రి అమిత్‌షా సభలో ప్రకటన చేయాల్సిందే: పట్టు వదలని విపక్షాలు**

**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** పార్లమెంట్‌లో భద్రతా ఉల్లంఘన తీవ్రమైనదని, దీనిపై చర్చ అవసరం లేదని, సమగ్ర విచారణ జరగాలని ప్రధానమంత్రి మోడీ పిలుపునిచ్చినప్పటికీ ఉభయ సభల్లో ప్రతి పక్షాలు వెనక్కి తగ్గడం లేదు. పార్లమెంట్ ఉభయ సభల్లో మొత్తం 79 మంది ఎంపిలను సస్పెండ్ చేశారు. ఈ ఘటనపై కేంద్రహోంమంత్రి అమిత్‌షా ప్రకటన చేయాలని విపక్ష ఎంపిలు పట్టువిడుపులు లేని ధోరణిలోఆందోళన సాగిస్తుండటంతో తాజాగా 30 మందికిపైగా ఎంపిలు సస్పెండయ్యారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ముగిసేంత వరకూ వీరి సస్పెన్షన్ అమలులో ఉంటుంది. పార్లమెంట్‌లో గతవారం సంభవించిన భద్రతా వైఫల్యం ఘటనపై ఉభయ సభల్లో ఆందోళనలు కొనసాగుతున్నాయి. విపక్షాల నిరసనలతో సోమవారం కూడా లోకసభ, రాజ్యసభల్లో కార్యకలాపాలు స్తంభించాయి. మరోవైపు, లోకసభలో ఆందోళనచేస్తున్న విపక్ష ఎంపిలపై స్పీకర్ మళ్లీ సస్పెన్షన్ వేటు వేశారు. కాగా, ఇదే ≫2

## కష్టాలు వింటూ, కన్నీళ్లు తుడుస్తూ..


సోమవారం విశాఖ జిల్లా యువగళం పాదయాత్రలో లోకేష్, కుటుంబ సభ్యులు, అచ్చెన్నాయుడు తదితరులు

**226 రోజుల్లో 3132 కి.మీ. సాగిన యువగళం పాదయాత్ర**

**విశాఖ జిల్లాలో విజయవంతంగా పూర్తి**

**భవిష్యత్తులో సాధించే విజయాలకు ఇది పునాది: నారా లోకేష్**

**విశాఖపట్నం, డిసెంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్మోహన్ రెడ్డి అవినీతి, ఆరాచకపాలనలో బాధితలుగా మారిన ప్రజలకు నేనున్నానని భరోసా ఇచ్చేందుకు లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సోమవారం విశాఖ జిల్లా అగనంపూడి వద్ద విజయవంతంగా పూర్తయింది. ఈ ఏడాది జనవవరి 27 తేదిన కుప్పం శ్రీవరదరాజు స్వామి పాదాల చెంద నుంచి ప్రారంభమైన యువగళం పాదయాత్ర 5 కోట్ల మంది ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ ప్రజాచైతన్యమే లక్ష్యంగా ముందుకు సాగింది. రాష్ట్రంలో 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 232 మండలాలు, మున్సిఫాల్టీలు, 2028 గ్రామాల మీదుగా 226 రోజులపాటు 3132 కిలోమీటర్ల మేర యువగళం పాదయాత్ర సాగింది. ఉద్యోగాలు లేక నిరాశ నిస్పృహాలతో కొట్టుమిట్టాడుతున్న యువతవైపు .. ఇంటి నుంచి బయటకు వెళ్తే తిరిగి క్షేమంగా తిరిగివస్తామనే గ్యారంటీలేక భయాందోళనలతో బతుకుతున్న మహిళలు, మరోవైపు అడ్డగోలు బాదుడుతో బతుకుభారంగా మారిన జనం మరో వైపు.. ఇలా అడుగడుగునా ఆభద్రతాభావం, నిరాశ నిస్పృహాలతో కొట్టుమిట్టాడుతున్నప్రజలకు నేనున్నానంటూ లోకేష్ భరోసానిచ్చారు. ప్రజలు కష్టాలు వింటూ , కన్నీళ్లు తుడుస్తూ సాగిన యువగళం పాదయాత్ర ప్రజాచైతన్యంలో సంపూర్ణవిజయం సాధించింది. యువగళం పాదయాత్ర జగన్మోహన్ రెడ్డి మాదిరి శని, ఆదివారాల్లో వీక్లీ ఆఫ్‌లతో ఆషామాషీగా ముందుకు సాగలేదు. పార్టీ అధినేత చంద్రబాబు అరెస్టు, తారకరత్న మరణం వంటి అనివార్యమైన పరిస్థితుల్లో మినహా ఎటువంటి విరామలేకుండా నారాలోకేష్ పాదయాత్ర సాగింది. రాయలసీమలో 48 డిగ్రీల మండుటెండుల్లో సైతం యువగళం ఆగలేదు.

ఎమ్మిగూరు నియోజకవర్గంలో జోరువర్షాన్ని సైతం యాత్రను కొనసాగించారు. పాదయాత్ర నంద్యాల చేరుకున్న సమయంలో అభిమాన్లు తాకిడికి చేయి నొప్పితో బాధపడుతున్న సమయంలో కొద్ది రోజులు విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు చెప్పినా యువనేత లెక్కచేయలేదు. ఎన్ని ఆటంకాలు ఎదురైన ఉక్కు సంకల్పంతో లక్ష్యం దిశగా పయనించారు లోకేష్. యువగళం పాదయాత్రలో యువనేత లోకేష్ 70బహిరంగసభలు, 155 ముఖా ≫10


కోతకు గురవుతున్న ఉప్పాడ తీరప్రాంతం

## తెగిపోయిన రక్షణ 'వల'యం!

**కోతకు గురవుతున్న ఉప్పాడ, కోనపాపపేట తీరం, మత్స్యకార గృహాలు**

**శాశ్వత పరిష్కారం శూన్యం**

**ప్రకటనలకే పరిమితమైన నాయకుల హామీ**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబరు 18, ప్రభాతవార్త:** అందమైన సుందర ఉప్పాడ తీర ప్రాంతం తుఫానులు, అల్పపీడనాలు కారణంగా ఇప్పటికే తన సహజత్వాన్ని కొల్పోవడంతో పాటు ఉనికిని కూడా కొల్పోబోతోంది. నిత్యం విరుచుకుపడే సముద్ర కెరటాల తాకిడితో మత్స్యకార గ్రామాలు ప్రమాదకర స్థితిలోకి వెళ్లిపోయాయి. తుఫానులు వచ్చినప్పుడు హడావిడి చేసే నాయకులు, అధికారులు మాటలు ప్రకటనలకే పరిమితమవుతున్నాయి. తుఫానువచ్చిన ప్రతీసారి హామీలు యధావిధిగానే ఇస్తున్నారే తప్ప ఆచరణలోకి మాత్రం నోచుకోవడం లేదు, ఉప్పాడతో పాటు శివారు గ్రామాల రక్షణకు రక్షణ గోడ ఏర్పాటు చేస్తామని గత టిడిపి పాలనలో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, ప్రస్తుత అధికార పార్టీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు మత్స్యకారులకు ఇచ్చినహామీ ఆచరణలోకిమాత్రం తీసుకు రాలేక పోయాను. ఇరువురు కూడా ప్రతీ ≫2

## భారీ పేలుళ్లకు ఐసిస్ కుట్ర?


కర్ణాటకలో ఎన్ఐఎ సోదాలు జరుపుతున్న దృశ్యం

**కర్ణాటక, మహారాష్ట్ర, బీహార్, మధ్యప్రదేశ్, ఛతీస్‌గఢ్, ఒడిశా, జార్ఖండ్‌లలో ఎన్ఐఎ సోదాలు**

**బళ్లారిలో ఎనిమిది మంది ఉగ్రవాదుల అరెస్టు, భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం**

**పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాతో లింకులున్నట్లు నిర్ధారించిన ఎన్ఐఎ**

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** మధ్య ఆసియాతో పాటు యూరప్ దేశాలలో గతంలో వరుస పేలుళ్లకు పాల్పడిన ఇస్లామిక్ స్టేట్స్ (ఐసిస్) ఉగ్రవాదులు భారత్‌లో మరోసారి వరుస పేలుళ్లు జరిపేందుకు కుట్ర పన్నారు. కర్ణాటకలోని బళ్లారి కేంద్రంగా జరిగిన ఈ కుట్రను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) సోమవారం భగ్నం చేసింది. ఈ సందర్భంగా బళ్లారిలో ఐసిఎస్ నాయకుడు మినాజ్ అకా మహమ్మద్ సులేమాన్ సహా ఎనిమిది మందిని అరెస్టు చేసిన ఎన్ఐఎ అధికారులు పెద్ద ఎత్తున పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఇదే సమయంలో కర్ణాటక, బీహార్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, జార్కండ్‌లోని 19 చోట్ల సోదాలు కూడా నిర్వహించిన ఎన్ఐఎ అధికారులు ఐసిఎస్ కుట్రకు సంబంధించిన అనేక విషయాలను రట్టు చేశారు.

భారత్‌పై నిషిద్ధ ఐసిఎస్ ఉగ్రవాదుల కుట్రలు ఆగడం లేదు. ఇప్పటి వరకు తమ సంస్థ తరపున ఉగ్రవాదులను భర్తీ చేసుకుంటూ వారిచేత పేలుళ్లకు పాల్పడిన ఐసిస్ తాజాగా ఏడాది క్రితం నిషేధానికి గురైన మరో ఉగ్రవాద సంస్థ పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాతో చేతులు కలిపినట్లు ఎన్ఐఎ విచారణలో తేలింది. తమపై కేంద్రం నిషేధం విధించడంతో పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా తన పేరును పీపుల్స్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాగా మార్చుకోగా ఈ సంస్థతో ఐసిఎస్ చేతులు కలిపి తాజాగా దేశ వ్యాప్తంగా పలుచోట్ల పేలుళ్లకు కుట్ర పన్నింది. కర్ణాటకలోని బళ్లారి కేంద్రంగా జరిగిన ఈ కుట్రను ఎన్ఐఎ భగ్నం చేసింది. ఈ సందర్భంగా సోమవారం నాడు ఎన్ఐఎ అధికారులు బళ్లారితోపాటు కర్నాటకలోని పలు ప్రాంతాలు, బిహార్, మధ్యప్రదేశ్, ఛతీస్ఘడ్, ఒడిషా, మహారాష్ట్రలోని పూణె, ≫2



## 'డాన్' దావూద్‌పై విష ప్రయోగం?

**తీవ్ర అస్వస్థతతో కరాచీలోని ఆస్పత్రిలో చేరిక**

**ఇస్లామాబాద్, డిసెంబరు 18:** పరారీలో ఉన్న అండర్ వరల్డ్ డాన్, ముంబయి పేలుళ్ల సూత్రధారి దావూద్ ఇబ్రహీం తీవ్ర అనారోగ్యంతో కరాచీలోని ఆస్పత్రిలో చేరినట్లు సమాచారం. అతనిపై విష ప్రయోగం జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. భారీ భద్రత నడుమ అతడికి ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్లుగా ఆంగ్ల మీడియా కథనాలు వెలువడుతున్నాయి. రెండు రోజుల క్రితమే అతడిని ఆస్పత్రిలో చేర్చారట. మీడియా కథనాల ప్రకారం ..కరాచీలోని ఓ ఆస్పత్రిలో ఫ్లోర్ మొత్తం ఖాళీ చేసి కేవలం దావూద్ ఒక్కడినే ఉంచి చికిత్స అందిస్తున్నట్లు ఆంగ్ల మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. మీడియాల కథనాల ప్రకారం కరాచీలోని ఓ ఆస్పత్రిలో ఫ్లోర్ మొత్తం ఖాళీ చేసి కేవలం దావూద్ ఒక్కడినే ఉంచి చికిత్స అందిస్తున్నారు. కేవలం వైద్యులు, కుటుంబ సభ్యులు మాత్రమే ఆ అంతస్తుకు అనుమతి స్తున్నారు. అయితే, ఈ వార్తలపై ఎలాంటి అధికార ధ్రువీకరణ లేదు. వీటిపై దావూద్ సమీప బంధువులనుంచి సమాచారం సేకరించేందుకు ముంబయి పోలీసులు ప్రయత్నిస్తున్నారు. మరో వైపు, పాకిస్థాన్‌లో రాత్రి నుంచే ఇంటర్నెట్ సేవ లకు అంతరాయం కలిగిట్లు తెలుస్తోంది. యూట్యూబ్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా వెబ్‌సైట్‌లు కూడా డౌన్ అయినట్లు సమాచారం. ముఖ్యంగా కరాచీ, లాహోర్, రావల్పిండి వంటి ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయినట్లు పాకమీడియా కథనాలు వెల్లడించాయి.

## మళ్లీ ముసురుతున్న కరోనా

**రాష్ట్రాలను అప్రమత్తం చేసిన కేంద్రం**

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కొవిడ్-19 కేసులు పెరుగుతున్నాయి. కేరళలో కొత్త సబ్ వేరియంట్ వెలుగు చూసిన దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో కరోనా సమయంలో తీసుకున్న జాగ్రత్తలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాలను హెచ్చరిస్తూ తాజా అడ్వైజరీ జారీ చేసింది. రానున్న పండుగల సీజన్‌లో వైరస్ కట్టడి చర్యలను ముమ్మరంగా చేపట్టాలని సూచించింది. ఇన్‌ఫ్లుయెంజా తరహా కేసులను జిల్లాస్థాయిలోనే నమోదు చేసి వాటిపై పర్యవేక్షణ ఉంచాలని తెలిపింది. కరోనా వైరస్ కొత్త సబ్ వేరియంట్ జేఎన్1 కేసులు ఇటీవల కేరళలో వెలుగు చూసిన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన కేంద్ర ఆరోగ్యశాఖ భారత్ సహా 38 దేశాల్లో ఈ కొత్త వేరియంట్ గుర్తించినట్లు వెల్లడించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన సూచనల మేరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్రాలను హెచ్చరించింది. అప్రమత్తంగా ఉంటూ, కొత్త కేసులపై నిఘా ఉంచాలని ఆదేశించింది. ఆర్‌టీపీసీఆర్ టెస్టులు ఎక్కువ సంఖ్యలో చేయాలని వేరియంట్ తెలుసుకునేందుకు జీనోమ్ సీక్వెన్స్ టెస్టులు నిర్వహించాలని సూచించింది. వృద్దులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవాళ్ల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని తాజా అడ్వైజరీలో కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది.

# ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డుల పంపిణీ



ఆరోగ్యశ్రీ నూతన స్మార్ట్‌కార్డుల పంపిణీని వర్చువల్‌గా ప్రారంభిస్తున్న సిఎం జగన్

≫ కార్యాలయంలో అందుబాటులో ఉన్న పలువురు లబ్ధిదారులకు సిఎం జగన్ నూతన ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను అందజేసారు.రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లు,నగరపాలక సంస్థల కమీషనర్లు,వైద్యాధికారులతో సిఎం జగన్ వర్చువల్‌గా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వహయాంలో వైద్య ఆరోగ్యరంగంలో పలు కీలక మార్పులు తీసుకుని వచ్చామన్నారు.నేటి నుంచి కొత్త ఫీచర్లుతో కూడిన ఆరోగ్యశ్రీ కార్డులు ఇంటింటికి పంపిణీ చేస్తారన్నారు.కనీసం ఇంటికి ఒకరికి ఆరోగ్యశ్రీ యాప్‌ను డౌన్‌లోడ్ చేయిస్తామన్నారు.తద్వారా 1.48కోట్ల కుటుంబాలకు,4.52 కోట్ల మంది లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీసేవలపై విస్తృతంగా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. దిశ యాప్ తరహాలో ప్రతి ఇంటిలోనూ విధిగా ఆరోగ్యశ్రీయాప్‌ను డౌన్‌లోడ్ చేయించాలన్నారు.ప్రతి కార్డులో క్యూఆర్ కోడ్,లబ్ధిదారుని ఫోటో, కుటుంబ యాజమాని పేరు,ఫోన్ నెంబర్, కుటుంబ సభ్యుల వివరాలు, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులో పొందుపరిచిన లబ్ధిదారుని ఆరోగ్య వివరాలతో ఆభా ఐడి ఉంటుందన్నారు. ఆరోగ్యశ్రీ కార్డులో పొందుపరిచిన క్యూఆర్‌కోడ్‌తో లాగిన అవ్వడం ద్వారా రోగి చేయించుకుననే వ్యాధి నిర్ధారణ పరీక్షలు,తీసుకుంటున్న వైద్యం,చికిత్సలు,డాక్టర్ సిఫార్సులు, సమీపంలోని ఆస్పత్రులు,ఆ ఆస్పత్రులకు చేరేందుకు గూగుల్ మ్యాప్స్ ద్వారా అనుసంధానించబడిన మార్గాలు,ఆరోగ్యమిత్ర కాంటాక్ట్ నెంబర్లు తెలుసుకునే వెసులుబాటు,తద్వారా రోగి ఆరోగ్య పరిస్థితులపై డాక్టర్లుకు,సిబ్బందికి పూర్తి అవగాహన,మెరుగైన ఉచిత వైద్యం అందించేందుకు సులభతరం అవుతుందన్నారు.

ఇప్పుడు ఆరోగ్యశ్రీ పథకం పరిధిలో రూ.25లక్షల వరకు ఉచిత వైద్యం, ఇప్పటికే క్యాన్సర్ వంటి వ్యాధులకు ఎంత ఖర్చయినా పూర్తి ఉచితంగా చికిత్సను ప్రభుత్వం అందిస్తోందన్నారు.వ్యాధి నివారణ సేవల్లో (ప్రివెంటివ్ హెల్త్ కేర్)లో ఏపి దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఆరోగ్యశ్రీకార్డులకు సంబంధించి ఈ-కెవైసీ చేయడం జరుగుతుందన్నారు.ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ ద్వారా వైద్యసేవల్లో మంచి ఫలితాలను సాధిస్తున్నామన్నారు.గత ప్రభుత్వంలో మాదిరిగా వైద్యం కోసం డబ్బులు పట్టుకొని తిరగాల్సిన అవసరంలేకుండా,మీ ఊరిలోనే మీ ఇంటి ముంగిట ఉచిత వైద్యం అందిస్తున్నామన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి గ్రామంలో విలేజీ క్లినిక్,ప్రతి మండలానికి కనీసం రెండు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, ప్రతి పిహెచ్‌సీలో ఇద్దరు ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు.ఒక 104 సంచార వైద్యశాలతో వైద్యుల అనుసంధానం జరుగుతుందన్నారు.

ఒక వైద్యుడు ఆరోగ్య కేంద్రంలో ఉంటే మరొక డాక్టరు తనకు కేటాయించిన గ్రామాలలోని డాక్టర్ వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్,పాఠశాల,అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి వైద్యసేవలు అందిస్తున్నాయన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలోని ఏ ఒక్క పోస్టూ ఖాళీగా ఉండకూడదనే ఉద్దేశంతో కొత్తగా 53,126 మందికిపైగా వైద్యసిబ్బందిని నియమించిన వైఎస్ జగన్ ప్రభుత్వం సగటున దేశంలోనే ప్రభుత్వ ఆస్పత్రుల్లో స్పెషలిస్టు వైద్యుల కొరత 61శాతంగా ఉంటే మన రాష్ట్రంలో అది కేవలం 4శాతం మాత్రమే కావడం మనకు గర్వకారణమన్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2లో భాగంగా వచ్చే జనవరి1 నుంచి ప్రతి వారం గ్రామీణ ప్రాంతాల్లో మండలానికి ఒక గ్రామ సచివాలయంలో, పట్టణ ప్రాంతాల్లో ప్రతి వారం ఒక వార్డు పరిధిలో జగనన్న ఆరోగ్యసురక్ష శిబిరాలు నిర్వహిస్తామన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ సూచనమేరకు సెంట్రల్ డ్రగ్ స్టోర్ నుంచి పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా విలేజ్ క్లినిక్కులకు మందులు చేరవేసి, అక్కడి నుంచి ఏఎన్ఎంల ద్వారా సురక్ష కార్యక్రమంలో గుర్తించిన రోగులకు నేరుగా ఇంటి వద్దనే ప్రపంచ ఆరోగ్య సంస్థ,జీఎంపీ ప్రమాణాలు గల మందులు ఉచితంగా అందించే ప్రక్రియకు శ్రీకారం చుట్టామన్నారు.మందులు అయిపోయిన తరువాత వాటి కోసం ఎక్కడికి వెళ్లాల్సిన అవసరంలేకుండా విలేజ్ క్లినిక్స్,ఫ్యామిలీ డాక్టర్‌తో అనుసంధానం చేసి నేరుగా ఇంటికే వచ్చి అందించే సదుపాయం కల్పించామన్నారు.గత ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ వైద్యసేవలు అరకొరగానే ఉండేవన్నారు.ప్రాణాలు నిలుపుకోవడానికి ప్రజలు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉండేదన్నారు.క్యాన్సర్ వంటి వ్యాధులకు ప్రత్యేకంగా ఏ విధమైన వెసులుబాటు లేదన్నారు.

ఆరోగ్యశ్రీ కోసం గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం ఏటా రూ.1,304 కోట్లు వ్యయం చేసిందన్నారు.1059 చికిత్సలకు మాత్రమే ఆరోగ్యశ్రీ పరిమితి చేసారన్నారు.అందుకు భిన్నంగా తమ ప్రభుత్వం వైద్యం ఖర్చు రూ.1000దాటిన చికిత్సలకు ఒక్క పైసా కూడా ఖర్చులేకుండా ఉచితంగా వైద్యం అందించాలనే తాపత్రయంతో చికిత్స వ్యయం పరిమితిని పెంచామన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలోకి క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు అపరిమితంగా ఉచిత వైద్యసేవలు అందిస్తున్నామన్నారు.నెట్ వర్కు ఆస్పత్రుల సంఖ్య 2,304కి పెంపు చేసామన్నారు.ఆరోగ్యశ్రీ సేవలు పొందిన వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని తరువాత ఆస్పత్రులకు క్రమ తప్పకుండా బిల్లులు చెల్లిస్తున్నామన్నారు.

గత ప్రభుత్వ బకాయిలు రూ.680కోట్లు కూడా చెల్లించిన ఘనత మన ప్రభుత్వానిదన్నారు.మన రాష్ట్రంలో పాటు హైదరాబాద్‌లో 85,బెంగుళూరులో 35,. చెన్నయిలో 16 ఆసుపత్రులలో 716 ప్రొసీజర్లు_లో చికిత్సలు ఆరోగ్య శ్రీ పరిధిలో జరుగుతున్నాయన్నారు.వైఎస్ఆర్ ఆరోగ్య ఆసరా ద్వారా రోజుకు రూ.225 చొప్పున నెలకు రూ.5వేలు ఇస్తున్నామన్నారు.వైద్యుల సూచన మేరకు ఎన్ని రోజులైనా ఆరోగ్య ఆసరా అందిస్తు_మన్నారు.ఇప్పటి వరకు ఆరోగ్య ఆసరా పరిధిలో 25,27,870 మందికి రూ.1,310 కోట్లు ప్రయోజనం కల్పించామన్నారు.చికిత్స పూర్తయి ఇంటికి వెళ్లే రోగులకు రూ.300 చార్జీలు అందిస్తున్నారు.ఆరోగ్యశ్రీ పరిధిలో పారదర్శకత ఉండాలన్నారు.ఎక్కడైన అవినీతి జరిగినట్లు ఉంటే,తక్షణం 104 నెంబరుకు ఫోన్ చేయాలన్నారు.దీని ద్వారా జగన్‌కు చెబుదాంకు సమాచారం అందడం జరుగుతుందన్నారు,సంబంధిత పరిస్థితిని చక్కదిద్దు_తామన్నారు.ఆపత్కాలంలో ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించేలా 1,704 వాహనాలు 104,108 సేవల కోసం కొనుగోలు చేసి వినియోగిస్తున్నామ న్నారు.తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్‌తో కలిసి అందుబాటులో ఉన్న మొత్తం వాహనాలు 2,204 అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10,132 విలేజ్ హెల్త్ క్లినిక్స్,పట్టణ ప్రాంతాల్లో 542 అర్బన్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా వైద్యసేవలు అందిస్తున్నామన్నారు.

రూ.785 కోట్లతో ఉద్దానం ప్రాంతంలో డాక్టర్ వైఎస్సార్ సుజలధార సురక్షిత మంచినీటి ప్రాజెక్టు,పలాసలో కిడ్నీ రిసెర్చ్,సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటు చేసామన్నారు.గిరిజన ప్రాంతాలైన సీతంపేట, పార్వతీ పురం, రంపచోడవరం,బుట్టాయిగూడెం,దోర్నాల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణం చేపట్టామన్నారు.పాడేరు,పార్వతీపురం,నర్సీపట్నం,గిరిజన ప్రాంతాల్లో మెడికల్ కాలేజీలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.పిల్లల హార్ట్ ఆస్పత్రిని తిరుపతిలో,మానసిక ఆరోగ్యకేంద్రాన్ని కడపలో.,కిడ్నీ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిని పలాసలో అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ద్వారా సీఎం జగన్‌ను ఆరోగ్యాంధ్రప్రదేశ్‌ను తద్వారా ఆర్ధికంగా పరిపుష్టమైన రాష్ట్రాన్ని రూపొందించాలనుకుంటున్నారన్నారు.దేశంలోనే ఎక్కడలేని రీతిలో సామాన్యులకు సైతం ఖరీదైన వైద్యం అందుబాటులోకి తీసుకుని వచ్చిన ఘనత సిఎం జగనదన్నారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ,వైద్యఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి మువ్వా తిరుమల కృష్ణబాబు,డీజీపీ కెవి రాజేంద్రనాద్‌రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.వర్చువల్‌గా నెల్లూరు,విశాఖల నుంచి మం త్రులు గుడివాడ అమర్నాథ్, కాకాని గోవర్ధన్‌రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:18/12/23

DAY - SINGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 863577
2nd Prize Rs.7000/- 86875
3rd Prize Rs.3500/-
03990 05897 11006 22105 25677
42840 45659 46276 94705 97756
4th Prize Rs.200/-
0101 1218 1705 4952 7299 7570 7593
8436 9051 9282
5th Prize Rs.100/-
0334 0585 0731 2170 3145 3809 4013
4446 5518 5754
6th Prize Rs.50/-
0242 1518 3097 4539 5577 7050 8985
0406 1688 3326 4551 5778 7117 9031
0644 1754 3592 4562 5819 7192 9126
0673 1772 3606 4721 6103 7503 9217
0766 1996 3699 4782 6126 7728 9469
0860 2010 3845 4818 6189 7814 9586
1242 2032 3958 4833 6210 7840 9608
1257 2039 3980 4936 6381 7860 9634
1267 2148 4002 4940 6710 7975 9689
1347 2151 4084 5044 6819 8092 9722
1390 2207 4133 5054 6846 8115
1400 2374 4326 5102 6855 8264
1476 2578 4367 5179 6872 8374
1477 2690 4477 5258 6894 8521
1504 2799 4537 5540 7020 8601

DAY - KUIL SERIES Dr No:218
1st Prize Rs.100000/- 723625
2nd Prize Rs.7000/- 51058
3rd Prize Rs.3500/-
03111 13751 14116 20185 25962
30281 49616 52205 83261 97505
4th Prize Rs.200/-
0712 1227 1450 3620 4078 4638 5388
5609 5627 9960
5th Prize Rs.100/-
1266 2970 3464 3605 4270 5010 7076
8559 9233 9453
6th Prize Rs.50/-
0067 1436 3669 4975 6711 8258 9143
0134 1702 3712 5619 6862 8372 9225
0202 2165 3808 5834 6872 8497 9429
0251 2349 3929 5898 7051 8512 9441
0566 2656 3987 6035 7104 8562 9467
0671 2707 3998 6122 7158 8640 9472
0689 2942 4104 6187 7499 8641 9597
0720 3096 4130 6220 7535 8644 9746
0760 3239 4230 6223 7561 8796 9976
0829 3272 4272 6241 7594 8804 9977
1152 3302 4357 6345 7596 8838
1159 3329 4378 6394 7941 8869
1236 3455 4696 6466 7998 8894
1302 3482 4789 6585 8177 9023
1341 3524 4843 6695 8229 9069

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:18/12/23

DAY - ROSA SERIES Dr No:218
1st Prize Rs.100000/- 136214
2nd Prize Rs.7000/- 26290
3rd Prize Rs.3500/-
40205 43797 55112 63994 66736
69252 75568 81277 88748 96579
4th Prize Rs.200/-
0474 1164 2792 3887 4400 4787 4914
6147 6521 9349
5th Prize Rs.100/-
1489 1490 2007 2381 3630 4879 7452
7592 8195 9706
6th Prize Rs.50/-
0049 1622 2583 3974 5386 6813 8797
0192 1738 2609 4090 5493 7349 8805
0264 1809 2872 4104 5587 7376 8862
0569 1887 3052 4134 5608 7482 9260
0868 1922 3070 4229 5655 7518 9311
1090 1928 3083 4356 5805 7540 9488
1129 1943 3162 4495 5819 7649 9591
1132 2070 3177 4587 6075 7803 9653
1196 2238 3226 4683 6220 7976 9835
1199 2337 3249 4694 6318 7994 9852
1280 2391 3425 4718 6327 8138
1496 2423 3554 4888 6680 8269
1548 2432 3642 4997 6689 8365
1593 2457 3854 5134 6700 8403
1603 2575 3918 5164 6800 8773

DAY - DEAR SERIES Dr No:218
1st Prize Rs.100000/- 247441
2nd Prize Rs.7000/- 42333
3rd Prize Rs.3500/-
02937 14815 14924 20916 33017
44211 50247 60451 85344 90747
4th Prize Rs.200/-
1605 2574 4063 4552 5255 5799 6408
8423 9543 9680
5th Prize Rs.100/-
0828 4480 4976 5496 6477 6831 7737
8119 8264 9327
6th Prize Rs.50/-
0042 1540 3231 5467 6784 7706 8637
0098 1545 3304 5500 6829 7741 8801
0131 1554 3391 5577 6877 7775 8864
0250 1625 3420 5986 6895 7806 8992
0276 1643 3424 6162 6903 7859 9064
0417 1894 3460 6228 6928 7889 9334
0564 2002 3630 6241 6939 8095 9346
0713 2109 3731 6342 7089 8117 9480
0810 2288 3937 6427 7182 8120 9559
0854 2436 4260 6488 7256 8131 9733
1136 2907 4460 6535 7302 8255
1161 2932 4583 6543 7513 8366
1266 3083 4956 6550 7523 8463
1397 3137 5429 6593 7538 8477
1528 3183 5454 6715 7676 8485

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:18/12/23

DAY - THANGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 316118
2nd Prize Rs.7000/- 14030
3rd Prize Rs.3500/-
08210 15726 23001 25337 32914
37126 52170 60575 90989 90997
4th Prize Rs.200/-
2069 2395 2584 5007 5107 5206 5494
6642 8475 9865
5th Prize Rs.100/-
1419 4588 5871 6009 6544 7819 8070
8241 8905 9973
6th Prize Rs.50/-
0172 2063 3602 4647 6267 7680 8784
0295 2175 3631 4750 6329 7760 8798
0437 2203 3755 5235 6359 7815 9044
0472 2366 3988 5458 6409 7942 9133
0494 2694 4041 5551 6451 7981 9374
0649 2730 4076 5658 6620 8128 9488
0701 2859 4156 5772 6641 8148 9607
0793 3006 4230 5866 6708 8171 9642
0980 3037 4299 5915 6749 8176 9813
1007 3066 4342 5996 7164 8181 9832
1442 3201 4400 6038 7243 8194
1627 3245 4448 6067 7315 8390
1819 3300 4504 6139 7376 8465
1869 3437 4523 6162 7497 8764
1884 3595 4578 6173 7586 8767

DAY - VAIRAM SERIES Dr No:77
1st Prize Rs.50000/- 952312
2nd Prize Rs.7000/- 61294
3rd Prize Rs.3500/-
03280 08095 19566 20083 45246
51078 58883 83553 86774 88340
4th Prize Rs.200/-
0458 1916 3186 6085 6615 6904 7260
7420 7616 8563
5th Prize Rs.100/-
1906 2830 4088 5208 5607 5980 6589
7518 7772 9119
6th Prize Rs.50/-
0014 1252 2448 3871 5317 6945 8911
0025 1321 2505 4098 5332 7107 9108
0040 1331 2530 4106 5678 7135 9228
0058 1533 2597 4155 5688 7198 9315
0103 1588 2633 4222 5929 7267 9470
0106 1730 2738 4289 5977 7402 9585
0141 1868 2899 4469 6139 7527 9683
0168 1884 2970 4538 6163 7671 9822
0236 1988 3065 4629 6195 7907 9839
0844 2090 3449 4833 6198 8102 9890
0898 2112 3549 4879 6676 8211
0927 2199 3562 4947 6763 8529
1045 2204 3690 4964 6769 8668
1088 2346 3781 5080 6869 8779
1211 2404 3789 5223 6898 8792

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:18/12/23

DAY - NALLANERAM SERIES Dr No:218
1st Prize Rs.50000/- 482349
2nd Prize Rs.7000/- 02802
3rd Prize Rs.3500/-
02012 03465 11270 16201 24631
35393 65304 75681 76608 85255
4th Prize Rs.200/-
0585 2381 5268 5359 5882 7772 8431
8706 9825 9913
5th Prize Rs.100/-
1272 1334 1625 2387 3446 3853 5504
6753 9351 9616
6th Prize Rs.50/-
0014 1641 3622 4992 6083 7153 8841
0042 1788 3689 5033 6491 7242 8872
0092 1996 3714 5238 6500 7280 9051
0203 2041 3906 5432 6620 7368 9068
0283 2307 3998 5500 6652 7508 9237
0323 2764 4035 5512 6686 7579 9270
0558 2803 4079 5596 6747 7729 9425
0696 2862 4097 5598 6837 7827 9764
0839 2940 4145 5712 6855 8103 9945
0906 3002 4224 5723 6934 8110 9989
0963 3065 4558 5730 6986 8428
1068 3124 4611 5785 7041 8432
1078 3314 4801 5788 7062 8690
1230 3460 4872 5796 7071 8701
1322 3468 4920 6075 7123 8801

DAY - MANI SERIES Dr No:77
1st Prize Rs.50000/- 396349
2nd Prize Rs.7000/- 03603
3rd Prize Rs.3500/-
08797 17818 24559 25027 41852
42094 53470 71836 78341 89938
4th Prize Rs.200/-
0325 0977 0998 3164 4190 4963 7835
8453 8759 9580
5th Prize Rs.100/-
0877 1994 3717 4436 6238 7203 7217
7421 8439 8505
6th Prize Rs.50/-
0101 2180 3914 5123 6242 8177 9578
0223 2339 3937 5175 6289 8231 9624
0244 2465 4033 5454 6398 8289 9653
0247 2476 4416 5555 6423 8342 9698
0464 2924 4461 5675 6450 8411 9718
0721 2957 4520 5683 6459 8494 9721
0810 3003 4573 5707 6484 8623 9755
0828 3136 4628 5717 6763 8657 9934
0860 3375 4688 5927 6872 8683 9963
0945 3596 4727 5980 6968 8702 9974
1365 3636 4826 6132 7127 8707
1470 3652 4869 6153 7214 8853
1627 3669 4958 6163 7560 9125
1965 3761 4966 6173 7587 9147
2032 3815 4976 6207 8110 9435

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:18/12/23

DAY - KUMARAN SERIES Dr No:218
1st Prize Rs.50000/- 328253
2nd Prize Rs.7000/- 24114
3rd Prize Rs.3500/-
00716 07522 32471 36545 48944
49121 63235 77833 78036 83379
4th Prize Rs.200/-
0561 0994 1017 2264 2292 3554 5019
5443 5728 9438
5th Prize Rs.100/-
0085 0755 2597 2894 2920 5101 5953
6686 8821 9970
6th Prize Rs.50/-
0194 1450 2923 4222 6418 7548 8895
0205 1860 3111 4334 6476 7839 9037
0334 2014 3157 4667 6514 7912 9107
0411 2033 3368 4770 6541 8003 9125
0433 2087 3424 4837 6871 8007 9216
0477 2255 3427 5099 6885 8251 9658
0516 2270 3520 5535 6894 8255 9708
0532 2353 3605 5685 6988 8368 9748
0619 2361 3793 5797 7038 8455 9828
0703 2393 3848 5820 7044 8545 9939
0848 2595 3862 5894 7065 8578
0993 2606 3930 5919 7239 8787
1012 2650 4071 5975 7268 8820
1198 2777 4195 6299 7326 8841
1327 2877 4206 6399 7481 8878

DAY - VISHNU SERIES Dr No:218
1st Prize Rs.50000/- 536387
2nd Prize Rs.7000/- 42813
3rd Prize Rs.3500/-
02350 18572 20361 34790 44257
57310 67957 71362 71707 96647
4th Prize Rs.200/-
0117 2675 3102 4527 4615 5182 6559
6586 6924 7317
5th Prize Rs.100/-
0817 1791 2235 2310 2744 3094 6427
7907 8288 9115
6th Prize Rs.50/-
0026 1764 2991 4827 6332 7432 8983
0234 1952 3128 5054 6357 7504 8998
0297 2054 3203 5066 6364 7564 9040
0420 2133 3234 5086 6379 7600 9159
0519 2193 3299 5091 6428 7911 9398
0566 2335 3427 5238 6579 8039 9434
0660 2391 3483 5283 6587 8104 9438
0747 2392 3554 5314 6640 8203 9453
0857 2394 3809 5398 6728 8220 9454
0876 2397 3956 5418 6751 8417 9768
1094 2612 4204 5420 6811 8424
1242 2626 4362 5538 6895 8757
1260 2645 4445 5632 7014 8768
1517 2745 4583 5917 7142 8849
1673 2975 4624 6176 7425 8934

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:18/12/23

DAY - SWARNALAXMI SERIES Dr No:218
1st Prize Rs.50000/- 831745
2nd Prize Rs.7000/- 86594
3rd Prize Rs.3500/-
18273 29948 31617 42345 42743
53427 64116 64815 75772 97344
4th Prize Rs.200/-
0830 1442 2116 2574 3851 4081 7216
7934 9073 9972
5th Prize Rs.100/-
1294 2457 3334 4397 4487 5813 7989
8452 8598 9883
6th Prize Rs.50/-
0030 1346 2750 4820 6742 7938 9129
0130 1382 2756 4903 6822 8031 9141
0174 1445 2947 5122 6838 8043 9241
0277 1506 3124 5219 7091 8227 9461
0322 1548 3653 5284 7114 8301 9500
0344 1595 3654 5653 7234 8443 9516
0436 1824 3671 5815 7291 8467 9653
0451 1937 3724 5873 7420 8494 9768
0481 2058 3750 6145 7532 8498 9828
0574 2134 3986 6153 7550 8516 9992
0992 2190 4179 6291 7602 8522
1012 2332 4231 6306 7623 8684
1056 2340 4415 6537 7714 8797
1092 2531 4524 6632 7735 8931
1261 2534 4579 6646 7783 8954

DAY - LION SERIES Dr No:77
1st Prize Rs.50000/- 685127
2nd Prize Rs.7000/- 63150
3rd Prize Rs.3500/-
17155 17742 28154 39606 41701
52588 63810 74618 85653 96431
4th Prize Rs.200/-
0390 0933 2324 2342 4670 5498 5951
6938 7548 8971
5th Prize Rs.100/-
3316 3963 5883 5934 6440 6751 7818
9367 9501 9859
6th Prize Rs.50/-
0104 1621 3309 5105 6296 7687 9036
0209 1625 3311 5123 6363 7791 9037
0275 1749 3366 5167 6423 7839 9058
0281 1763 3626 5205 6818 7986 9209
0348 1788 3992 5216 6840 8041 9230
0366 1826 4148 5228 6902 8060 9658
0452 2036 4172 5378 6997 8093 9673
0476 2129 4202 5395 7112 8135 9786
0559 2169 4425 5466 7126 8474 9819
0631 2406 4431 5642 7242 8561 9820
1041 2444 4878 5872 7314 8628
1095 2456 4903 5981 7359 8719
1303 2700 4905 6109 7440 8758
1382 2886 4981 6272 7645 8831
1596 3027 5010 6283 7668 8948



సోమవారం హైదరాబాద్ వచ్చిన రాష్ట్రపతి ముర్ముకు ఘనంగా స్వాగతం పలుకుతున్న తెలంగాణ గవర్నర్ తమిళిసై, సిఎం రేవంత్

# హైదరాబాద్‌లో రాష్ట్రపతి ముర్ము

## స్వాగతం పలికిన గవర్నర్ తమిళిసై, సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 18:** శీతాకాల విడిది కోసం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలంగాణలో ఐదు రోజుల పాటు పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో... సోమవారం సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు... రాష్ట్రగవర్నర్ తమిళిసై సౌందర రాజన్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క,మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,డిజిపి రవి గుప్తా ఇతర అధికారులు విమానాశ్రయంలో స్వాగతం పలికారు. అనంతరం ఆమె నేరుగా బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి వెళ్లారు.

# 79 మంది ఎంపీల సస్పెన్షన్

≫ కారణంతో గత వారంలో 13 మంది ఎంపిలపై సస్పెన్షన్ వేటు పడింది. వీరితోపాటు ప్రివిలేజ్ కమిటీ వద్ద నివేదిక పెండింగ్‌లో ఉన్నందున మరో ముగ్గురు ఎంపిలు సస్పెన్షన్‌లో ఉన్నారు. మొత్తంగా 46 మంది ఎంపిలపై ఈ సమావేశాల్లో వేటు పడగా, వీరిలో 43 మంది భద్రతా ఉల్లంఘనపై హోంమంత్రి ప్రకటనకు డిమాండ్ చేస్తూ సస్పెండ్ అయ్యారు. కాంగ్రెస్ సభాపక్ష నేత అధిర్ రంజన్‌చౌధరి సహా 33 మందిని సభ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. వీరిలో 30 మందిని ఈ శీతాకాల సమావేశాలు ముగిసే వరకు సస్పెండ్ చేయగా.. మరో ముగ్గురి సస్పెన్షన్ అంశం పెండింగ్‌లో ఉన్నట్లు అధికారిక వర్గాల సమాచారం. ఎంపిలు కె జయకుమార్, విజయ్ వసంత్, అబ్దుల్ ఖలీఖ్ స్పీకర్ పోడియంను ఎక్కి నినాదాలు చేశారు. వీరి సస్పెన్షన్‌కు సంబంధించి ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. మరోవైపు శీతాకాల సమావేశాలు ముగిసే వరకు సస్పెన్షన్‌కు గురైన వారిలో కాంగ్రెస్ సభాపక్ష నేత అధిర్ రంజన్ చౌధరి, ఆ పార్టీ ఎంపి గౌరవ్ గొగొయ్, డిఎంకె ఎంపిలు ఎ. రాజా, టిఆర్ బాలు, దయానిధి మారన్, టిఎంసి ఎంపిలు సౌగత్‌రాయ్, కల్యాణ్‌బెనర్జీ, కకోలి ఘోష్, శతాబ్ది రాయ్ తదితరులు ఉన్నారు. సభాపతి ఆదేశాలు ధిక్కరించిన సభ్యుల సస్పెన్షన్‌కు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్‌జోషి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మూజువాణి ఓటుతో లోక్‌సభ ఆమోదించింది. తర్వాత స్పీకర్ ఓంబిర్లా తన నిర్ణయాన్ని ప్రకటించారు.

కాగా, లోక్‌సభలో ఇప్పటికే 13 మంది విపక్ష ఎంపిలపై సస్పెన్షన్ వేటు పడిన విషయం విదితమే. గత గురువారం వారిపై వేటు వేశారు. దీంతో ఈ సమావేశాల్లో ఇప్పటివరకు మొత్తం 46 మందిని లోక్‌సభ నుంచి సస్పెండన చేసినట్టయింది. మరోవైపు, రాజ్యసభలో టిఎంసి ఎంపి డెరెక్ ఓబ్రియెన్‌పై ఈ శీతాకాల సమావేశాలు ముగిసేవరకు సస్పెన్షన్ అమలులో ఉంది.

**లోక్‌సభ రేపటికి వాయిదా..**

'భద్రతా వైఫల్యం'పై ఉభయ సభల్లో ప్రతిపక్షాల ఆందోళనలు కొనసాగుతున్నాయియి. ఈ ఘటనపై కేంద్రం సభలో ప్రకటన చేయాలని విపక్షాలు పట్టుబట్టాయి. దీంతో లోక్‌సభ రేపటికి వాయిదా పడింది. అటు రాజ్యసభలోనూ కార్యకలాలు స్తంభించాయి.

**రాజ్యసభ నుంచి 46 మంది ఎంపిల సస్పెన్షన్**

ఇదిలా ఉండగా రాజ్యసభలో నుంచి 46 మంది ఎంపిలను చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ సస్పెండ్ చేశారు. శీతాకాల సమావేశాల వరకు ఈ సస్పెన్షన్ విధించారు. పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యంపై చర్చించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో ప్రతిపక్షాలు ఆందోళనలు కొనసాగిస్తుండడంతో సభా కార్యకలాపాలకు అంతరాయం కలుగడంతో స్తంభించిపోతున్నాయి. ఈ క్రమంలో పలుసార్లు ఇవాళ సభను ఛైర్మన్ వాయిదా వేశారు. సభ్యులను సర్దిచెప్పినా వినకపోవడంతో సభ నుంచి సస్పెండ్ చేశారు.

# కొనసాగుతున్న అంగన్‌వాడీల ఆందోళన

**విజయవాడ,డిసెంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు ఆందోళన కొనసాగుతుంది. సోమవారం ఏడవ రోజున ఈ ఆందో ళనలో భాగంగా రాష్ట్రవ్యాప _ంగా అంగన్ వాడీ కార్యకర్తలు సీడీపీవో, మండల రెవెన్యూ, పరిషత్ కేంద్రాలు ఆందోళనలు చేస్తున్నారు.వారితో పాటుగా అంగన్‌వాడీ హెల్పర్లు ఈ నిరసన కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు.ప్రభుత్వం స్పందించే వరకు తాము ఆందోళన కొనసాగుతుందన్నారు.వేతనాల పెంపు, గ్రాట్యుటీ,ఫించను అమలు తదితర డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేసారు.తమకు కనీస వేతనంగా రూ.26వేలు చెల్లించాలన్నారు.గతంలో తెలంగాణా రాష్ట్రంకంటే రూ.వెయ్యి ఎక్కువగా జీతం ఇస్తామన్నారని,ఇప్పుడు ఆ మాట ఊసేత్తడంలేదన్నారు. సీఎం జగన్ గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీనే మేము నేరవేర్చమని అడుగుతున్నామని అంగన్‌వాడీ కార్యకర్తలు అంటున్నారు.

# వరుస భేటీలు

≫ అంశాన్ని ఆయన వారికి వివరించినట్లు చెబుతున్నారు.మరో నలుగురు ఎంఎల్‌ఏలతో మంగళవారం సిఎం జగన్ ప్రత్యేకంగా మాట్లాడే అవకాశం ఉందంటున్నారు.సిఎం జగన్ పలువురు సిట్టింగ్ ఎంఎల్‌ఏలను పక్కన పెడతారనే ఊహాగానాలు వస్తున్న దశలో ఆయన వరుసగా శాసన సభ్యులను పిలిపించుకుని మాట్లాడుతున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 19-12-2023, మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
సప్తమి మ.1.07, పూర్వాభాద్ర
రా.12.02, వ.ఉ.7.24-8.55,
దు.ఉ.8.44-9.28, 2) రా.10.47-11.38
శుభసమయం ఉ.5.30-6.15,మూల కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

# తెగిపోయిన రక్షణ 'వల'యం!

≫ సారి రక్షణ గోడ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయని టెండర్లు పిలవడమే తరువాయని చెబుతున్నారే తప్ప అమలులోకి తీసుకురావడం లేదు. కాలయాపన జరుగుతుండటంతో నానాటికి ఉప్పాడ తీరం కనుమరుగైపోతున్నది. 2004 ముందే టిడిపి ప్రభుత్వం హయాంలో ఉప్పాత తీర రక్షణకు ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయి. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ తరుపున వైఎస్ రాజశేఖరరెడ్డి పర్యటన ఉప్పాడ మీదుగా సాగడంతో సముద్ర కోత నుంచి రక్షణ చర్యలు తీసుకోవాలని మత్స్యకార నాయకులు వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన ముఖ్యమంత్రి కాగానే ఇచ్చిన మాట ప్రకారం ఉప్పాడ తీర రక్షణకు చర్యలు చేపట్టారు. ఉప్పాడ తీరానికి రక్షణగా సుమారు రూ.12కోట్లతో జియోట్యూబ్ రక్షణ గోడ నిర్మాణానికి అప్పటి సంపర ఎమ్మెల్యే అనిశెట్టి బుల్లెబ్బాయిరెడ్డి, కాకినాడ ఎంపి కేంద్ర రవాణాశాఖ సహాయమంత్రి మల్లిపూడడి మంగపతి పళ్ళంరాజులు శంకుస్థాపన చేశారు. నిర్మించిన ఈ రక్షణ గోడతో తీరాన్ని కొంతవరకు రక్షణ కలిగించింది. క్రమేపి ఉధృత కెరటాలతో నిర్మించిన రక్షణ గోడ నైలాన్ తాడులు తెగిపోవడంతో గోడ చెల్లాచెదురై పోయింది.ప్రస్తుతం గోడ ఆనవాళ్లు మాత్రమే మిగిలి నేతల హామీలా వెక్కిరిస్తోంది. రాజశేఖరరెడ్డి తర్వాత అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వంలో ఎమ్మెల్యే వర్మ మత్స్యకార గ్రామాల రక్షణకి చర్యలు చేపడుతున్నామని హామీ ఇచ్చారు. పలుమార్లు అధికారులను తీసుకువచ్చి తీరప్రాంత రక్షణకు తగిన చర్యలు తీసుకోవడానికి అంచనాలు రూపొందించడం కూడా జరిగిందని ఆయన మాటల్లోనే వివరించారు. ఆయన అధికారంలో ఉండగా ఆ హామీ అటకెక్కింది. మత్స్యకారుల రక్షణ మాత్రం కెరటాల మాటున నీటిమూటలాగే మిగిలిపోయింది. ఆ తర్వాత 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సిపి ఎమ్మెల్యే పెండెం దొరబాబు కూడా పలుమార్లు రక్షణ గోడకు చర్యలు తీసుకుంటామని సముద్రం సాక్షిగా హామీలను గుప్పించారు. అధికారం చేపట్టి నాలుగున్నరేళ్ల గడిచినా ఆ హామీ నేటికి కార్యరూపం దాల్చక పోవడంతో పాటు ఆ అవకాశమే లేదు. రెండు ప్రధాన పార్టీల ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీలు నెరవేరకపోవడంతో మత స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మత్స్యకారుల ప్రధాన సమస్య అయిన సముద్రం కోత నుండి గ్రామాలను రక్షించడం కడలి కెరటం లాగే వచ్చి వెళ్లి పోతుందంటున్నారు.

# భారీ పేలుళ్లకు ఐసిస్ కుట్ర?

≫ముంబాయి, నాగ్‌పూర్, జార్ఖండ్‌లోని ఇంకొన్ని ప్రాంతాలలో సోదాలు నిర్వహించారు. మొత్తం 19 చోట్ల ఎన్ఐఎ అధికారులు సోదాలు నిర్వహించారు. బళ్లారిలో ఐసిస్ తరపున కీలకంగా పనిచే స్తున్న మినాజ్ అకా మహమ్మద్ సులేమాన్ సహా ఎనిమిది మందిని ఈ సందర్భంగా అరెస్టు చేశారు. స్థానిక పోలీసులతో కలిసి ఎన్ఐఎ అధికారులు దాడులు చేశారు. దాడుల సందర్భంగా సల్ఫర్, పొటాషియం నైట్రేట్, గన్‌పౌడర్, పదునైన కత్తులు, ఐఇడి బాంబులు, ఇంకొంత ఆయుధ సామాగ్రిని, భారత మిలటరీ యూనిఫాంలు పెద్ద ఎత్తున ఎన్ఐఎ అధికారులు జప్తుచేశారు. బళ్లారిలో జప్తు చేసిన మందుగుండు సామాగ్రితో వందల సంఖ్యలో బాంబులు తయారు చేయవచ్చని ఎన్ఐఎ అధికారులు చెబుతున్నారు. పట్టుబడ్డ మందుగుండు సామాగ్రిని ఎఫ్ఎస్ఎల్‌కు తరలించారు. ఉగ్రవాదులు తమ మధ్య సమాచార మార్పిడికి ఐఎం యాప్‌లను తొలిసారిగా వాడారని తేలింది, కుట్ర అమలు విషయాన్ని దీనిద్వారానే వారు మార్పిడి చేసుకున్నారు. దేశ వ్యాప్తంగా పలుచోట్ల 1993 ముంబాయి తరహాలో వరుస పేలుళ్లకు పాల్పడాలని ఐసిఎస్ ఉగ్రవాదులు, పిఎఫ్ఐ ఉగ్రవాదులు కలిసి వ్యూహాలు రచించినట్లు ఎన్ఐఎ తేల్చింది. కాగా మహారాష్ట్రలో అంతకు ముందు వారం రోజుల క్రితం మహారాష్ట్రలో నిర్వహించిన దాడుల్లో 15 మంది ఐసిస్ ఉగ్రవాదులను ఎన్ఐఎ అధికారులు అరెస్టు చేయగా వీరిని విచారించిన తరువాత వెలుగు చూసిన సమా చారం ఆధారంగా తాజా దాడులు నిర్వహించారు. పట్టుబడ్డ ఉగ్రవాదులను ఎన్ఐఎ అధికారులు రహస్య ప్రాంతానికి తరలించి విచారించసాగారు.

## వార్తాఫలం

**మేషం :** ఉన్నత స్థానంలోని వారికి సలహాదారునిగా రాణించే సూచనలు.వాహన యోగ సూచన.

**వృషభం :** అవాంతరాలను అధిగమించి కార్యవిజయాలను సాధిస్తారు. వస్తువుల కొనుగోలు.

**మిథునం :** మొండిబాకీలను రాబట్టుకోవడానికి చేసే ప్రయత్నాలు కొంత వరకు ఫలిస్తాయి.

**కర్కాటకం :** వ్యాపార విస్తరణా అంశాలు కలిసి వస్తాయి. అభిప్రాయ భేదాలు తొలగిపోతాయి.

**సింహం :** కోపాన్ని ఆవేశాన్ని మీ అదుపులో ఉంచుకొనగలిగితే మంచి ఫలితాలు పొందుతారు.

**కన్య :** ఆర్థిక వ్యవహారాలలో నింపాదిగా వ్యవహరిస్తారు. ఋణాలు చాలావరకు తీరుస్తారు.

**తుల :** ఎగుమతి, దిగుమతి వ్యాపారులకు అనుకూలం. ఉద్యోగ అవకాశాలు లాభసాటిగా ఉంటాయి.

**వృశ్చికం :** సన్నిహితులలో ఒకరికి మీరు ఆర్థిక సహాయాన్ని అందిస్తారు. దైవదర్శనం.

**ధనుస్సు :** ఒకే చట్రంలో జీవితం మూస పోసిన విధంగా సాగుతోందని భావిస్తారు.

**మకరం :** ఆదాయ పరిధిని విస్తృత పరచుకోవడానికి క్రొంగొత్త మార్గాలు లభిస్తాయి.

**కుంభం :** అనాలోచిత నిర్ణయాలు చోటు చేసుకుంటాయి. ఉద్యోగ అవకాశాలు కలిసి వస్తాయి.

**మీనం :** పజాసంబంధాలను మరింతగా విస్తృతపరచుకోవడానికి గాను ఆరాటపడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 23నుండి పదిరోజులు వైకుంఠద్వార దర్శనాలు

## టోకెన్, టిక్కెట్ ఉన్న భక్తులకే ఆలయంలోనికి ప్రవేశం

## ఎలాంటి సిఫార్సులేఖలు అంగీకరించం

## పదిరోజుల దర్శనంలో ఒకే ఫలితం: టిటిడి ఇఒ ధర్మారెడ్డి



**తిరుమల,డిసెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసంలో అత్యంత పవిత్రమైన వైకుంఠ ఏకాదశి,ద్వాదశి ఘడియలతో బాటు మరో ఎనిమిదిరోజులు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోని వైకుంఠద్వారాలను తెరిచి భక్తులకు దర్శనం కల్పిస్తామని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి వెల్లడించారు. వైకుంఠద్వారంలో స్వామివారిని దర్శించుకుంటే భక్తులు పుణ్యప్రదంగా, అదృష్టంగా భావిస్తారు. ఈనెల 23వతేదీ శనివారం వేకువజామున నుండి జనవరి 1వతేదీ సోమవారం అర్ధరాత్రి వరకు ఆలయంలోపల వైకుంఠద్వారాలను తెరచి ఉంచుతామన్నారు. పదిరోజుల పాటు ప్రొటోకాల్ పరిధిలోని విఐపిలకు, సామాన్యభక్తులకు కల్పించనున్న దర్శనాలు, సోమవారం సాయంత్రం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి జెఇఒలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, గోవిందరాజ దీక్షితులు, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, సిఎఒ శేషశైలేంద్ర, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, టిటిడి పిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఇఒ ఏవి ధర్మారెడ్డి మీడియాప్రతినిధుల సమావేశం నిర్వహించారు. వైష్ణవాలయాల సంప్రదాయాలను పాటిస్తూ తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 22వతేదీ తెల్లవారుజామున 1.45గంటలకు వైకుంఠద్వారాలను తెరచి దర్శనాలు ప్రారంభిస్తామన్నారు. జనవరి 1వతేదీ అర్ధరాత్రి 12గంటలకు ఈ వైకుంఠద్వారాలను మూసివేస్తా మన్నారు. పదిరోజుల దర్శనాలకు తిరుమలలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

**స్వయంగా వస్తేనే విఐపిలకు బ్రేక్‌దర్శనాలు:** వైకుంఠద్వార దర్శనాలకు అత్యంత ప్రాధాన్యత ఉండటంతో ప్రొటోకాల్ పరిధిలోని విఐపిలు స్వయంగా వస్తేనే వారితోబాటు పరిమితంగా బ్రేక్ దర్శనాలు జారీచేస్తామని ఇఒ ధర్మారెడ్డి స్పష్టం చేశారు. ఎటువంటి సిఫార్సు లేఖలు అంగీకరించబోమన్నారు. గతంలోలాగే ఈ ఏడాది కూడా విఐపిలకు దర్శనాలు ఉంటా యన్నారు. పదిరోజుల్లో ఏదో ఒకరోజు దర్శనం చేసుకోవడానికి ప్రణాళికలు రూపొందించు కోవాలని విజ్ఞప్తి చేశారు. దర్శనం టోకెన్లు కలిగిన భక్తులు 24గంటల ముందు మాత్రమే తిరుమలకు రావాలని, అప్పుడే ఆలయంలోనికి అనుమతిస్తామన్నారు. టోకెన్లు లేని భక్తులు తిరు మలకు రావచ్చని,అయితే దర్శనం కల్పించ లేమ న్నారు.తలనీలాలు సమర్పించి ఇతర సంద ర్శ నీయ ప్రాంతాలను దర్శించుకోవచ్చన్నారు. టైమ్ స్లాట్ టోకెన్లుపొందిన భక్తులు దర్శన సమయానికిమాత్రమే ఆలయంలోనికి రావాలని కోరారు.

**22నుండి ఆఫ్‌లైన్‌లో టోకెన్లుజారీ:** తిరుమల ఆలయంలో వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి ఈనెల 22వతేదీ మధ్యాహ్నం 2గంటల నుండి టోకెన్లను తిరుపతిలోని 9 కేంద్రాల్లో 90 కౌంటర్లద్వారా టోకెన్లు పూర్తయ్యేవరకు 4,23,500 సర్వదర్శనం టోకెన్లు మంజూరు చేస్తామన్నారు.

టోకెన్లు కలిగిన భక్తులకు తిరు మలలో గదులు కేటాయించడం జరుగుతుంద న్నారు.తిరుమలలో గదులు పరిమితంగా ఉండ టంతో తిరుపతిలోనూ బసచేయాలని ఇఒ ధర్మారెడ్డి విజ్ఞప్తిచేశారు. వైకుంఠ ఏకాదశి 23వతేదీ ఉదయం భూదేవిశ్రీదేవిసమేత మలయప్పస్వామి స్వర్ణరథంపై ఊరేగుతారని, 24వతేదీ ద్వాదశిన ఉదయం చక్రత్తాళ్వార్‌కు పుష్కరిణిలో చక్రస్నానం మహోత్సవం జరుగుతుందని తెలిపారు. పదిరోజుల్లో ఏరోజు స్వామి వారిని దర్శించుకున్నా ఒకే ఫలితం లభిస్తుందని చెప్పారు.

# తిరుమల సమాచారం



## గవర్నర్ జస్టిస్ నజీర్‌కు సాదరస్వాగతం: నేడు వెంకన్న దర్శనం

**తిరుమల,డిసెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రగవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్ సోమవారం సాయంత్రం తిరుమలకు చేరుకున్నారు. ఇక్కడి రచన విశ్రాంతి గృహం వద్ద టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పుష్పగుచ్ఛాలతో సాదర స్వాగతం పలికారు. రాత్రికి ఇక్కడే బసచేయనున్న గవర్నర్ మంగళవారం ఉదయం ఆలయంలోనికి చేరుకుని శ్రీవారి దర్శనం చేసుకోనున్నారు. గవర్నర్ పర్యటనతో టిటిడి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. రెండురోజుల పర్యటనలో భాగంగా తిరుపతిలో జరిగిన వికసిత భారత్ సంకల్పయాత్రలో గవర్నర్ పాల్గొని యాత్ర రథాలను ప్రారంభించారు.

## వెంకన్న ఆశీస్సులకోసం ధనుర్మాసంలో పాదయాత్ర

### కాలినడకన అన్నమయ్యమార్గంలో తిరుమలకు ఆకేపాటి



**తిరుమల,డిసెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామిపై వేలకీర్తనలు రచించి ఆలపించిన పదకవితాపితామహుడు తాళ్లపాక అన్నమాచార్యులు నడచిన కాలిబాటలో ప్రతి ఏడాది నడచుకుని వచ్చి దేవదేవుని దర్శించుకోవడం ఆనవాయితీ అని ఉమ్మడి కడపజిల్లా జడ్పీఛైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి తెలిపారు. ధనుర్మాసంలో పవిత్రంగా కాలిబాట మార్గంలో వేలాదిమంది స్థానికులతో కలసి నడచిరావడం స్వామివారి అనుగ్రహమేనని విశ్వాసం వెలిబుచ్చారు. మూడు రోజులు కాలినడకన వచ్చి సోమవారం సాయంత్రం తిరుమల పాపవినాశనం మార్గంలోని పార్వేటమండపం వద్దకు చేరుకున్నారు.ఇక్కడ ఆయనకు రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి కోడూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు, రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ఆత్మీయ స్వాగతం పలికారు. సుమారు 3వేలమంది భక్తులతో కలసి నడచి వచ్చిన ఆకేపాటిని పలకరించి స్వామివారి దర్శనం వివరాలు తెలుసుకున్నారు.

వీరంతా సాధారణ దర్శనంలో క్యూలైన్లో వెళ్ళి ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

# పరిశ్రమలకు నిలయం, పోరాటాల గడ్డ

### ఏఐటియుసి జిల్లా మహాసభల్లో వక్తలు



శ్రీకాళహస్తిజిల్లా మహాసభల్లో మాట్లాడుతున్న నాగసుబ్బారెడ్డి

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 18 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిశ్రమలకు నిలయమని, అలాగే ఆది నుంచి పోరాటాల గడ్డ అని ఏఐటియుసి జిల్లా మహాసభల్లో వక్తలు పేర్కొన్నారు. ఇక్కడి మహేష్ కళ్యాణ్ సదన్‌లో ఏఐటియుసి జిల్లా మహాసభలు జరుగుతున్నాయి.శ్రీకాళహస్తి నియోజకవర్గ పాలనలో అరాచకాలు పెచ్చుపెరిగాయని,కార్మికులకు న్యాయం జరగటం లేదని కార్మిక పోరాటాలను ఉదృతం చేయటానికి సిద్ధం చేస్తున్నామని ప్రకటించారు.మహాసభల్లో ముఖ్య అతిధులుగా విచ్చేసిన జిల్లా కార్యదర్శిమురళి, ఉమ్మడి చిత్తూరుజిల్లా నిర్మాణ బాధ్యులు నాగసుబ్బారెడ్డి మాట్లాడారు.104 సంవత్సరాల చరిత్ర కలిగిన ఏఐటియూసి తిరుపతి జిల్లా మహాసభలు పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో నిర్వహించటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిశ్రమలకు నిలయమన్నారు. ఉద్యామాలకు అడ్డాగా ఉందన్నారు.ఇలాంటి చోట సంఘ నిర్మాణం మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమ విస్తరణకు కొత్త సంఘాల ఏర్పాటు ఆవశ్యకతను గురించి వక్తలు వివరించారు. కార్మిక వర్గాలపై పాలకులు వివక్షత చూపతున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పాలకుల నియంతృత్వ పోకడలతో సమ్మె హక్కును కూడా కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. న్యాయమైన తమ సమస్యల పరిష్కారానికి పాలకులు స్పందించనపుడు శాంతియుతంగా సమ్మెలు, ఆందోళనలు చేయటం జరుగుతుందని దానిని కూడా కాలరాయటం దారుణమన్నారు. ఇలాంటి తరుణంలో అసం ఘటిత కార్మికులు ఏకత్రాటిపైకి వచ్చి పాలకులకు బుద్ధి చెప్పాలన్నారు. లేబర్ కోడ్‌లు రద్దు చేసే వరకు పోరాటం చేయాలన్నారు. తిరుపతి జిల్లా పరిశ్రమల కేంద్రంగా ఉందని ఇక్కడ ఏఐటియూసిని తిరుగులేని శక్తిగా కార్మికులకుఅండగా నిలిచేందుకు ప్రతి కార్మికుడు సహకరించాలని సమావేశంలో వక్తలు పిలుపు నిచ్చారు.నేడు రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలు చోటు చేసుకున్నాయని వీటికి సంబంధించి ప్రతి కార్మికునికి అర్థమయ్యేలా చైతన్యవంతుల్ని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.నేడు రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రత్య క్షంగా జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేసారు. లేదంటే అంగన్‌వాడిలకు అండగా ఏఐటియూసి ఉద్యమంలోకి దిగుతుందని సభల్లో ప్రకటించారు.ఈ సభా కార్యక్రమాల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాధాకృష్ణ, సిపిఐ శ్రీకాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి గురవయ్య, జిల్లా ఆఫీసు బేరర్స్ ఉలిపి శ్రీరాములు, చంద్రశేఖర్‌రెడ్డి, సిహెచ్, శివకుమార్, ఎన్‌డి రవి, వైయస్ మణి, శివ, కే.వై.రాజా, చల పతి, చంద్రబాబు, చాముండేశ్వరి,ఉదయ్, చంద్రయ్య, నాగేంద్ర, జాన్, కత్తిరవి,శశికుమార్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## భార్యనుగొంతు కోసి హత్య చేసిన భర్త

### కుటుంబ కలహాలే కారణమంటున్న పోలీసులు



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** భార్యపై అనుమానంతో భర్త భార్యను గొంతు గోసి హత్య చేసిన సంఘటన సోమవారం ఉదయం ప్రకాశం జిల్లా టంగుటూరులోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలోగల పోతల చెంచయ్య వెస్ట్ కాలనీలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పోతల చెంచయ్య వెస్ట్ కాలనీలో సంతోషమ్మ(30) ఆమంచి బాబు అనే ఇరువురు దంపతులు కాలనీలో నివసిస్తున్నారని, ఏమైందో గాని సోమవారం ఉదయం 9గంటల సమయంలో భర్త ఆమంచి బాబు భార్య సంతోషమ్మను గొంతు కోసి హత్య చేసి బాత్రూమ్‌లో పడవేసి పరారైనట్లు పోలీసులు తెలిపారు. విషయం తెలియగానే సింగరాయకొండ సీఐ రంగనాథ్,ఎస్సై ఖాదర్‌భాషా పోలీసు సిబ్బంది హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# జాతీయ స్థాయిలో అద్భుతాలు సృష్టించిన ఇంధన శాఖ అధికారులకు సిఎం జగన్ అభినందన

### వరుసగా ఎపికి రెండోసారి జాతీయ ఇంధన కన్జర్వేషన్ అవార్డు-2023 అవార్డు



జాతీయ స్థాయిలో సాధించిన ఇంధన సామర్థ్య అవార్డుతో సీఎం జగన్‌ను కలిసిన అధికారులు

**విజయవాడ,డిసెంబరు18,ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ స్థాయిలో ఇంధనశాఖ అద్భుతాలను సాధిస్తున్న ఆ శాఖ అధికార యంత్రాన్ని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అభినందించారు. ఏపీకి అత్యుత్తమ ఇంధన సామర్థ్య అవార్డు లభించింది.ఇటీవల ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ చేతుల మీదుగా ఇంధన శాఖ ప్రత్యేక కార్యదర్శి కె.విజయానంద్ ఈ అవార్డును అందుకున్నారు.ఆయనతో ఏపీఎస్ఈసీఎం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బిఏవీపీ కుమార్‌రెడ్డి అవార్డు ప్రధాన కార్యక్రమంలో పాల్గొన్నారు. సోమవారం విజయానంద్ ఈ అవార్డును సీఎం జగన్ కలిసి చూపించారు. ప్రతిష్టాత్మక జాతీయ ఇంధన కన్జర్వేషన్ అవార్డు-2023ని మన రాష్ట్రానికి వరుసగా రెండవ పరా యయం లభించినట్లు వివరించారు.వారిని సీఎం జగన్ ప్రశంసిస్తూ ఈ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఇటువంటి మరిన్ని విజయాలను ఇంధన శాఖ సాధించాలని సీఎం జగన్ అన్నారు.ఇంధన నియంత్రణ,పొదుపు అత్యంత అవశ్యకంశాలు అన్నారు.ఏపీలో ఇంధన ఉత్పాదక సామర్థ్యంలో ఇన్నోవెటీవ్ ఆలోచన లను అమలు చేయాలన్నారు.

డిస్కం అధికారుల నడుమ సమన్వయత ఉంటే మరిన్ని మంచి ఫలితాలు సాధిస్తామన్నారు. తమను ఎంతగానో ప్రోత్సహిస్తున్న ఇంధన శాఖ అధికారులు సీఎం జగన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఏపీ జెన్‌కో ఎండీ కెవిఎన్ చక్రధర్ బాబు,ఏపీ ట్రాన్స్‌కో జెఎండీ(విజిలెన్స్, సెక్యూరిటీ) తదితరులు సీఎం జగన్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

## మృత్యుంజయునికి అభిషేకాలు



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యకళ్యాణోత్సవం దృశ్యం

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 18 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయ స్వామికి సోమవారం ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఒక ఉత్సవం నిర్వహించడం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పర్చక ర్పూరంతో అబిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు, గజమాలలు, వెండి నాగాభరణ లతో శోభాయమానంగా అలంకరించి ధూప, దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

# టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడులు

### లారీతో సహా ఎర్రచందనం దుంగలు స్వాధీనం

### పోలీసుల అదుపులో 16 మంది తమిళనాడు వాసులు

**సత్యవేడు, డిశంబరు 18, ప్రభాతవార్త: తిరుపతి** జిల్లా సత్యవేడు మండలంలోని ఇందిరానగర్ వద్ద ప్రభుత్వ అనుమతులతో ఏర్పాటు చేసుకున్న ఒప్రయివేట్ ఎర్రచందనం గోడౌన్ నుండి ఎర్రచందనం దుంగలను చోరీకి పాల్పడి, లారీలో అక్రమంగా తరలిస్తున్న ఎర్రచందనం దుండగులుపై సోమవారం ఉదయం టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించారు. సినీఫక్కీలో లారీని వెంబడించి లారీతో సహా నాలుగు టన్నులకు పైగా ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. ఎర్రచదనం అక్రమ రవాణాకు పాల్పడిన 16 మంది తమిళనాడు ప్రాంతానికి చెందిన ఎర్రచందనం అక్రమరవాణా దొంగల ముఠా సభ్యులుగా టాస్క్‌ఫోర్స్ అధికారులు గుర్తించారు. పట్టుబడిన వారిలో ఒకరు తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి ఉన్నట్లు సమాచారం. ముందస్తు సమాచారంతో వారం రోజులుగా ఇక్కడే పాగా వేసిన టాస్క్‌ఫోర్స్ అధికారులు, సోమవారం వేకువజామున ఎర్రచందనం గోడౌన్ కాపలాదారులను కట్టివేసి ఎర్రచందనం దుంగల అక్రమ రవాణాకు పాల్పడిన దుండగులపై చాకచక్యంగా దాడులు నిర్వహించడం జరిగింది. దాదాపు 30మంది టాస్క్‌ఫోర్స్ అధికారులు, స్థానిక సిఐ శివకుమార్ రెడ్డి, ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి, ఎస్ఐ నాగార్జున్ రెడ్డి, ఎఫ్ఆర్ఓ ప్రసాద రావు ఈ దాడుల్లో పాల్గొనగా, టాస్క్‌ఫోర్స్ అధికారులు ఈకేసును స్థానిక పోలీసులకు అప్పగించారు.



సోమవారం మీడియాతో మాట్లాడుతున్న రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి

## వైఎస్సార్సీ ప్రభుత్వం ప్రజలతో ఉయ్యాల జంపాల

### బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆక్షేపణ

**పార్వతీపురం (మన్యం జిల్లా) డిసెంబర్ 18 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలతో ఉయ్యాల జంపాల ఆట ఆడుతున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆక్షేపించారు. సోమవారం ఆమె పార్వతీపురంలోని స్థానిక అడ్డాపుశీల వద్ద నిర్మిస్తున్న టిడ్కో గృహాలను సందర్శించారు. టిడ్కో గృహాలను 2000 సంవత్సరంలో అందించాల్సి ఉండగా ఇప్పటికీ పూర్తి అవ్వకపోవడంపై ఆమె మండిపడ్డారు. టిడ్కో అధికారులు ఇళ్ళ నిర్మాణం రెండు నెలల్లో పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామని ఆమెకు చెప్పారు.అయితే, ఇప్పటికి కరెంటు పనులు, ప్లంబింగ్ పనులు పూర్తవ్వలేదని, ఇవన్నీ పూర్తి కాకుండా ఎలా అందచేగలరని ఆమె ఈ సందర్భంగా అధి కారులపై మండిపడ్డారు. టిడ్కో గృహాల సందర్శన అనం తరం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతి ష్టాత్మకంగా తీసుకుని టిడ్కో గృహాలను నిర్మిస్తుంటే ఆ గృహాలు మొత్తం రాష్ట్ర ప్రభుత్వ నిర్మించి పేదలకు ఇస్తు న్నట్లు చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. ఈ ప్రభు త్వ హయాంలో ఎటు చూసినా అవినీతే కనిపి స్తోందని, ప్రజలెవరికీ న్యాయం చేసే పరిస్థితి లేదన్నారు.

రాష్ట్రంలో బీజేపీని బలోపేతం చేసే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నట్టు తెలి పారు. పార్టీని బలోపేతం చేసే దిశగా తమ వంతు కృషి చేయాలని ఆమె ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

**తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ**
**ఇ-వేలం ప్రకటన**
No.PSOCII/25/e-auction/2023-24, తేది: 16.12.2023
ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే అనే ప్రాతిపదికన కరీంనగర్ & ఉప్పల్ నందు గల పనికి రాని వాహనాలు/బస్ బాడీస్/మెటీరియల్/టైర్లు/టైర్ మెటీరియల్ మొదలగు వాటి ఇ-వేలం M/s NCDEX e Markets Ltd. Hyd వారిచే దిగువ తెలిపిన తేదీలలో నిర్వహించబడును. 1) కరీంనగర్ (KRMR): 20.12.2023, 2) ఉప్పల్ (HZ/UPL): 28.12.2023. ఇతర వివరములకు www.neml.in (ఫోన్ నెం.8121156977 & 7569819838) మరియు TSRTC వెబ్‌సైట్: https://tsrtc.telangana.gov.in (Tenders)ను చూడగలరు. సం/- చీఫ్ కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్
DIPR.No.8754-PP/CL/Advt/1/2023-24, తేది: 18.12.2023



సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్సీలో చేరిన జనసేన కృష్ణాజిల్లా పెడన నేతలు

## సిఎం జగన్ సమక్షంలో వైఎస్సార్సీలో చేరిన జనసేన నేతలు

**విజయవాడ,డిసెంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లా పెడన నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ కీలకనేతలు సోమవారం సీఎం జగన్ సమక్షంలో అధికార వైఎస్సార్సీ లో చేరారు.తన మజిలీ కార్యాలయంలో వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు సీఎం జగన్. పెడనకు చెందిన యడ్లపల్లి రామ్‌సుధీర్‌తో పాటుగా లోకేష్,పొలగాని లక్ష్మీనారాయణ,మద్దాల పవన్, తోట జగదీష్, ప్రసాద్‌లు పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మంత్రి జోగి రమేష్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన అనంతరం యడ్లపల్లి రామ్‌సుధీర్ మీడియాతో మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల మనోభావాలతో సంబంధం లేకుండా టీడీపీలో జనసేన దాదాపు కలిపేసిన పవన్ కల్యాణ్ తమను నమ్మించి మోసగించాడన్నారు. బీసీ. ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ, అగ్రవర్ణ పేదల సంక్షేమానికి రాజకీయాలకతీతంగా సీఎం జగన్ సంక్షేమాన్ని అందిస్తున్నారన్నారు.ఆయన ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుంటే పవన్,టీడీపీ నేత చంద్రబాబుతో కలిసి వాటిని అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నారన్నారు. తాము రాజకీయాల్లో ఉన్నంత కాలం సీఎం జగన్ వెంటే నడుస్తామన్నారు. ఇప్పటి వరకు పవన్‌తో కలిసి నడిసి తప్పు చేసామన్నారు.రాజకీయాలకతీతంగా అన్ని వర్గాలకు మంచి చేస్తున్న సీఎం జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారన్నారు,మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ పవన్ కల్యాణ్ విధానాలు నచ్చకనే ఇప్పటివరకు ఆయనను వెన్నంటి ఉన్నవారంతా జనసేన నుంచి బయటకు వస్తున్నారన్నారు.పార్టీలోకి నూతనంగా వచ్చిన వారందరికి ఆయన స్వాగతం పలికారు.

## విజయవాడ లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థిగా బిసిని నిలబెడితే స్వాగతిస్తా: కేశినేనినాని



**విజయవాడ,డిసెంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ పార్లమెంటుకు బిసిని తెలుగుదేశం అభ్యర్థిగా నిలిపితే స్వాగతిస్తానని ఎంపీ కేశినేని నాని స్పష్టం చేసారు.కాల్‌మనీ రాకెట్లుగాళ్ళను, భూకబ్జాదారులను బీసీ అభ్యర్థుల పేరిట నిలబడితే పరిస్థితులు మరో విధంగా ఉంటాయన్నారు. పార్టీల మధ్య పొత్తులపై విజయవాడ ఎంపీ కేశినేని నాని ఆశక్తికర వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో పొత్తులు కొత్తకాదన్నారు. బిజెపి కూడా అనేక పార్టీలతో పొత్తులు పెట్టుకుని అధికారంలోకి వచ్చిందన్నారు. భావ సారూప్యత ఉన్న పార్టీలు కలవడం ద్వారా ప్రజలకు, రాష్ట్రానికి మంచి జరుగుతుందని తెలిపారు. ప్రాంతం, రాష్ట్రం,దేశం మంచి కోరుకునే వారు కలుస్తారన్నారు. కొన్ని సార్లు పొత్తులపై కొంతమంది విమర్శలు చేస్తారన్నారు.రాష్ట్ర ప్రయోజనాల కోసం టీడీపీ జనసేన కలిసి పని చేస్తాయని కేశినేని నాని స్పష్టం చేశారు. బీసీ లంటే నీతి, నిజాయతీతో పని చేసేవారు. మా గోగుల రమణ ఐదేళ్లు డిప్యూటీ మేయర్‌గా నిజాయితీకి నిదర్శనంగా నిలిచారు. కాల్‌మనీ, సెక్స్ రాకెట్, గూండాగిరీలు ఉన్న వాళ్లు బీసీలు కాదు.నిరుపేదలు అయినా క్యారెక్టర్ ఉంటే కాళ్లకు దండం పెడతాం.ప్రజలను పీడించి, అక్రమంగా వేలకోట్ల రూపాయలుదోచుకున్న వారు బీసీలు కాదు. పార్టీకోసం పనిచేసే బీసీలు విజయవాడలో చాలా మంది ఉన్నారు.ఇటువంటి వారి గెలుపునకు నేనే పనిచేస్తా అని ఎంపీ కేశినేని నాని పేర్కొన్నారు. టీడీపీలో కొందరు భూకబ్జాదారులు, అవినీతి పరులన్నారని,వారిని పార్టీకి దూరంగా ఉంచడం మంచిదన్నారు.

వార్త

మానవాళికి అద్భుతాలపైన గల అభిలాషయే మూఢనమ్మకాలకు హేతువు.

-డేవిడ్ హ్యూమ్

# మాటలతో ధరలు తగ్గవు!


సన్నాయినొక్కులే కానీ సంగీతం లేదన్నట్లుగా ఉంది ధరల నియంత్రణ విషయంలో పాలకులు వ్యవహరిస్తున్నతీరు. అదుపుఆజ్ఞా లేకుండా పెరిగిపోతున్నాయి. ధరలను నియంత్రిస్తాం, నల్లబజారులపై ఉక్కుపాదం మోపుతామంటూ పదేపదే పాలకులు అధికారగణం చెప్తున్నా ఆచరణలో ఏమీ చేయలేకపోతున్నారు. అధికారంలోకి ఎవరు వచ్చినా ఇదేపరిస్థితి. స్వరం మారుతున్నదే తప్ప పాట మాత్రం పాతదే అన్నట్లుగా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరల విషయంలో ఆందోళన వ్యక్తంచేసి రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేపట్టిన పెద్దలే అధికారంలోకి రాగానే మారిపోవడం సర్వసాధారణమైపోతున్నది. ముఖ్యంగా కేంద్ర పెద్దలు ఈ ధరల విషయంలో తీవ్రనిర్లక్ష్యం చేస్తున్నారనే అపవాదు మూటకట్టుకుంటున్నారు. ముఖ్యంగా పండుగ సీజన్‌లో ప్రజల అవసరాలు ముందుగానే పసిగట్టి కృత్రిమకొరత సృష్టించి ఇష్టానుసారంగా ధరలను పెంచుకుంటున్నారు. ఒకరోజు ఉన్న ధర మరుసటి రోజు ఉండడం లేదు. ఒక పట్టణంలో ఉన్న ధర మరొక పట్టణంలో ఉండడం లేదు. ఈ ధరలు ఇలా కొండెక్కడానికి కారకులు ఎవరు, కారణాలు ఏమిటి? ఎవరికి చెప్పుకోవాలి? చర్యలు ఎవరు తీసుకుంటారు? దిక్కుతోచక సన్న జనంతోపాటు మధ్యతరగతి కుటుంబాలు కూడా కొట్టుమిట్టాడుతున్నాయి. ఉత్పత్తి చేస్తున్న రైతులకు గిట్టుబాటు ధర వస్తుందంటే అదీలేదు. అక్కడ పెట్టుబడులు పెరుగుతున్నాయి. గిట్టుబాటు ధరలు రాక అన్నదాతలు అల్లాడిపోతున్నారు.రైతువద్ద పంటలు ఉన్నప్పుడు వాటి ధరలు విపరీతంగా పడిపోతున్నాయి. వారి వద్ద ప్రైవేట్ గోదాముల్లోకి చేరుకోగానే అందుకోలేనంతగా పెరిగిపోతున్నాయి. ఇదేదో కొత్తగా వచ్చిందని చెప్పడం లేదు. ఎప్పటి నుంచో జరుగుతున్నది. రానురాను పెరుగుతున్నది. ఈ విషయం పాలకులకు తెలియంది కాదు.కొందరు దళారులు కమిషన్ రూపంలో కోట్లాది రూపాయలు భోంచేస్తున్నారు. చట్టప్రకారం లైసెన్సులు పొందినా, నిబంధనలను అతిక్రమించి అటు రైతులను, ఇటు వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. ఇలా దోపిడీకి గురికాకుండా నివారించి గిట్టుబాటు ధర ఇప్పించి అటు రైతులకు, ఇటు వినియోగదారులకు సరైన ధరలకు నిత్యావసర వస్తువులను అందుబాటులో ఉంచడంలో కీలకపాత్ర వహించాల్సిన మార్కెట్ కమిటీలు రైతులు, వినియోగదారుల భక్షక కంపెనీలుగా రూపాంతరం చెందాయి. దళారులను అదుపు చేయలేకపోగా కొన్ని ప్రాంతాల్లో వారితోనే కుమ్మక్కైపోతున్నారు. అనేక సందర్భాల్లో రైతులు ఉద్యమించి ధర్నాలు, నిరసనలు చేశారు.కొన్నిచోట్ల దాడులకు కూడా పాల్పడింది నిజమే కావొచ్చు. కేసులు పెట్టి రైతులను వేధిస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం ప్రజాస్వామ్యం,ప్రజాస్వామ్యం అంటూ వేదికలెక్కి ఉపన్యాసించే పెద్దలే మార్కెట్ కమిటీల విషయంలో అదే ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేశారు. నామినేషన్ పద్ధతి ఎవరు, ఎప్పుడు,ఎందుకు ప్రవేశపెట్టారో కానీ ఈ మార్కెట్ కమిటీలు రైతులపాలిట శాపాలుగా పరిణమించాయి. ప్రజాస్వామ్యపద్ధతిలో ఎన్నిక కావాల్సిన రైతు ప్రతినిధికి బదులుగా నేతల బంధుమిత్రులనో, తమ తోకలు,బాకాలుగా ఉన్న రాజకీయ కార్యకర్తలనో ఈ కమిటీల్లో నియమించుకుంటున్నారు.మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాసంగా రూపాంతరం చెందాయి.ఇందులో ప్రజలతోతిరస్కరించబడినవారు,ఎన్నికల్లో పోటీచేసే సత్తాలేనివారు,ప్రజాసేవ అంటే ఏమిటో తెలియవారిని సైతం ఈ కమిటీల్లో చొప్పిస్తున్నారు.పాలకులు దయాదాక్షిణ్యాల మీదఎంపికైన పాలకమండళ్ల ఉనికి నామమాత్రంగానే కాదు అవి దళారుల సంక్షేమంగా పనిచేస్తున్నారు. దీంతో రైతు నుంచి వచ్చే సరుకుల ధరలను నియంత్రిస్తున్నారు. అవసరం అనుకుంటే ఇతర ప్రాంతాల నుంచి సరుకులను తెప్పించి స్థానిక రైతులఉత్పత్తులను దెబ్బతీస్తున్నారు. ఇక ఇటీవల కాలంలో రైతుల పేరుతోనే గ్రామాల్లో సరుకులు నిలువ చేసుకొని కృత్రిమ కొరతసృష్టించి ధరలు పెరిగిన తర్వాత మార్కెట్లోకి దించుతున్నారు. పప్పుదినుసులే కాదు మిర్చి లాంటి వాణిజ్యపంటల ధరలన్నీ ఆకాశాన్ని అంటుతున్నాయి.నూనెల పరిస్థితిచెప్పాల్సిన పనిలేదు.యేడాది వ్యవధిలో కందిపప్పు ధర యాభైశాతం పైగా పెరిగితే, బియ్యం ఇరవైఐదుశాతం వరకుపెరిగింది. మొత్తం పది, పన్నెండు రకాల నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినట్లు అధికార వర్గాలే అంగీకరిస్తున్నాయి.పెరిగిన ధరలతో ప్రజలు విలవిల్లాడుతున్నా పట్టించుకునే తీరిక అధికారగణానికి లేకపోవడం అనేక సందేహాలకు తావిస్తున్నది. కేంద్రప్రభుత్వం పెంచిన డీజిల్, పెట్రోల్‌ధరలు వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావంచూపుతున్నాయి.పెట్టుబడి అంతకంతకు పెరిగిపోతున్నది.అటు వినియోగదారులు,ఇటుఉత్పత్తిదారులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు.ధరలు ఇంతగా పెరుగుతున్నా అటు పార్లమెంటులోకానీ,ఇటు శాసనసభలో కానీ గత రెండేళ్లుగా ఎన్నిసార్లు చర్చజరిగింది? నియంత్రించేందుకు పాలకులు తీసుకున్నచర్యలు ఏమిటంటే శూన్యమనే చెప్పొచ్చు.వ్యాపారులు లాభాలకోసమే వ్యాపారాలు చేస్తున్నారనేది వాస్తవం.అలాగే కమిషన్‌ల కోసమే దళారుల వ్యవస్థ ఉన్నదనేదికూడా నిజమే.అలావారు వ్యవహరించడాన్ని తప్పుపట్టలేం. కానీ నెలనెలా వేలాది రూపాయలు జీత భత్యాల రూపంలో ప్రజాధనాన్ని భోంచేస్తున్న అధికారులను ఏమనాలి?అధికార యంత్రాంగం నిర్లక్ష్యం, అవినీతి, ఆశ్రిత పక్షపాతం,రాజకీయ జోక్యంకారణంగా ఈ పరిస్థితి దాపురిస్తుందన్నదనే విమర్శలను కొట్టివేయలేం.ఒక్క విష యం మాత్రం వాస్తవం. అదుపులేకుండా పెరిగిపోతున్న ఈధరలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి.బడుగు, పేదవర్గాలే కాదు మధ్యతరగతి ప్రజలు కూడా అల్లాడి పోతున్నారు.పరిమిత ఆదాయం లేని నల్లధనస్వాములను గూర్చిచింతలేదుకానీ రెక్కాడితే కానీ డొక్కాడని, ప్రజలు, నెలసరి పరిమిత ఆదాయం గల జీతగాళ్ల పరిస్థితి అయోమయంగా మారిపోతున్నది.

అతిగా జాగ్రత్త పడడం దౌర్భాగ్యుని లక్షణమైతే, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం అవివేకి లక్షణం.



సెసిల్

బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, ఈ రోజు మనం ప్రజల్ని విద్యావంతుల్ని చేయాలి.



జాన్ ఎఫ్.కెనడీ

## ప్రజావాక్కు



### మార్పుకు కొలమానం

దేశవ్యాప్తంగా ఎన్నికలు జరుగుతున్న ప్రాంతాల్లో ఓటు హక్కు కలిగి ఉన్నవాళ్లలో ఎక్కడోతప్ప 70శాతానికి మించిఓట్లు పోలవడం లేదు. చాలాచోట్ల 50 నుండి 60శాతానికి ఆగిపోతోంది. ఇది ప్రజాస్వామ్య దేశంలో ఓడి గెలుస్తున్నవాళ్లకు గెలిచి ఓడుతున్నవాళ్లకు తేడా లేకుండాపోవడమే. ఇక ఓటు వేసిన 70శాతం మందిలోనే రాజకీయ నాయకులే మాట్లాడుకుంటున్నట్లుగా దొంగ ఓట్ల పోలింగ్ కూడా జరిగితే మరి అసలు ఓట్ల శాతంఎంత? 60శాతానికి మించి ఓటింగ్ లేకపోతే ఎన్నుకున్న నాయకుడు అధికారంలోకి రావాలని ఎంత మంది కోరుకున్నట్లు? అతి కొద్ది మెజార్టీతో ఓడిపోతున్న నాయకునిపై విశ్వాసం లేనట్లేనా? ఉన్న నాయకుల్లో బెటర్ ఆప్షన్‌గా ఎవరినో ఒకరిని ఎన్నుకోవడం తప్పనిసరి చేయాల్సిన పరిస్థితుల్లో నోటా ఆప్షన్ విధానం ప్రజలకు మంచి చెడు బేరీజు వేసుకునే శక్తిని కూడా కోల్పోయేలా చేస్తోంది. కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషనర్లు ఈ విషయం గురించి తప్పనిసరిగా ఆలోచించాలి.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### నాణ్యమైన మందులు ఇవ్వండి

గంపెడు ఆశతో పేదలు అనారోగ్యంతో ప్రభుత్వ ఆస్పత్రికిపోతే మరణపు కోరల్లో చిక్కుకుంటున్నారు. నాణ్యమైన మందులు లేకపోవడం, అరకొర సౌకర్యాలు, సమయానికి డాక్టర్లు అందుబాటులో లేకపోవడం దీనికి ప్రధాన కారణం. ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పుకొనే ప్రభుత్వం నాణ్యమైన మందులు సరఫరా చేసి పేదల ప్రాణాలు కాపాడగలరు.

-తూలురు రమణారావు, అక్కరాపల్లి, విజయనగరం జిల్లా

### నిరాశ మిగిల్చిన కాప్ సదస్సు

**ఎప్పటిలాగే** వాతావరణ సదస్సు మళ్లీ నిరాశనే మిగిల్చింది. ఒక్క శిలాజ ఇంధనాలు లాస్ డ్యామేజ్ ఫండ్ గురించి చర్చ జరిగిన అభివృద్ధిచెందిన దేశాలనుండి స్పష్టమైన హామీ రాబట్టడంలో కాప్ విఫలం అయింది. అంతేకాదు లాస్ డ్యామేజ్ ఫండ్‌కి నిధులు పోగేయ్యాలి అనుకున్న లక్ష్యంలో 0.2 శాతం మాత్రమే నెరవేరడం విచారకరం. లక్ష్యాలు గొప్పగా ఉన్నా ఆచరణలో మాత్రమ నెమ్మదిస్తోంది. ఐస్‌ల్యాండ్ దేశాలు ఈకాప్ డ్రాఫ్ట్‌ను మృతశాసనంతో పోల్చాయి అంటేనే పరిస్థితి అర్థమవుతుంది. పైపెచ్చు అభివృద్ధి చెందిన దేశాలు అభివృద్ధి చెందుతున్న దేశాల్లో బొగ్గు వినియోగం తగ్గించాలని విచిత్ర వాదన చేస్తున్నాయి. ఇది ఎంత మాత్రం సమంజసం కాదు. మరి గ్లోబల్ ఏమిషన్‌లో 60 నుండి 70శాతం ఎమిషన్ అభివృద్ధి చెందిన దేశాల నుండి మాత్రమే లభిస్తుంది.

-భారత అవినాష్, జనగామ

### మానవత్వం పరిమళించాలి

**మానవజాతి** పవిత్రమైనది.ఉత్తమైనది. అంతేకాదు చాలా విలువైనది కూడా. అలాంటి విలువైన మానవత్వాన్ని నేడు మనం విస్మరిస్తున్నాం.మానవతా లక్షణాలనుమరచిపోతున్నాం. మానవుల మధ్య మానవుడే మృగంలా ప్రవర్తిస్తున్నాడు.రాక్షసుడుగా జీవిస్తున్నాడు.అందుకే దేశంలో అలజడులు ఏర్పడుతున్నాయి. పవిత్రమైన హృదయం ప్రశాంతనిచ్చే కోవెల లాంటిది. మనలో మనవత్వాన్ని పంచగలిగినంత ఆత్మీయత, అనురాగం నిండి ఉండాలి. మంచి ఆలోచనలు, నడవడిక కలిగి మంచి పనులూ చేస్తుంటే భగవంతుని అనుగ్రహం తప్పక లభిస్తుంది. శరీర శుభ్రత,దుస్తులశుభ్రత ఉన్నంతమాత్రాన ప్రయోజనం ఉండదు.మన మనసును పవిత్రంగా ఉంచుకోవడం ముఖ్యం. అప్పుడే చుట్టుపక్కల వాళ్లను ప్రేమించగలుగుతాం.సమాజంలో అక్రమం,అధర్మం,అన్యాయాలు నశిస్తే మానవత్వం పరిమళిస్తుంది.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### ఎందుకింకా ఆలస్యం?

తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికై సాగించి సమరంలో అందెశ్రీ విరచిత జయజయహే తెలంగాణ జననీ జయకేతనం గీతం తెలంగాణ రాష్ట్ర ప్రజలందరినీ ఉర్రూతలూగించింది. అప్పటి ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి మా తెలుగుతల్లికి మల్లెపూదండ గేయానికి బదులుగా ప్రతిరోజూ ప్రార్థనా సమయంలో పాఠశాలల్లో జయజయహే తెలంగాణ గీతం మారుమ్రోగిది. తెలంగాణ రాష్ట్రం సిద్ధించడానికి ఒక శ్వాసగా నిలిచింది. రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల నుండి కూడా ఈ గేయాన్ని ఇంకా రాష్ట్ర గేయంగా ప్రకటించకపోవడం దురదృష్టకరం. కాబట్టి ఈ ప్రభుత్వమైనా వెంటనే ఈ గేయాన్ని రాష్ట్ర గేయంగా ప్రకటించి తెలంగాణ కవులకు సముచిత గౌరవం కల్పించాలి.

-శాగ శ్రీనివాస్, చిన్నపెండ్యాల, జనగామజిల్లా

### మానిటరింగ్ కమిటీలు

తెలంగాణ రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆయా జిల్లా ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీలు, వికలాంగుల కమిటీలను ప్రతినెల సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేయాలి. రాష్ట్రస్థాయిలో కూడా మానిటరింగ్ కమిటీలను నియమించాలి. అనుభవజ్ఞులను, సామాజిక కార్యకర్తలను, ఉన్నత విద్యావంతులను, మానిటరింగ్ కమిటీలలో నియమించాలి. కమిటీలను నియమించడమే కాదు. వాటిని అమలు చేసే విధానంలో కూడా మార్పురావాలి. ప్రతి నెల కమిటీలు, సమావేశాలు ఏర్పాటు చేయడం వలన ఉన్న సమస్యలపై చర్చించి వెంటనే పరిష్కరమార్గాలు చూపవచ్చు.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# బహుజనాభివృద్ధికి మూలం రాజ్యాధికారమే!

*ఈ ప్రపంచంలో ఆత్మగౌరవంతో జీవించడం నేర్చుకోండి. ఏదో ఒకటి చేయాలనే కోరికను మీమనస్సుల్లో ఎల్లవేళలా ఉంచుకోవాలి. పోరాటం చేసేవారే పైకి వస్తారు. ఈ లోకంలో అభివృద్ధిలోనికి రాలేమనే భావాన్ని మీలో కొందరు పెంచి పోషిస్తున్నారు. నిస్సహాయ అనే యుగం నశించిందని గ్రహించండి. కొత్త యుగం మొదలైంది. ఈ దేశం రాజకీయాల్లో, శాసనసభల్లో మీరు పాల్గొనడం ద్వారానే అన్నీ సాధ్యమవుతాయి అని అంబేద్కర్ 1933 లో నిమ్నకులాల ప్రజలను ఉద్దేశించి ఉపన్యాసించారు. రాజకీయాధికారం ద్వారా శాసనసభ స్వాధీనమవుతుంది. శాసనసభ స్వాధీనమైతే, మంచి శాసనాలు వస్తాయి. మంచి శాసనాలు వస్తే బహుజనుల బతుకులు బాగుపడతాయి. కాబట్టి బహుజనాభివృద్ధికి మూలం రాజ్యాధికారమే, కాబట్టి దళిత బహుజనులందరం ఆ దిశగా నడుద్దాం.*



డాక్టర్ కత్తి పద్మారావు

తెలంగాణ సి.ఎం రేవంత్ రెడ్డి అనే ప్రకటన రావడంతో తెలంగాణ కాంగ్రెస్ శ్రేణుల్లో రెడ్డివర్గం 10 సంవత్సరాల తర్వాత వారికి వచ్చిన రాజ్యాధికారం గురించివాళ్లఉత్సాహపడుతున్నారు. నిజానికి అంతకుముందు చాలా కాలం రెడ్లరాజ్యమే నడిచింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఎక్కువ మంది రెడ్లేపరిపాలించారు. సంజీవ్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, నెదురమల్లి జనార్ధన రెడ్డి, అంజయ్యరెడ్డి, వై.యస్. రాజశేఖర్ రెడ్డి ఇలా ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రాన్ని కూడా రెడ్లే పాలించారు. కొంతకాలం కమ్మవారు పాలించారు. ఎన్టీరామారావు, నాదేండ్ల భాస్కరరావు, నారా చంద్రబాబు నాయుడు ఇలా కమ్మవారుకూడా పాలించారు. దామోదర్ సంజీవయ్య కొంతకాలమే పాలించారు.ఇటీవల తెలంగాణలో జరిగిన ఎన్నికల నుండి మనం గుణాత్మకమైన మార్పును ఆశించలేం. సహజంగా రెడ్లు ఢిల్లీకి లోబడే సామంత రాజుల స్వభావం ఉన్నవారు, అందుకు వారు స్వతంత్రమైన పాలన చేస్తారనే నమ్మకం ఎప్పటికీ లేదు.కానీ తెలంగాణ కోసం పోరాడేకాలంలో ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ తెలంగాణ పోరాట సమితితో కలిసి పోరాడింది. అప్పుడు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడితే పరిపాలనా పాలకునికి దగ్గరగా ఉంటుందని అన్ని జిల్లాలు ముఖ్యమంత్రులు, మంత్రులు తిరగడానికి వీలుగా, సమస్యలను గుర్తించడానికి వీలుగా భౌగోళిక తెలంగాణను కోరారు.అంతేకాకుండా దక్షిణ భారతదేశ గుర్తింపునకు వీలుగా హైదరాబాద్‌ను రెండవ రాజధానిగా చేయాలని అంబేద్కర్ చెప్పిన రాష్ట్రాల విభజనకు చెప్పిన అంశాలుకూడా చర్చల్లోకి తీసుకువచ్చారు. అంబేద్కర్ ఆ రోజు మైనార్టీల మీద మెజార్టీలు పెత్తనం చేస్తారని చెప్తూ చాలా కీలకమైన విషయాలను చెప్పారు.భారతదేశ విషయంలో సామాజిక నిర్మాణంఅనేదిహిందూ నాగరికత సంస్కృతుల ప్రత్యేక సృష్టి అయిన కులవ్యవస్థపై నిర్మితమై ఉంది. కులవ్యవస్థ స్వభావం గురించి ఎవరికీ వివరించాల్సిన అవసరం లేదు.దానిగురించి అందరికీ బాగాతెలుసు. అందువల్ల భాషాప్రాయుక్త రాష్ట్రాలపై కులవ్యవస్థ ఎటువంటి ప్రభావాన్ని కలుగచేయబోతోంది అనే అంశాన్ని చెప్పేందుకు నేరుగా ప్రయత్నించవచ్చు. అందువల్ల కులవ్యవస్థకు ఉన్న కొన్ని ప్రత్యేక లక్షణాలను గుర్తించి తీరాలి. కులాలు ఎలా పంపిణీ అయ్యాయి అంటే ప్రతి ప్రాంతంలోనూ ఒకప్రధాన కులం కొన్ని ఇతర చిన్న కులాలు ఉన్నాయి. జనాభా రీత్యా ప్రధాన కులంతో పోల్చినప్పుడు చిన్నవి కావడం వల్లనూ,గ్రామంలో ఉన్నభూమిలో ఎక్కువభాగం సొంతం చేసుకున్నటువంటి ప్రధానకులంపై ఆర్థికంగా ఆధారపడి ఉండడం వల్లనూ ఈచిన్నకులాలు ప్రధాన కులానికి లోబడి ఉండేవి.కేవలం అసమానతలే కులవ్యవస్థ ప్రత్యేకత కాదు. క్రమబద్ధంగా శ్రేణీకరింపబడిన అసమానతతో ఇది ప్రభావితమై ఉంది.అన్ని కులాలు ఒక దానికొకటి సమానంగా ఉండవు.అవి ఒకదానిపై మరొకటి ఉంటాయి.అదొక రకమైన ఆరోహణాక్రమపు ద్వేషం,అవరోహణా క్రమపు ఏవగింపు కలిగి ఉన్నాయి. ఒక ప్రత్యేక దేశానికి ఉండేటటువంటి ప్రత్యేకతలూ,అహం,అభిమానం అన్ని కులాలకి ఉన్నాయి. అందువల్ల కులాల సమూహాన్ని మేజర్, మైనర్ జాతులుగా పేర్కొనడం అసమంజసం కాదు.అంబేద్కర్ ఆలోచనల్లో ధనం ఉన్న మైనార్టీ కులాలు పేదలుగా, సమూహాలుగా దేశీయులుగా ఉన్నా మేజర్ కులాల మీదపెత్తనం చేస్తున్నాయని మనకి అర్థం అవుతుంది. త్రివర్ణాల ఆధిపత్యం గురించి డా॥ రామ మనోహర లోహియా ఇలా పేర్కొన్నారు.భారతదేశపు ఉన్నత కులాల వారందరూ కలిసిపోగల లక్షణాన్ని రుజువుచేసే ఒక విచిత్రం ఇటీవల ఈక్లబ్బులో జరిగింది. భారతదేశంలో వర్తక వాణిజ్యవర్గాల వారు ఎక్కువగా కోమటి కులస్థులు.వృత్తిపరంగా ఈవర్గంలో బ్రహ్మణులూ, కాయస్థులూ,బెంగాల్‌కు చెందిన బడ్డీ కులస్థులు కూడా చేరారు. యూరోపియన్లకు వీరిమధ్య గౌరవస్థానాలు లభిస్తుంటాయి. ఇటీవల ఒక కోమటి కులస్థుల వారు ఈ క్లబ్బు సభ్యత్వం కోసం దరఖాస్తు పెట్టుకున్నాడు. స్వతంత్రం రాకపూర్వం అయితే ఈయన ఈ క్లబ్బు సభ్యత్వం కోసం ఆరాటపడి ఉండేవాడుకాదు.ఆ రోజుల్లో వర్తకవాణిజ్య వర్గం అత్యధికంగా జాతీయ భావాలు కలిగిఉండేది. వృత్తిపరంగా ఈ వర్గంలో చేరినవారు మాత్రమే ఆంగ్లేయులకు అండగా ఉంటూ ఉండేవారు. ఆనష్టాన్నిప్పుడు పూరించుకోవాలని కోమట్లు తంటాలు పడుతున్నారు. ఈ దరఖాస్తుదారుడు తాను తాంతీయా వంశం వాన్ని పేర్కొన్నాడు. క్లబ్బు కమిటీ సభ్యులు బహుశా దానికి అధ్యక్షుడుగా ఉండిన ఆంగ్లేయుడు శ్రీబ్లీజ్ కూడా ఆయన పేరును ఆమోదించలేదు.తాను బిర్లా తాతావంశాలనూ గురించి విని ఉన్నానుగాని, తాంతియా వంశం పేరే వినలేదని కూడా ఆ అధ్యక్షుడు అన్నాడు. ఈ మహాశయుని అన్నగారిని ఇటీవల కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కోశాధ్యక్షునిగా ఎన్నుకున్నారు. కొద్దిపాటి జాతీయ ప్రతిష్ట కలిగి ఉండిన కోమట్లందరూ ఇప్పుడు సంస్కృతిని కొనుగోలు చేసుకోవడానికి బయలుదేరారు.కొంతవరకు డబ్బు సంపాదనలో తలమునకలవడం వల్లనైతేనేమీ కొంతవరకు గాంధీజీ ప్రభావం వల్లనైతేనేమి ఇంతవరకూ దానిని పొందలేకపోయారు. భారతదేశ రాజకీయం,ఆచరణలో మతతత్వం,రాజకీయాలలో వీరపూజ, వ్యక్తి ఆరాధన ఏమాత్ర పనికిరావు. ఈ ధోరణి ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచి, నియంతృత్వానికి దారితీస్తుంది. ఒక మనిషిని దేవునిగా పూజించడం మంచిదికాదు. వ్యక్తి పూజవినాశనానికి తోవ చూపుతుంది. దానిని మొగ్గ దశలోనే తుంచివేయాలి. పవిత్రమైన ఆశయం కోసం సాగించే పోరాటయే గొప్పది. అధికారం కోసమో, ఐశ్వర్యం కోసమో ముందుకు సాగకూడదు.అట్టిది పోరాట చరిత్రనే బలహీనపరుస్తుంది.26,జనవరి, 1950తేదీన మనంరాజకీయంగా సమానత్వం, సాంఘిక, ఆర్థిక జీవితంలో అసమానత్వం కలిగి ఉన్నాం.పరస్పర విరుద్ధమైన ఈ వ్యత్యాసాలు అత్యంత శ్రీఘ్రంగా తొలగించబడాలి. లేనియెడల అసమానత్వంతో కృంగిపోతున్న వర్గాలు, ఎంతో శ్రమించి నిర్మించుకున్న ఈ రాజకీయ ప్రజాస్వామిక సౌధాన్ని విచ్ఛిన్నం చేయగలవు. స్వరాజ్యం అంటే ఏమిటి? ప్రతి ఒక్కరికీ తిండి, బట్ట,నివాసం ఉండాలి. సమాజంలో ఇవన్నీ అందరికీ లభిస్తున్నాయా? లేనప్పుడు స్వరాజ్యం ఎక్కడుంది? (దళిత బహుజనులకు ఇప్పటికీ నిజమైన స్వాతంత్ర్యం రాలేదు. భారతదేశంలో రాజకీయ ఆధిక్యత అంటే మతపరమైన ఆధిక్యత. హిందూ సాంప్రదాయ పునరుద్ధరణకే ఈ రాజకీయ స్వాతంత్ర్యం పనికివస్తుంది.భారతదేశానికి స్వరాజ్యం ఎంత అవసరమో అస్పృశ్యులకు మతం మార్పిడి అంతే అవసరం. స్వేచ్ఛా పిపాస ఒక్కటే ఈ రెండు ఉద్యమాలలోను అంతర్లీనమై ఉన్న ప్రేరణ. రాజ్యాంగ ఎంత మంచిది అయినప్పటికీ దానిని చేయవలసినవారు చెడ్డవారయితే కచ్చితంగా అది చెడ్డరాజ్యాంగం అయిపోతుంది. రాజ్యాంగం ఎంత చెడ్డదయినా దానిని అమలు చేయవలసిన వారు మంచివారయితే అది మంచి రాజ్యాంగంగా మారవచ్చు. మన పోరాటం ఐశ్వర్యంకోసమో, అధికారం కోసమో కాదు. ఈ పోరాటం స్వేచ్ఛ కోసం. ఇది మానవ వ్యక్తిత్వ పునరుద్ధరణ కోసం జరుగుతున్న పోరాటం.ఆయారాష్ట్రాలలో ఇప్పటికీ దళితులు అగ్రవర్ణాలు రాజ్యాధికారం చేయాలనే నమ్మకంతో ఉన్నారు.అందుకే సొంత పార్టీలలో నిలబడ్డా వారు ఓట్లు వేయడం లేదు. ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ తన ఉద్యోగానికి రాజీనామా చేసి బి.యస్.పిలో చేరినిన్నటి ఎలక్షన్‌లో నిలబడడమే కాక అభ్యర్థులను నిలబెట్టి తన శిష్యుల చేత రాత్రింబవళ్ల తిరిగి ప్రచారం చేశారు. దళిత ఉద్యోగులు, దళిత విద్యార్థులు నీలివస్త్రాలు ధరించి ఏనుగు గుర్తును ఎంతో అంకిత భావంతో అన్నాహారాలుకూడా మానేసి ఆకలి దప్పులతో తిరిగారు. నిజానికి బి.యస్.పికి వాళ్లు చేసిన శ్రమకి పదిసీట్లయినా రావాలి. ఒకసారి కొత్త ప్రభుత్వానికి భజంత్రీలుగా మారడం సమంజసం కాదు.నిజానికి రాబోయే కాలం తప్పకుండా బహుజనులదే. బహుజన రాజ్యాధికారం వీరికి రావాలంటే వీరు ఇప్పుడు రాజకీయ స్వభావాన్ని అర్థం చేసుకోవాలి. నిజానికి రాజ్యం మార్కెట్ చేతిలో ఉంది. దళిత బహుజన్ని వస్తువులు కొనేవారుగా మార్చేశారు. అందుకే వారు భూమి పంపకాన్ని కాంగ్రెస్ ప్రకటించిన ఈ ఆరు సూత్రాలలో పెట్టలేదు.దళిత, ఆదివాసీలకు స్థిరమైన ఆర్థికవనరుల రూపకల్పన చేయడం ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వ రాజకీయ పాలకులకు ఇష్టం లేదు. భారతదేశంలోని సహజ వనరులు కార్పొరేట్‌కి తాకట్టుపెట్టి రాజకీయ నాయకులు కుబేరులవుతున్నారు. దళిత బహుజనులు మోసగించి రాజకీయ ప్రకటనకు ఎక్కువగా ఖర్చు చేస్తున్నారు. నిజానికి అగ్రవర్ణ అగ్రకుల రాజకీయాధికారం వల్ల దళిత ఆదివాసీలకు ఎక్కువ ఒరిగిదేమీ లేదు. 2028లో వచ్చే ఎన్నికలకంతా డా॥బి.ఆర్.అంబేద్కర్ మార్గంలో ఒక తెలంగాణలోనే కాకుండా భారతదేశ వ్యాప్తంగా దళిత బహుజనులు రాజకీయాధికారానికి వచ్చే విఘ్నత అయితే కనిపిస్తుంది. అయితే దీనికి సొంత మీడియా,సొంత పత్రికలు, సొంత మేనిఫెస్టోలు రూపొందించుకోవాలి. మోసపూరితమైన అగ్రకులాల, రాజకీయ నినాదాల మోజు నుంచి బయటపడాలి. అందుకే అంబేద్కర్ ఇలా అన్నారు. ఈ ప్రపంచంలో ఆత్మగౌరవంతో జీవించడం నేర్చుకోండి. ఏదో ఒకటి చేయాలనే కోరికను మీమనస్సుల్లో ఎల్లవేళలా ఉంచుకోవాలి. పోరాటం చేసేవారే పైకి వస్తారు. ఈ లోకంలో అభివృద్ధిలోనికి రాలేమనే భావాన్ని మీలో కొందరు పెంచి పోషిస్తున్నారు. నిస్సహాయ అనే యుగం నశించిందని గ్రహించండి. కొత్త యుగం మొదలైంది.ఈ దేశం రాజకీయాల్లో, శాసనసభల్లో మీరు పాల్గొనడం ద్వారానే అన్నీ సాధ్యమవుతాయి అని అంబేద్కర్ 1933 లో నిమ్నకులాల ప్రజలను ఉద్దేశించి ఉపన్యాసించారు. రాజకీయాధికారం ద్వారా శాసనసభ స్వాధీనమవుతుంది. శాసనసభ స్వాధీన మైతే, మంచి శాసనాలు వస్తాయి. మంచి శాసనాలు వస్తే బహుజనుల బతుకులు బాగుపడతాయి. కాబట్టి బహుజనాభివృద్ధికి మూలం రాజ్యాధికారమే, కాబట్టి దళిత బహుజనులందరం ఆ దిశగా నడుద్దాం. ●

# కొత్త ప్రభుత్వానికి ఎన్నో సవాళ్లు!

**కిరణ్ ఫిషర్**

తెలంగాణ రాష్ట్రం వచ్చి పదేళ్లు గడిచింది. గతపదేళ్లుగా తెరాసా ప్రభుత్వం అధికారంలో కొనసాగింది. మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెరాసా ప్రభుత్వానికి చెక్ పెట్టిన ప్రజలు మరల కొత్త ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారు. నూతన నాయకత్వంలో అభివృద్ధి కోరుకుంటున్నారు ప్రజలు. అయితే కొత్త ప్రభుత్వం చాలా సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంది. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఆరు గ్యారెంటీలు బాగా కలిసి వచ్చినట్టుంది.అసలు ఉచితాలు ఇవ్వటమే పెద్ద సమస్య అని తెలంగాణ ప్రజలు గ్రహించాలి. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు చేయాలంటే చాలా పకడ్బందీగా డబ్బులు ఖర్చులు పెట్టాలి. దుబారా తగ్గించాలి. ముఖ్యంగా రైతుబంధు వంటి పథకం వల్ల పెద్ద మొత్తంలో డబ్బు అంతా ఖర్చు అవుతుంది. సన్నచిన్నకారు రైతులు కేవలం పది శాతం ఉంటే మిగత తొంభై శాతం వరకు భూస్వాములు రాజకీయ నాయకుల దగ్గర భూమి కేంద్రీకృతమై ఉంది.కేవలం ఐదు ఎకరాలలోపు కట్ చేసి రైతుబంధు అమలు చేయాలి.అదే విధంగా ఆరు గ్యారెంటీల విషయంలో కూడా ఉచితంగా ఇచ్చేవి చాలా ఉన్నాయి. అందులోపేదవారిని గుర్తించి, వాళ్లకు మాత్రమే అందితే బాగుంటుంది. కౌలుదారు విషయంలో రైతుకు డబ్బులు ఇవ్వడం ఏవిధంగా ఇస్తారో తెలియదు. మన దేశంలో కౌలుదారుల చట్టం అసలు అమలే కాదు. మరీ వాళ్లని ఏవిధంగా ఆదుకుంటారో తెలియదు. ఆరు గ్యారెంటీలా మీద మళ్లీ ఒకసారి పునఃపరిశీలన చేయడం ఎంతైనా అవసరం ఉంది. రాష్ట్రంలో చాలా పెండింగ్ పనులు ఉన్నాయి. అయితే అందులో భాగంగా గత పదేళ్లుగా రేషన్ కార్డుల జారీలేదు. దానివల్ల చాలా కుటుంబాలు బాధలుపడ్డారు. వివిధ రకాల పనులకు రేషన్ తప్పనిసరిగా ఉంటుంది. దాని గురించి కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలి. అదేవిధంగా చాలా ఏళ్లుగా దక్షిణతెలంగాణలో చాలా ప్రాజెక్టులు పెండింగ్‌లో నిలచిపోయాయి. అందులో నల్గొండలో ఉన్న ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టు, దిండి ఎత్తిపోతల వంటి ప్రాజెక్టులా పనులు పెండింగ్‌లోఉన్నాయి. వాటి మీద ప్రభుత్వం దృష్టి సారించాలి. కొత్త ప్రభుత్వంలో బిసి కార్పొరేషన్ లోన్స్ విషయంలో కూడా 2018నుండి నేటివరకులోన్స్ ఇవ్వడం లేదు. చాలా సబ్బండ వృత్తులు ఉద్యోగాలు, ఉపాధి లేక ఖాళీగా ఉన్నవాళ్లు ఎంతో మంది ఉన్నారు. వాళ్లను దృష్టిలో ఉంచుకొని బిసి కార్పొరేషన్స్ లోన్స్ విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకోవాలి. ఇల్లు లేని పేదవాళ్లకు ఇళ్లు కట్టుకునే వారికి ఐదు లక్షల మేర ఆర్థిక సహాయం అందించడంలో ముందు ఉండాలి. అసలు తెలంగాణలో రోజు అధికారులు చుట్టూ తిరిగే పది మందిలో తొమ్మిది మంది భూ సమస్యల తోటే ఉంటారు. ప్రతిసోమవారం జిల్లా కలెక్టర్ ఆఫీస్‌లలో చెప్పులు అరిగే దాకా తిరుగుతారు. కానీ సమస్యలు మాత్రం తిరవ్, ధరణీ విషయంలో ప్రభుత్వం ప్రక్షాళన చేయాలి. రూరల్ స్థాయి విషయంలో కాస్తూ కాలం పట్టకాలం వంటివి డిజిటల్ సర్వే చేయించి యేళ్ల తరబడి ఉన్న సమస్యలకు చెక్‌పెట్టాలి. కోర్టులలో ఉన్న పెండింగ్ కేసులు తగ్గుముఖం పడతాయి.కాబట్టి ప్రధాన సమస్యలలో భూ సమస్యలు ఒకటి.రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముందుగా విద్య,వైద్యం సౌకర్యాలలో ముందు ఉండాలి. ఇప్పటికే గత పదేళ్లుగా తెరాసా ప్రభుత్వం మెడికల్ కాలేజీవిషయంలో చాలా నెలకొల్పింది.వీటిని మరిన్ని జిల్లాలకు పెంచి, వైద్యం సామాన్యుడికి అందు బాటులో ఉండేవిధంగా నూతన నాయకత్వం చొరవ తీసుకోవాలి. ప్రభుత్వ హాస్పిటల్‌లలో చాలా సౌకర్యాలు లేవు. స్టాఫ్‌లు లేక ఇబ్బందుల పట్ల చాలా ప్రభుత్వ హాస్పిటల్‌లు నడుస్తున్నాయి.వాటినిమరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ బడుల విషయంలో కూడా పౌష్టిక ఆహారం, పెరుగుదల రేటు, ప్రైవేట్ పాఠశాలలు మాదిరిగా ఉండేటట్టు ప్రభుత్వం పాఠశాలలు ఆధునీకరించాలి. ఢిల్లీస్థాయిలో ఉన్న విధానం రావాలి. ●

# సాంకేతిక విప్లవంతో సామాజిక విలువలు మృగ్యం!

**మేకిరి దామోదర్**

ఆధునిక టెక్నాలజీ మనకు అందుబాటులోకి వచ్చినప్పటి నుండి ఎంతో పురోగతిని సాధించినప్పటికీ, అవి చేసే లాభాలతో పాటు నష్టాలు భరించాల్సివస్తుంది. టెక్నాలజీ రెండు వైపులా పదునున్న కత్తిలాంటిది. సక్రమంగా వినియోగిస్తే పురోభివృద్ధికి తోడ్పతుంది. కానీ దాన్ని పరిస్థితి అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. నేడు ఈ టెక్నాలజీ తెచ్చిన సౌకర్యం మూలంతో అరచేతిలో ఆన్రాయిడ్ ఫోను ఉంది.అంతర్జాలం డేటా చౌకగా అందుబాటులోకి వచ్చింది. దీనితో సామాజిక మాధ్యమాలను విరివిగా వాడుతూ మానవులు వాళ్ల విలువైన కాలాన్ని వృధా చేస్తున్నారు. ఈ సామాజిక మాధ్యమాలు అందుబాటులో ఉన్నాయి కదా అని ఇష్టం వచ్చినట్లుగా మెసేజులు వచ్చినవి వచ్చినట్లుగా వాటిలో నిజానిజాలు మంచేదో, చెడేదో రూఢీ చేసుకోకుండానే ఇతర గ్రూపులకు ఫార్వర్డ్ చేస్తున్నారా.. అయితే ఇకపై ఇలా చేసేముందు ఒకటికి రెండు సార్లు ఆలోచించాల్సిందే, ఎందుకంటే నకిలీ వార్తలు అర్ధసత్యాలు, అసత్యాల మెసేజులు వ్యాప్తి చేసినవారిపై పోలీసులు కేసులు నమోదు చేసే అవకాశం ఉంది. ఒకవేళ ఈ పరిణామాలపై నేరం నిరూపితమైతే మూడేళ్ల శిక్షపడేందుకు ఆస్కారం కూడా ఉంది.ప్రస్తుతం ప్రజలకు నిత్య జీవితంలో సామాజిక మాధ్యమాలతో విడదీయరాని బంధం ఏర్పడింది.అదే అదనుగా వీటి ద్వారా కొందరు వాస్తవాలకంటే! వదంతులను అర్ధసత్యాలను, అసత్యాలను ఎక్కువగా వ్యాప్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. వాటి కారణంగా ఇబ్బందులు ఉండటంతో వీటిని కట్టడి చేసేందుకు పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారు. జాతీయ నేరాల నమోదు సంస్థ(ఎన్‌సీఆర్‌బీ)నివేదిక ప్రకారం.. గత ఏడాది నకిలీ అర్ధ, అసత్య వార్తలు సమాచార వ్యాప్తికై అత్యధిక కేసులను తెలంగాణలో నమోదు అయినాయి.గత ఏడాది ఈనకిలీ వార్తల ప్రచారానికి సంబంధించి రాష్ట్రంలో 264 కేసులు, రెండవ స్థానంలో ఉన్న ఉత్తరప్రదేశ్‌లో 147 కేసులు నమోదు అయ్యాయి. దేశంలో మొత్తం మీద ఈ తరహా కేసులు 858 నమోదు కాగా, ఇందులో నాలుగోవంతు ఒక్క మన తెలంగాణ రాష్ట్రంలోనే కావడం గమనార్హం. ఇలాంటి వదంతులు ప్రచారం చేస్తే అవి తట్టుకోలేని అనేకమంది మానసిక వేదనకు గురైన సంఘటనలను చూసినం. ఇలా అమానవీయంగా వదంతుల ప్రచారం చేయడం క్షమించరాని నేరమని గ్రహించండి. ఇదిలా ఉంటే.. డీప్ ఫేక్ పరిజ్ఞానం వల్ల అనేక నష్టాలు జరుగుతున్నట్లు వీటిని దుర్వినియోగం చేస్తున్నట్లు ఈ మధ్య అనేక సంఘటనలు చూస్తున్నాం. సాంకేతిక విప్లవం సామాజిక మాధ్యమాలను సైతం మార్చే



స్థాయికి సామాజిక మాధ్యమాలు చేరుకున్నాయంటే అతిశయోక్తి కాదు. దీనికి డీప్ ఫేక్ వంటి పరిజ్ఞానం తోడవడంతో ఏ విషయాన్ని అయినా సరే తమకు కావలసిన విధంగా మార్పులు చేసి సామాజిక మాధ్యమాల్లో గుప్పించడం పరిపాటిగా మారింది. ఇటీవల ఓ హీరోయిన్‌కు సంబంధించిదంటూ సృష్టించిన డీప్ ఫేక్ వీడియో దేశవ్యాప్తంగా కలకలం రేపిన విషయం మనకు తెలిసిందే. అనని విషయాన్ని అన్నట్టుగా, చిత్రీకరిస్తుండటంతో సమస్యలు తలెత్తుతున్నాయి. ముఖనయంగా మతాలు, వర్గాలు మధ్యవైరం సృష్టించేందుకు కొందరు పనిగట్టుకొని వదంతులను, అర్ధ సత్యాలను, అసత్యాలను సృష్టిస్తూ ఉంటారు. కొన్ని రాజకీయ పార్టీలు కూడా సామాజిక మాధ్యమాలను ప్రత్యర్థులపై దుష్ప్రచారాన్ని ఆయుధాలుగా మలుచుకుంటున్నాయి. వదంతులు, అర్ధసత్యాలు, అసత్యాలను వ్యాప్తి చేయడం భారతీయ శిక్షాస్మృతి(ఐపీసీ)సెక్షన్ 505 ప్రకారం నేరం. దీనికి ఐటీ చట్టం జోడించి పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారు. ఇందులో నేరం నిరూపితమైతే మూడేళ్ల వరకు శిక్షపడుతుంది. తెలంగాణలోని కొన్ని దృష్టాంతాలను పరిశీలిస్తే ఓ మహిళ రాజకీయ నేతలకు విదేశాల్లో ఖరీదైన ఇల్లు ఉన్నాయంటూ తమ యూట్యూబ్ ఛానల్‌లో ప్రసారం చేసినందుకు హైదరాబాద్, హుజురాబాద్‌లకు చెందిన ఇద్దరు విలేకరులను పోలీసులు అరెస్టు చేశారు. ఓ కలెక్టర్‌కు కరోనా వచ్చిందని వార్తలు ప్రచారం చేసిన వ్యక్తిపై నిర్మల్ పోలీసులుకేసు నమోదు చేశారు. ఒకప్పుడు ఇలాంటి వదంతులు వ్యాప్తి చేసిన చాలామంది చూసి చూడనట్లు వ్యవహరించేవారు. కానీ ఇప్పుడు ఎవరికి వారు కేసులు పెట్టేందుకు సిద్ధమవుతున్నారు. దాంతో తప్పుడు వార్తలను,అర్ధసత్యాలను, అసత్యాలను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసే మందు అప్రమత్తంగా వ్యవహరించాల్సి అవసరం ఉంది.వార్తలు సృష్టించడమే కాదు వాటిని ప్రచారం చేసిన పోలీసులకు సమాధానం చెప్పుకోవాల్సి ఉంటుందన్న విషయాన్ని నేడు సామాజిక మాధ్యమాలను విరివిగాచూస్తున్న విలువైన కాలాన్ని వృధాచేస్తున్న ప్రతి ఒక్కరు ఈ వాస్తవాన్ని గ్రహించాలి. చేతిలో సెల్‌ఫోన్ చౌకగా (డాటా) సౌకర్యం వచ్చిన ప్పటి నుండి వయసు తారతమ్యాలు లేకుండా రాత్రిపగలనకుండా పోర్న్ వీడియోలు చూస్తూ అనేక అఘాయిత్యాలకు అత్యాచారాలను పాల్పడుతున్న సంఘటనలు పెరుగుతున్నాయి. ఎంతో విజ్ఞానాన్ని సంపాదించాల్సిన యువత, విలువైన కాలాన్ని వృధాచేస్తూ సమాజంలో నైతిక విలువలకు,దుర్ఘటనలకు, అత్యాచారాలకు పాల్పడుతున్నారు.యూనివర్సిటీల్లో, కాలేజీల్లో యువత చదువులు పక్కన పెట్టి డ్రగ్స్‌రహితంగా తెలంగాణ ఏర్పాటుకు పూనుకోవడం అభినందనీయం.అలాగే పోర్న్‌వీడియాల నిషేధిస్తూ,విలువలతో కూడిన సమాజం ఏర్పాటుకు అసత్యప్రచారాలుసామా జిక మాధ్యమాలలో కట్టడి చేస్తూ నైతికవిలువలను పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.మనిషి అనైతిక ప్రవర్తన, అసత్య ప్రచారం మారణాయుధాలకంటే ప్రమాదకరమని భావించి నేరాలకు గురికాకుండా ఆధునిక టెక్నాలజీని జ్ఞాన విస్తృతికి ఉపయోగించాలి. ●

# 'బొల్లా' అండతోనే నడిగడ్డలో మిరప పంట ధ్వంసం

వినుకొండ,డిసెంబర్18,ప్రభాతవార్త: ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అండతో మండలంలోని నడిగడ్డ గ్రామంలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు బోడెపూడి వీరాంజనేయులుకు చెందిన మిరప పంటను వైకాపా దుండగులు నరికివేసి నష్టపరచడం దుర్మార్గమని దీనికి బాధ్యులైన వైకాపా మూకలను అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం విలేకరుల సమావేశంలో జీ.వీ



ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామాల్లో తెదేపాకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఓటమి భయంతో ఎమ్మెల్యే బొల్లా విధ్వంసం సృష్టించేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. నడిగడ్డ గ్రామంలో ఉత్సవ విగ్రహ

**-కారకులను అరెస్టుచేయాలి: జివి**

ఊరేగింపులో వైకాపా కవ్వింపు చర్యలకు పాల్పడి ప్రశ్నించిన బోడేపూడి వీరాంజనేయులు ఆయన సోదరి వనజాక్షి కుటుంబంలో 16 మందిపై అక్రమ కేసులు పెట్టించి దుర్మార్గంఆ వ్యవహించారన్నారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే వీరాంజనేయులు సోదరి భూమిలోని మిరప పంటను ఎమ్మెల్యే బొల్లా అనుచరులతో ధ్వంసం చేయించి వైకాపా జెండాలు పాతించి సైకో ఇజాన్ని ప్రదర్శించారని మండిపడ్డారు. టిడిపికి చెందిన నాయకులను ఆర్థికంగా నష్టపరచాలనే ఈ చర్యలకు బొల్లా పాల్పడుతన్నారని విమర్శించారు.

## వివిఐటిలో యువజనోత్సవం గోడపత్రిక విడుదల

పెదకాకాని,డిసెంబర్18ప్రభాతవార్త: వివిఐటికళాశాలలో డిసెంబర్21,22తారీఖులలో జాతీయస్థాయి యువజనోత్సవం వివా,వివిఐటి2కే23-24నిర్వహించనున్నట్లు కళాశాలఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్తెలిపారు.విద్యార్థుల మధ్యసామరస్యం మరియు ఐక్యతను ప్రతిబింబించేలా భిన్నత్వంలో ఏకత్వం నేపథ్యంలో ఈయువజనోత్సవాన్ని నిర్వహించనున్నారు.స్టూడెంట్ యాక్టివిటీ



కౌన్సిల్విద్యార్థివిభాగంఆధ్వర్యంలో రెండురోజుల పాటు నిర్వహించు.ఈవేడుకలో విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకత నైపుణ్యం,కళాత్మకతను వెలికితీసే విధంగాసాంకేతిక క్రీడా,సాంస్కృతికవిభాగాలలో90అంశాలలోపోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ యువజనోత్సవానికి సంభందించిన ప్రచారప్రతులను విద్యార్థులతో కలసి వివిఐటి ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ విడుదల చేశారు.ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్.డా.వై. మల్లిఖార్జునరెడ్డి, డీన్ఆఫ్ఎకడమిక్స్ డా.కె.గిరిబాబు,వివా.వివిఐటికన్వీనర్ డా.కె.సత్యనారయణ,డా.ఎమ్.వై.భానుమూర్తి పాల్గొన్నారు.

## తెలుగుదనానికి పర్యాయపదం 'బాపు'

గుంటూరు కల్చరల్,డిసెంబర్ 18,ప్రభాతవార్త : కార్టూనంటే బాపు,బొమ్మంటే బాపు,సినిమా అంటే బాపు గుర్తుకొస్తారని,తెలుగుదనానికి పర్యాయపదం బాపు అని అవగాహన మనమూ పాడుదాం రండి బృంద సభ్యులు జయంతి కార్యక్రమంలో నివాళులర్పించారు.సంస్థ కార్యాలయంలో



చిత్రకారుడు చలనచిత్ర దర్శకుడు బాపు జయంతి కార్యక్రమం జరిగింది.ప్రజా గా యకుడు,ప్రజానాట్యమండలి గని మాట్లాడుతూ బాపు తీసిన ప్రతిచిత్రం ఒక కళాఖండమని,కళారంగంలో బాపు చేపట్టని ప్రక్రియంటూ ఏమి లేదని, తెలుగు అక్షరాలకు ఒక కొత్త సొగసు ఆకృతిని ఇస్తూ "బాపు ఫాంట్స్" ని ఆయన మనకందించాడన్నారు.సీనియర్ ఇంజనీర్ ఘనశ్యామాచార్యులు మాట్లా డుతూ బాపు 51సినిమాలకు దర్శకత్వం వహించారని,తొలిసినిమా 1967లో వచ్చిన సాక్షి విమర్శకుల ప్రశంసలందుకుందని,ముత్యాలముగ్గు సినిమా అద్భుతమన్నారు.గాయకుడు డిటి సాయిబాబు మాట్లాడుతూ ముళ్ళపూడి వెంకట రమణ బాపుకి ప్రాణస్నేహితుడన్నారు.బాపు వేసిన రాజకీయ,కుటుంబ వ్యంగ్యచిత్రాలు గిలిగింతలుతో నేటికీ పాఠకుల్ని అలరిస్తున్నాయన్నారు.బాపు సినిమాలు కళాఖండాల గురించి మెజీషియన్ ఆర్ఎల్ ప్రసాద్,రామకృష్ణారెడ్డి,కోటేశ్వరరావు తదితరులు మాట్లాడారు.

## అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

పెదకాకాని,డిసెంబర్18ప్రభాతవార్త: పెదకాకానిగ్రామంలో వున్న అంగన్వాడీకేంద్రాలను బలవంతంగా తెరవడానికి ప్రయత్నిస్తున్న అధికారులను టిడిపినాయకులు మరియు గ్రామప్రజలు అడ్డుకున్నారు. ఈసందర్భంగా తెలుగుదేశం మండలఅధ్యక్షుడు వలివేటి మురళికృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వానికి చిత్తశుద్ధిఉంటే అంగన్వాడీలకు ఇచ్చిన హామీలనువెంటనే నెరవేర్చకపోగా అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొడతాము సరైన విధానం కాదని హెచ్చరించారు.అంగన్వాడీకేంద్రాలకు ఇంతవరకు బకాయిలు చెల్లించకపోవడం హస్యపదంగా ఉందని అన్నారు.ఈకార్యక్రమంలో గ్రామఅధ్యక్షుడు కుక్కల మల్లిఖార్జునరావు,ప్రధానకార్యదర్శి బోయిపాటిరామ్మోహన్,పెండ్యాలనాగసురేష్,బెజవాడ కృష్ణమూర్తి, తొరటిగోపి తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన విద్యావేత్తల సదస్సు

విజయవాడ, డిసెంబర్ 18, ప్రభాతవార్త : విజ్ఞాన సమాజంలోని అభివృద్ధి చెందుతున్న రంగాల్లో ఉన్నతవిద్య, అభ్యాసంలో ఆవిష్కరణలను తీసుకురావాలనే లక్ష్యంతో స్థాపించిన ఫ్యూచర్ విశ్వవిద్యాలయం, ఎన్ఐఐటి విశ్వవిద్యాలయం సంయుక్త నిర్వహణలో విద్యావేత్తల సదస్సు రెండో ఎడిషన్ను విజయవంతంగా పూర్తి చేసినట్లు ఆ సంస్థల ప్రతినిథులు ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్లోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు ఒక అవగాహనతో నిర్వహించిన ఈ సదస్సులో యూనివర్శిటీ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ ప్రకాష్ గోపాలన్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఇసుజు ఐ కేర్ శిబిరం ప్రారంభం

విజయవాడ, డిసెంబర్ 18, ప్రభాతవార్త:తమ వార్షిక ఇసుజు-ఐ-కేర్ వింటర్ సర్వీస్ క్యాంప్ను ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిథులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇసుజు డి మాక్స్ పికప్, ఎస్యూవిల శ్రేణిలో కస్టమర్లకు ఆకర్షణీయమైన ప్రయోజనాలను నివారణ నిర్వహణ తనిఖీలను అందిస్తుందన్నారు. ఇసుజు సర్వీస్ కేరింగ్ నెవర్ స్టాప్స్ ఈ శీతాకాలంలో ఇసుజు కస్టమర్లకు ఈనెల 18 నుండి 23 వరకు చురుకైన సేవ, యాజమాన్య అనుభవాన్ని అందించాలనే నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నామన్నారు.



పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలనికోరుతూ సబ్కలెక్టర్ గీతాంజలిశర్మకు వినతి పత్రం అందజేసిన బిజెపి రాష్ట్రనాయకుడు పాటిబండ్ల తదితరులు (తెనాలి-ప్రభాతవార్త)

# అమరావతి వార్త



## సర్వ మానవాళికి లోకరక్షకుడు: తంగిరాల

నందిగామ డిసెంబర్ 18 ప్రభాత వార్త : సర్వ మానవాలికి దేవుడు ఒక్కడేనని నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. కేశినేని ట్రస్ట్ ఛైర్మన్టిడిపి నేత కేసినేని శివనాథ్ సహకారంతో మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో నియోజకవర్గం పాస్టర్స్ సెమీ క్రిస్మస్ సెలబ్రేషన్ను వేడుకలను ఆర్ఎస్ గార్డెన్స్ నందు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోముఖ్య అతిధులుగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ యావత్ ప్రపంచాన్ని సృష్టించిని దేవదేవుడు ఏసుక్రీస్తునని లేకరక్షకుడైన యేసు మానవుని పాపాలు తొలగించేందుకు కన్యక గర్భమున జన్మించారన్నారు. సమస్త ప్రాణులపైఅంతులేని ప్రేమను చూపి కరుఖామయుడు అయ్యాడ అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జెరుసలేమి యాత్రకుగవర్నమెంట్ సబ్సిడీ ఇచ్చేదని అదేవిధంగా క్రిస్టియన్ యువతకు ఉన్నత చదువు నిమిత్త కోచింగ్ కి ఉచితంగా శిక్షణ ఇచ్చామన్నారు.క్రిస్టియన్లకు రుణాలు రూపేనా 30 వేల రూపాయలు నుంచి లక్ష రూపాయలు వరకు నిధులు మంజూరు చేశామన్నారు నూతన చర్చలునిర్మాణానికి 5 లక్షల రూపాయలు నీధులు మంజూరు చేసామని ప్రతి పేదవాడు పండుగను ఆనందంగా జరుపుకోవాలని గత ప్రభుత్వ హయాంలో క్రిస్మస్ కానుకలను ప్రతి కుటుంబానికి అందజేశామని మాజీ ఎమ్మెల్యే గుర్తు చేశారు. గత తెలుగుదేశంప్రభుత్వ హయాంలో పాస్టర్లకు ఐదు వేల రూపాయలు జీతాలను అందజేశామని ఈ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఏనాడు పాస్టర్లకు జీతాలు ఇచ్చిన ఆనవాళ్లు లేవని మాజీ ఎమ్మెల్యే వాఖ్యానించారు. క్రిస్టియన్ ముసుగులో జగన్మోహన రెడ్డి క్రైస్తవ మోసం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ఆరోపించారు. క్రిస్టియన్ కన్వేన్షన్ సెంటర్ కొన్ని కోట్ల రూపాయలతో మన అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుప్రారంభిస్తే ఈ ప్రభుత్వం ఏర్పడగానే దానిని నిలిపివేయడం ఏమిటి అని మాజీ ఎమ్మెల్యే ప్రశ్నించారు. ప్రతి ఒక్క క్రైస్తవ సోదర, సోదరీమణులుసెమీ క్రిస్మస్ శుభకాంక్షలు ప్రతి అక్కరిపై ఆ దేవదేవుడిని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నానని మాజీ ఎమ్మెల్యే సౌమ్య తెలియజేశారు.కార్యక్రమంలో తొలుత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కేశినేని ట్రస్ట్ ఛైర్మన్కేసినేని శివనాథ్ జనసేన నందిగామ నియోజకవర్గ కన్వీనర్ తంబళ్లపల్లి రమాదేవి టిడిపి పార్టీ రాష్ట్ర క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు రేవా డాక్టర్ సిహెచ్ దైవ ప్రకాష్ క్రిస్టియన్స్ అధ్యక్షులు రాష్ట్ర స్వామి దాస్ నియోజకవర్గ పాస్టర్లు తెలుగుదేశం ఎస్సి సెల్ నాయకులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.అనంతరం పాస్టర్స్క మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కేశినేని ట్రస్ట్ ఛైర్మన్ కేసినేని శివనాథ్ ఆధ్వర్యంలో నూతన వస్త్రాలను బహుకరించారు.

## ఈవీఎం లపై ఓటర్లకు అవగాహన కార్యక్రమం

కంచికచర్ల డిసెంబర్ 18 ప్రభాత వార్త :ఎన్నికల అధికారి ఎన్టీఆర్ జిల్లా విజయవాడ, రెవిన్యూ డివిజనల్ అధికారి, నందిగామ ఎన్నికల నమోదు అధికారి 83 నందిగామ (ఎస్సి) నియోజకవర్గం వారి ఆదేశాల మేరకుకంచికచర్ల మండలంలో ది.18.12.2023వ తేదీ సోమవారం నుండి 06.01.2024 (జనవరి 6వ తేదీ) వరకు ప్రతిరోజు మండలంలోని ఒక క్రగామంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో లొకేషన్ మొబైల్ డిమోన్ స్ట్రేషన్ వాహనం ద్వారా పోలింగ్ ఈవీఎం మిషన్ లపై ఓటర్లకు అవగాహన కల్పించ బడుతుందని, కావున ఓటర్లు అందరూ ఈ అవకాశాన్ని స్వినియోగం చేసుకోవలసిందిగా కంచికచర్ల మండల తహసిల్దార్ పి శంకర్ బాబు తెలియజేశారు. సదరు ఈ కార్యక్రమంలో ప్రజలు, స్థానిక నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు, బూత్ లెవెల్ అధికారులు, గ్రామ పంచాయితీ సెక్రటరీలు, మహిళా సంరక్షణ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొంటారని తెలియజేసారు. ఈ రోజు అనగా ది.18.12.2023 సోమవారం బత్తినపాడు గ్రామంలో ఈవీఎం లపై అవగాహన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ తాసిల్దార్ నాగుల్ మీరా, విఆర్ఓ రమేష్, ఓటర్లు,ఈవీఎం ల శిక్షణ సిబ్బంది తదితరులు అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## రేషన్షాపు డీలర్ మృతి

ఎ కొండూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త : ఎన్టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కేశా తండా గ్రామానికి చెందిన ప్రభుత్వ చౌకధరల దుకాణ డీలర్గా పనిచేస్తున్న 45 సంవత్సరాల భరోతు లక్ష్మణరావు అనారోగ్యంతో గుంటూరు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కనుమూశారు. డీలర్ లక్ష్మణరావుకు భార్య ఇద్దరు సంతానం. ఆయన మృతి పట్ల మండల డీలర్ల వెల్ఫేర్ సంఘం ప్రగాఢ సంతాపం ప్రకటించి, కుటుంబానికి సానుభూతి తెలిపారు.

## ఆర్డీవో మాధవికి వినతి



ఎ కొండూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త :ఎన్టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం విస్సన్నపేట మండలం వేమిరెడ్డి పల్లి శివారు నర్మదానగర్లో నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేస్తున్న కోళ్లఫారమ్ నిర్మాణాన్ని వెంటనే నిలిపేయాలని ఆందోళన డిమాండ్ చేస్తూ తిరువూరు ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కె.మాధవికి గ్రామస్తులు సోమవారం వినతిపత్రం అందచేశారు.

## 21న జిల్లా అథ్లెటిక్స్ జట్టు ఎంపికలు

గుంటూరు స్పోర్ట్స్,డిసెంబర్ 18,ప్రభాతవార్త : అథ్లెటిక్స్ అసోసియేషన్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 21న స్థానిక బి.ఆర్.స్టేడియంలో గుంటూరు జిల్లా అథ్లెటిక్స్ జట్టు ఎంపికలు అండర్-14,16 బాలబాలికల విభాగంలో జరుగుతాయని సంఘం కార్యదర్శి జివిఎస్ ప్రసాద్ తెలిపారు.ఎంపికల్లో గుంటూరు జిల్లా అథ్లెటిక్ జట్టును ఎంపిక చేసి గుజరాత్లో జనవరి చివరివారంలో జరిగే 19వ జాతీయ అంతర్ జిల్లాల అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.ఆసక్తిగల క్రీడాకారులు ఈనెల 21వ తేది ఉదయం 9గంటలకు బి.ఆర్.స్టేడియంలో పుట్టినతేది ధృవీకరణ పత్రంతోపాటు,ఆధార్కార్డుతో వచ్చి రిపోర్టు చేయాలని కోరారు.ఇతర వివరాలకు బిఆర్ స్టేడియంలో సంప్రదించాలన్నారు.

# బస్సు యాత్ర విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు: ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

నందిగామ డిసెంబర్ 18 ప్రభాత వార్త : సాధికార బస్సు యాత్రను దిగ్విజయంగా విజయ పరంపరలో నడిపించిన నందిగామ నియోజకవర్గంలో ప్రతి గ్రామాల్లో ఉన్న కార్యకర్తకు నాయకులకువైయస్సార్ సానుభూతిపరులకు ధన్యవాదాలు తెలుపుతున్నామని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ జగన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితో అరుణ్ కుమార్సోమవారం మీడియాకు



తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు మాట్లాడుతూ నాలుగున్నర ఏళ్ళ పాలనలో మంచి చేశాం అని నందిగామ అభివృద్ధిమేము ఎంతగానో కృషి చేశామని గర్వంగా చెబుతున్నామన్నారు. నియోజకవర్గ ప్రజలకు మేము ఎప్పటికీ సేవకులమని ఎమ్మెల్యే ఎమ్మెల్సీ అన్నారు.నియోజవర్గంలో ప్రతి గ్రామం నుండి ప్రతి వారునడ నుండి వేలాదిమంది తరలివచ్చే బస్సు యాత్ర బహిరంగ సభను నందిగామ చరిత్రలో చరిత్ర సృష్టించాలా అనిర్యోచ నియమైనా కృషిచేసిన ప్రతి కార్యకర్తకు ఇదే స్ఫూర్తితో అంకితభావంతో రెట్టించి నా ఉత్సాహంతో ప్రజలకు మరింత మేలుజరిగేలా పనిచేద్దాం జగనన్న మరోసారి ముఖ్యమంత్రిగా చేసేందుకు కృషి చేద్దాం అందుకు ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేసే మరలవైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించేలా చేద్దామని దానికి మీ అందరి కృషి ఎంతో అవసరమని ఎమ్మెల్యే ఎమ్మెల్సీవ తెలియజేశారు. ఈ విజయవంతంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్క కార్యకర్తకు ధన్యవాదాలు తెలుపుతున్నాం.

## కంచికచర్ల వ్యవసాయ అధికారికి కౌలురైతుల వినతి

కంచికచర్ల డిసెంబర్ 18 ప్రభాత వార్త : ఇటీవల కురిసిన మీచౌంగ్ తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం నేరుగా కౌలు రైతులపేరునే ఇవ్వాలని కౌలు రైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు డిమాండ్ చేశారు.సోమవారం కంచికచర్ల మండలం వ్యవసాయ అధికారి కార్యాలయం ఎదుట కౌలు రైతుల సంఘంఆధ్వర్యంలో మిచౌంగ్ తుఫాన్ వల్ల నష్టపోయిన కౌలు రైతులకు పంట నష్టపరిహారం నేరుగా కౌలురైతులకు అందించాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. డిసెంబర్ 5, 6 తేదీల్లోవచ్చిన మించౌంగ్ తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంటలకు కౌలు రైతుల పేరు నే నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ క్రాప్ట్ నమోదు కాని రైతులకు కూడా నష్ట పరిహారం ఇవ్వాలని అన్నారు. వెంటనే ప్రభుత్వం పంట నష్టపరిహారం విడుదలచేసే రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ క్రాపు నమోదుకాని ధాన్యం రైతుల పేరునే ధాన్యం కొనుగోలు జరపాలని అన్నారు. అనంతరం స్థానిక వ్యవసాయ అధికారి విజయకుమార్ కువినతిపత్రం అందజేశారు. కొత్తపేట, గనిఆతుకూరు, చెవిటికల్లు గ్రామ కౌలు రైతులుచలమల శ్రీను, కూసు పుల్లారావు వెంపరాల సుబ్బారావు, దొండపాటి నారాయణరావు, ముద్ర వీరబ్రహ్మం, సయ్యద్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



'స్పందన' కార్యక్రమంలో అర్జీలు స్వీకరిస్తున్న గుంటూరుజిల్లా జెసి రాజకుమారి

## హజరత్ అతావుల్లా బాబా దర్గాను సందర్శించిన శ్రీలక్ష్మీ రమణ సాయిరామ్బాబా

ఎ కొండూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త :ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె ఎ బాగ్దాద్ షరీఫ్ దర్బార్ అండ్ దర్గాను తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ జిల్లాకు చెందిన షిర్డి



సాయి సేవా మందిరం నిర్వాహకులు శ్రీ లక్ష్మీ రమణ సాయిరామ్ బాబా సందర్శించారు. ఆధ్యాత్మిక వారసుడు, పీఠాధిపతి, పీర్జాదా ముహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ సాయిరామ్ బాబాను దర్బార్ అండ్ దర్గా సాంప్రదాయం ప్రకారం శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించారు. అలుపెరుగని అన్నదాత, నఖీబుల్ ఔలియా హజరత్ అతావుల్లా బాబా వారి సమాధిని సాయిరామ్ బాబా దర్శించుకుని బాబా వారికి ప్రత్యేక చాదర్ పూలు, ఈతర్ సమర్పించి ప్రత్యేక దువా (వేడుకోలు) నిర్వహించి బాబా వారి దివ్య ఆశీస్సులు పొందారు. వాస్తు శిల్పి దైవజ్ఞ జాఫర్ సాదిఖ్, బొగ్గాది తాజ్ ఖాదర్ బాబు, భక్తులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అమ్మాజాన్ చార్వీ షరీఫ్

ఎ కొండూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త :ఎన్టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె ఎ బాగ్దాద్ షరీఫ్లో అలుపెరుగని అన్నదాత నఖీబుల్ ఔలియా సూఫీ హజరత్ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ బాబా వారి ఆశీస్సులతో అమ్మాజాన్ వారి చార్విషరీఫ్ అత్యంత భక్తి శ్రద్దలతో సాంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మాజాన్ దర్గా షరీఫ్ వద్ద ఫాతేహా ఖానీ నిర్వహించి చాదర్, ఈతర్ గులాబ్ సమర్పించి బాబా వారి భక్తులు అమ్మాజాన్ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని ఆధ్యాత్మిక వారసుడు, పీఠాధిపతి పీర్జాదా మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ బాబా ఆధ్వర్యంలో దువా (వేడుకోలు) నిర్వహించారు. ఈ సందర్భంగా కుల మతాల కతీతంగా దర్గా షరీఫ్కు వచ్చిన భక్తులకు మహాదివ్య అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వాస్తుశిల్పి దైవజ్ఞ మొహమ్మద్ జాఫర్ సాదిక్, బొగ్గాది, తాజ్ ఖాదర్ బాబు పాల్గొన్నారు.

## నేడు తిరువూరులో అంగన్వాడీల దీక్షకు జనసేన సంఘీభావం కార్యక్రమం

ఎ కొండూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త: ఎన్టిఆర్ జిల్లా తిరువూరు ఐడిసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేసే కార్యకర్తలు ఆయాలు తమ డిమాండ్ల సాధనకు గత వారం రోజులు పైగా నిరవదిక సమ్మె చేస్తున్న సంగతి పాఠకులకు విదితమే. ఈ నేపథ్యంలో తిరువూరు ఎ కొండూరు గంపలగూడెం విస్సన్నపేట మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తల ఆయాల దీక్షకు మంగళవారం స్థానిక తిరువూరు తహశీల్దార్కార్యాయం వద్ద నాలుగు మండలాల టౌన్ జన సైనికులు సంఘీభావం ప్రకటించడానికి తరలిరావాలని తిరువూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మనుబోలు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. డిసెంబర్ 19 మంగళవారం దీక్షా శిబిరం తహశీల్దార్ కార్యాలయం వద్దకు నాలుగు మండలాల జనసేన పార్టీ అధ్యక్షులు, మండల కార్యవర్గ సభ్యులు తిరువూరు టౌన్ నాయకులు జనసైనికులు తరలివచ్చి సంఘీభావం తెలియచేయాలని ఎం.శ్రీనివాసరావు కోరారు.

# బిసిలను వంచనచేసిన ప్రభుత్వం

### -- బిజేపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రా శివన్నారాయణ

గుంటూరు విద్య,డిసెంబర్ 18,ప్రభాతవార్త : బిజేపి గుంటూరు జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షులు తుల్లిమిల్లి రామకృష్ణ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బిసి సమాజాన్ని మోసం చేసిన జగన్ ప్రభుత్వంపై నిరసన తెలియజేస్తూ ధర్నా నిర్వహించారు.అనంతరం స్పందనలో జాయింట్ కలెక్టర్ రాజకుమారికి వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా బిజేపి రాష్ట్ర



ప్రధాన కార్యదర్శి బిట్ర శివన్నారాయణ మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు రాష్ట్రస్థాయిలో చట్టబద్దత కల్పిస్తూ బిసి కమీషన్ ఏర్పాటు చేసి బిసి వర్గాల అభ్యున్నతికి అండగా నిలుస్తుంది మా వైసీపీ ప్రభుత్వం అని హామీ ఇచ్చారని,అవన్నీ బూటకపు మాటలని ఆయన విమర్శించారు.ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేయడం ఒక ద్రోహమైతే,కేంద్ర ప్రభుత్వం ఇచ్చే బిసి సబ్సిడీలు,రుణాలు రాయితీలు అన్ని ఉచిత పథకాలకు దారి మళ్ళించారని ఆరోపించారు.ఫ్రీ కోచింగ సెంటర్లను తీసివేసి,బిసి బిడ్డల విద్యపై చిన్నచూపు చూశారని విమర్శించారు.ముందు బిసి కార్పొరేషన్లకు నిధులు విడుదల చేయాలని,రాష్ట్రస్థాయిలో బిసి కమీషన్కు చట్టబద్ధత కల్పించాలని,కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ రుణాల పథకం అమలుచేయాలని,బిసి హాస్టళ్ళలో మెరుగైన వసతులు కల్పించాలని బిజేపి డిమాండ్ చేస్తుందని తెలిపారు.ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు తుల్లిమిల్లి రామకృష్ణ మాట్లాడుతూ బీసీల సామాజిక సాంఘీక ఆర్థికాభివృద్ధిపై చిన్నచూపు చూసిన ముఖ్య మంత్రి జగనో మ్హనరెడ్డి బిసి సమాజానికి క్షమాపణ కోరాలని డిమాండ్చేశారు. కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల నాగేంద్రయాదవ్,ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోతె వెంకట శేషగిరిరావు,ఉపాధ్యక్షులు కామేపల్లి వెంకటేశ్వర్లు,దాసరి రమేష్, రాజేంద్ర ప్రసాద్,ఎన్. సాయికృష్ణ,కార్యదర్శులు రవికిరణ్,కాకర్ల వీరేంద్ర కుమార్,ముద్రబోయిన నాగరాజు, కోశాధికారి అరే వెంకట్రావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాకేష్ జీ,స్వాతి లల్లా,జిల్లా సెల్ కన్వీనర్లు పి.రాధాకృష్ణ, పరమేశ్వరరాదు,శివరామకృష్ణ ప్రసాద్,రాఘవ,దత్తు ప్రసాద్,టి.వెంకట రమణ ,గణేష్,బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈదర శ్రీనివా సరెడ్డి,బిజేపి జిల్లా ప్రధా కార్యదర్శులు కుమార్ గౌడ్, చెరుకూరి తిరుపతిరావు,పాలపాటి రవికుమార్ ,పద్మనాభం ,వెలగలేటి గంగాధర్, పాల్గొన్నారు.

# ఆంధ్రప్రజల అభిమాన తరంగమైన యువగళం : ప్రత్తిపాటి

## యువగళం సభా ఏర్పాట్లు, జనసమీకరణను పర్యవేక్షించిన ఆర్థిక వనరుల కమిటీ కన్వీనర్ ప్రత్తిపాటి

చిలకలూరిపేట,డిసెంబర్18,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఒక్క అడుగుతో మొదలై నేడు ఆంధ్ర ప్రజల అభిమాన తరంగంగా మారిందని మాజీమంత్రి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఓటమి భయంతో వణికిపోతున్న జగన్ సర్కారు యువగళంపాదయాత్రకు అడుగడుగునా ఆటంకాలు కలిగించినా వెనుకడుగు వేయకుండా సాగిన యువగళం యాత్ర దారి పొడవునా ఎన్నో మార్పులకు బీజం వేసిందని, పార్టీ శ్రేణులలో ఉత్సాహం నింపిందని ప్రత్తిపాటి తెలిపారు. జనవరి 27న ప్రారంభమైనప్పటి నుంచి 10నెలల 22 రోజులపాలు సాగిన యా త్రకు ప్రతిచోట జనం నీరాజనాలు పట్టారని, పార్టీకి నూతన జవసత్వాలు అందించారని ప్రత్తిపాటి హర్షం వ్యక్తం చేశారు. అదే స్ఫూర్తి ఎప్పటికి నిలిచిపోయేలా యువగళం ముగింపు సభకు ఎర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పార్టీ



శ్రేణులంతా ఆ ముగింపు పనులలోనే నిమగ్నమయ్యారని ప్రత్తిపాటి అన్నారు. పార్టీ అధిష్టానం ఈ సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో విశాఖలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెనాయుడు. యువగళం జైత్రయాత్ర విజయోత్సవ సభ ఆర్థిక వనరులు కమిటి సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, బిసి జనార్దన్‌రెడ్డి అనగాని సత్యప్రసాద్‌లు టిడిపి కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈనెల 20న జరగనున్న యువగళం పాదయాత్ర ముగింపు, ఎన్నికల శంఖారావం సభకు జనసమీకరణ తదితర అంశాలను వారు చర్చించారు. విశాఖ పార్లమెంట్ పరిధిలో జన సమీకరణకు సంబందించిన భాధ్యతలను కూడా ప్రత్తిపాటి పుల్లారావు పర వేక్షిస్తు న్నారు. ఈ ఎర్పాట్లకు సంబందించి మీడియాతో మాట్లాడిన ప్రత్తిపాటి రాష్ట్రంలో ప్రతి పల్లె నుంచి యువగళం సభకు ప్రజలు చేరుకునేలా ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. అందుకు సంబందించి 19వ తేదీనే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేక రైళ్లు బయలుదేరుతాయని తెలిపారు. తెలుగురాష్ట్రాల్లో ఇప్పటి వరకు జరిగిన రాజకీయ యాత్రలు అన్నింటి కంటే భిన్నంగా సాగిన యువగళం ఆశించిన లక్ష్యాలు ఎప్పుడో చేరుకుందని, పార్టీ యువనాయకుడు లోకేష్ అన్నివర్గాలకు చేరువ అయ్యారన్నారు. ప్రత్యేకించి ప్రతి ప్రాంతంలోనూ లోకేష్‌ను ప్రజలంతా ఆదరించి, అభిమానించిన తీరు తెలుగుదేశం పార్టీకి తిరిగి గెలుపుబాటలు వేసినట్లు అయిందని ప్రత్తిపాటి అన్నారు. వారందరి ఆకాంక్షలకు అద్దం పట్టేలా త్వరతోనే రాష్ట్రంలో రాజకీయ మార్పు సాధించి తీరుతాం అని తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్త ప్రతిన బూనాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు.

## పేదల ఆకలి తీరుస్తోన్న ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్నక్యాంటీన్



చిలకలూరిపేట,డిసెంబర్18,ప్రభాతవార్త: ఆకలితో అలమటించే అభాగ్యులకు బిడ్డల ఆదరణకు నోచని వృద్ధులకు, పూట గడవని అనాధలకు ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్నక్యాంటిన్ అండగా నిలుస్తుంది. అన్నక్యాంటిన్ వద్ద నిత్యం వందలాదిమంది పేదలు తమ ఆకలిని తీర్చుకుంటున్నారు సోమవారం కళ్యాణి సెంటర్ వద్ద ఎర్పాటుచేసిన అన్నక్యాంటిన్ వద్ద 630 మందికి భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ కరీం, షేక్ ఉమర్, షేక్ ఖాజా, జవ్వాజి బుచ్చిబాబు, తిరుమలశెట్టి శ్రీనివాసరావు,
ఉదయ్‌శంకర్‌సింగ్‌లు తమ సేవలను అందించారు.

## వైకాపా సీనియర్ నేత రత్నారెడ్డికి సత్కారం

చిలకలూరిపేట,డిసెంబర్18,ప్రభాతవార్త: వైసిపి సీనియర్ నాయకుడు ఎంవి రత్నారెడ్డిని సోమవారం వైసిపి సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు, వైసిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైసిపి ఇన్‌చార్జి మల్లెల రాజేష్‌నాయుడు రత్నారెడ్డికి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టి సెల్ పట్టణ అధ్యక్షుడు బేరింగ్ మౌలాలి, బీసి సెల్ అధ్యక్షుడు గుంజి వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## సెమీక్రిస్మస్ వేడుకల్లో రాజేష్‌నాయుడు

నాదెండ్ల,డిసెంబర్18,ప్రభాతవార్త: మండలంలోని తూబాడు గ్రామంలో సోమవారం ఎంపిపి తలతోటి రాణి ఆమె భర్త రత్తయ్య దంపతులు ఆధ్వర్యంలో సెమిక్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వైసిపి సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు ముఖ్య అతిధిగా హాజరయ్యారు.



ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వమానవాళికిశాంతిని ప్రసాదించడానికి ఏసు ప్రభువు భూమిమీదకు వచ్చారని, ప్రజలంతా ఐకమత్యం పెంపొందించుకోవడమే కాక సోదరభావం, ప్రేమను కలిగి సమాజాభివృద్దిని సాధించాలని పేర్కొన్నారు. అనంతరం క్రిస్మస్ కేక్‌ను నాయకులతో కట్‌చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు, మండల పార్టీ అద్యక్షుడు మద్దూరి కోటిరెడ్డి, సీనియర్ నాయకులు సింగారెడ్డి కోటిరెడ్డి, మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ పంగులూరి వెంగళరాయుడు, గద్దె కోటయ్య, ఉడతా శ్రీనివాసరావు, ఉడతా వెంకటేశ్వర్లు, సీతారామిరెడ్డి, అల్లడి రవికుమార్, పెరుమాళ్లపల్లి వెంకటేశ్వర్లు, బ్రహ్మయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## షేక్‌రహీమ్‌కు ఘననివాళి



చిలకలూరిపేట,డిసెంబర్18,ప్రభాతవార్త: పట్టణంలోని 9వ వార్డుకు చెందిన షేక్ రహీమ్ (68) మృతిచెందారు. కాగా విషయం తెలుసుకున్న వైసిపి సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు సోమవారం వారి ఇంటికి వెళ్లి రహీమ్ భౌతికకాయానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ విల్సన్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు సంధ్య, మర్దు, మైనారిటి సెల్ అధ్యక్షుడు బేరింగ్ మౌలాలి, బిసిసెల్ నాయకుడు గుంజి వీరాంజనేయులు, నకరికంటి శ్రీకాంత్ తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## బుక్కాపురంలో 'వికసిత భారత్'



నాదెండ్ల,డిసెంబర్18,ప్రభాతవార్త: మండలంలోని బుక్కాపురం గ్రామంలో సోమవారం వికసిత భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ షేక్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ 17రకాల కేంద్ర ప్రభుత్వ పథకాలు, వివిధ కార్యక్రమాలపై సభలో పాల్గొన్న ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తలతోటి రాణి, మెడికల్ ఆఫీసర్ సాయిశ్వేత, బుక్కాపురం ఉపసర్పంచ్ అల్లం ఆంజనేయులు, పంచాయితి కార్యదర్శి వెంకట్రావు, అంగన్‌వాడి సూపర్‌వైజర్ ఉషారాణి, గ్రామపెద్దలు, సంబందిత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుబ్రహ్మణ్య షష్టి పూజలు

చిలకలూరిపేటటౌన్,డిసెంబర్18,ప్రభాతవార్త: పట్టణంలో జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న అయ్యప్పస్వామి దేవాలయంలో సోమవారం సుబ్రహ్మణ్య షష్టి, గణపతి హోమంతదితర పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో నవతరం పార్టీ రావు సుబ్రహ్మణ్యం దంపతులు పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఆలయకమిటి చైర్మన్ వెల్లంపల్లి రవిశంకర్ సుబ్రహ్మణ్యం దంపతులను ఘనంగా సత్కరించారు.



# పల్నాడు జిల్లా వార్త



## మహంకాళి అమ్మవారి ఆలయానికి శంకుస్థాపన

నరసరావుపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త : మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వెంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి నూతన దేవాలయానికి శంఖుస్థాపన కార్యక్రమం సోమవారం జరిగింది. రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కార్యక్రమాలకు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. తొలుత అమ్మవారికి ప్రత్యేక పూజలను వారు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఆలయ పునర్ నిర్మాణ పనులకు దాతలతో పాటు పెద్ద ఎత్తున ప్రభుత్వం తగిన ప్రోత్సాహకాన్ని అందిస్తుందని తెలియజేశారు.



భూమిపూజ కార్యక్రమానికి రాష్ట్రమంత్రి అంబటి రాంబాబు హాజరు కావడం సంతోషమన్నారు. మొదటి దశలో సుమారు రూ.5 కోట్లతో దేవాలయాన్ని నిర్మిస్తామన్నారు. అదే విధంగా రూ.96.66 లక్షలు దేవాదాయ, ధర్మాదాయశాఖ మంజూరు చేయడం జరిగిందన్నారు. దాతల విరాళాల ద్వారా ఇప్పటివరకు రూ.70 లక్షలు వచ్చాయని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి వివరించారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. కోటప్పకొండపై వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి కోట్ల రూపాయల వ్యయంతో పనులు గడిచిన నాలుగేళ్ళ కాలంలో నిర్వహించామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. అనంతరం నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారాన్ని, బహిరంగ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వివిఎస్‌పి సాంబశివరావుతో పాటు ప్రముఖులు కె.పి.రంగారావు, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేత

నరసరావుపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త : ఏపిఎస్ ఆర్టీసీ నరసరావుపేట డిపో ఆధ్వర్యంలో నిర్వహించిన లక్కీడ్రా కార్యక్రమంలో విజేతలకు బహుమతుల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. నరసరావుపేట, ముప్పాళ్ళ, ఈపూరు, ఊడిచర్ల మార్గాలలో ప్రయాణించిన ప్రయాణికులకు ఈ లక్కీడ్రాను ఏర్పాటు చేశారు. లక్కీ డ్రాలో విజేతలైన వారికి బహుమతులు అందించిన కార్యక్రమంలో డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అసిస్టెంట్ మేనేజర్ అన్నపూర్ణ, చంద్రా షాపింగ్ మాల్ అధినేత రాము, ఆయన సతీమణి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన కె.హారిక, కె.కోమలి తదితరులకు బహుమతులను అందజేశారు.



## గూండాల రాకేష్‌కు జాతీయ పురస్కారం

నరసరావుపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త : నరసరావుపేటకు చెందిన గూండాల రాకేష్‌కు తెలుగు జాతీయ అకాడమి పురస్కారం లభించింది. ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాల్లో ఆయన పురస్కారాన్ని అందుకున్నారు. తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమి జాతీయ పురస్కారాన్ని మాతృభాష, సాహిత్యం, కళ, సంస్కృతి, సాంప్రదాయాల అభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తించి పురస్కారాన్ని అందజేసినట్లు ఈ సందర్భంగా గూండాల రాకేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళావేదిక చైర్మన్ కె.ప్రతాప్, కన్వీనర్ కొల్లి రమావతి, హోంమంత్రి తానేటి వనిత, ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ పి.శ్రీలక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని రాకేష్‌ను అభినందించారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విజేతలకు అభినందన

నరసరావుపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ రకాల పోటీల్లో విజేతలైన వారికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాకాని సుధాకర్ అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుమతితో పౌరసరఫరాల అధికారి పద్మశ్రీ ఆదేశాలతో ఈ పోటీలను నిర్వహించారు. జిల్లాలోని మూడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఈ పోటీలను నిర్వహించారు. నరసరావుపేట, మాచర్ల, వినుకొండ డిగ్రీ కళాశాలలకు సంబంధించి ఈ కామర్స్, డిజిటల్ వర్తకం, వినియోగదారుల రక్షణ అనే అంశాలపై తెలుగు, ఇంగ్లీష్ భాషలలో వ్యాసరచన, వకృత్వం పోటీలు జరిగాయి. తెలుగు వ్యాసరచనకు సంబంధించి స్వాతి, శ్రీహర్షిత, భవాని బహుమతులు సాధించారు. ఇంగ్లీష్ భాషలో శ్యామ్‌ప్రసాద్, షాలేంరాజు, సౌజన్య బహుమతులు అందుకున్నారు. ఈ నెల 22న కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రపంచ వినియోగదారుల దినోత్సవం రోజున వారికి బహుమతులు అందిస్తామని జిల్లా అధికారిణి పద్మశ్రీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధాకర్‌తో పాటు అధ్యాపకులు ఎస్.శ్రీనివాసరావు, జి.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మహంకాళి అమ్మవారి ఆలయ నిర్మాణానికి దాతల విరాళం

నరసరావుపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త : మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానం ఆలయ పునర్ నిర్మాణ పనులకు దాతలు విరాళాలు అందజేశారు. వివరాలను ఆలయ ఈవో టి.సుధాకరరెడ్డి తెలియజేశారు. లైసెన్స్‌డ్ ఇంజనీర్స్ అండ్ ప్లానర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కొమ్మసాని కమలాకరరెడ్డి రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. అదే విధంగా బండ్లమూరి నరసింహారావు, బండ్లమూరి రామారావు కుటుంబసభ్యులు రూ.5 లక్షల 348లు విరాళంగా అందజేశారు. నంద్యాల దామోదర్‌రెడ్డి - మాధవీలత దంపతులు రూ.లక్షా 1116లను అందజేశారు. దాతలు తమ విరాళాలను చెక్కుల రూపంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి అందించారు.



## సమస్యలు పరిష్కరించాలని విద్యుత్‌శాఖ ఉద్యోగుల నిరసన

నరసరావుపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త : విద్యుత్‌శాఖ ఒప్పంద ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలని నిరసన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి నాయకత్వం వహించిన రాజశేఖర్, బాలాజీనాయక్, రాజేష్, వెంకట్రావు, వెంకటరెడ్డి, శ్రీకాంత్,




మురళీ తదితరులు మాట్లాడారు. తెలంగాణ తరహాలో తమకు నేరుగా పేమెంట్స్ ఇవ్వాలన్నారు. నూతన షిఫ్ట్ ఆపరేటర్లకు పాత షిఫ్ట్ ఆపరేటర్లకు ఇచ్చే వేతనం ఇవ్వాలన్నారు. పెండింగ్‌లో ఉన్న పెయిడ్ హాలిడేస్ ఇవ్వాలన్నారు. మీటర్ రీడర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం ఇవ్వాలన్నారు. పది సంవత్సరాల ఇంక్రిమెంట్, నాలుగు రోజుల వేతనం చెల్లించాలన్నారు. వాచ్‌మెన్‌లను సబ్‌స్టేషన్‌లకే పరిమితం చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

## మెగా 'ఆరోగ్యశ్రీ' పై అవగాహన

నరసరావుపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త : మెగా ఆరోగ్యశ్రీ పై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. లింగంగుంట్ల గ్రామ సచివాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్‌ఛార్జి ఈవోపిఆర్‌డి కె.వి.శివప్రసాద్ హాజరయ్యారు. ఆరోగ్యశ్రీలో నూతనంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తెచ్చిన మార్పులు అతిపెద్ద మైలురాయిగా ఉండబోతున్నాయన్నారు. రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం ఆరోగ్యశ్రీ అందిస్తుందన్నారు. స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులను త్వరలో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సందేశాన్ని కార్యాలయంలో వారు వీక్షించారు. బ్రోచర్లను పంపిణీ చేశారు. సచివాలయ సిబ్బంది మనోహర్‌రెడ్డి, వినీత, కోటేశ్వరి, గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'మక్కెన' ఆధ్వర్యంలో దీక్షాస్వాములకు సద్ది వితరణ

వినుకొండ,డిసెంబర్18,ప్రభాతవార్త: ఆధ్యాత్మిక ఆలోచనలతో కఠినమైన నియమ,నిష్ఠలతో కొనసాగే అయ్యప్పస్వామి దీక్ష ఎంతో పవిత్రమైందని వైకాపా నాయకులు,వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు అన్నారు.పట్టణంలోని పాత శివాలయం నందు అయ్యప్పస్వాములు, శివస్వాములు,



భవానిస్వాములకు మక్కెన ఆధ్వర్యంలో సద్ది వితరణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మక్కెన స్వయంగా దీక్షా స్వాములకు సద్ది వడ్డించారు. మాల ధరించిన స్వాములకు అయ్యప్పస్వామి ఆశీసు ్సలు మెండుగా ఉండాలని కోరుకున్నారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉ ండాలని ఆశించారు. అయ్యప్పస్వామి అన్నదాన కమిటీ సేవలు అభినందనీయమని సభ్యులను సన్మానించారు. అలాగే కమిటీ సభ్యులు మక్కెనను పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పాపసాని బ్రహ్మయ్య, రామిరెడ్డి, శ్రీను, చాపలమడుగు సైదా, నరాలశెట్టి శ్రీనివాసరావు, రెడ్డి వెంకటరత్నం, గాలి నాగేశ్వరరావు, ముత్తినేని గిరిబాబు, మక్కెన అభిమానులు, శ్రేయోభిలాషులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీల్లో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ



వినుకొండ,డిసెంబర్18,ప్రభాతవార్త: సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో స్థానిక కృష్ణవేణి జూనియర్ కాలేజి విద్యార్థులు పి. తిరుమల వెంకటలక్ష్మి (సీనియర్ ఇంటర్ ఎంపిపి) జిల్లా ప్రథమ, ఏ. నాగ వెంకట ప్రజ్ఞ (జూనియర్ ఇంటర్ ఎంపిసి)లు తృతీయ స్థానాలు కైవసం చేసుకుని ప్రతిభ కనబర్చారు. ఈ మేరకు కాలేజి డైరెక్టర్లు బొడ్డపాటి లింగారావు, బొడ్డపాటి మల్లికార్జునరావు, కె. సాయికుమార్ విద్యార్థులను అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎంవి ఆంజనేయులు, కాలేజి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న మక్కెన



వినుకొండ,డిసెంబర్18,ప్రభాతవార్త: పట్టణంలోని పాత మార్కెట్ వద్ద గల శ్రీ పుట్టబత్తుని ఆంజనేయస్వామి ఆలయ రెండవ వార్షికోత్స వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైకాపా నాయకులు, మాజీ ఎమ్మెల్యే మకె ్కన మల్లికార్జునరావు పాల్గొన్నారు. స్వామివారి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మక్కెన పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సనిశెట్టి అప్పారావు, రెడ్డి వెంకటరత్నం, ముత్తినేని గిరిబాబు, పిచికలపాలెం నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఫొటో స్టూడియోలో చోరీ



నూజెండ్ల,డిసెంబర్18,ప్రభాతవార్త: మండలకేంద్రమైన నూజెండ్ల గ్రామంలోని శ్రీ రాధిక డిజిటల్ ఫోటో స్టూడియోలో చోరీ జరిగింది. స్టూడియో యజమాని పి. శ్రీనివాసరావు తెలిపిన వివరాల మేరకు గత శనివారం సాయంత్రం 6 గంటలకు షాపుకు తాళలు వేసి స్వగ్రామం రవ్వారంకు వెళ్లాడు. వరుసటి రోజు ఆదివారం కావడంతో షాపుకు రాలేదు. అదే రోజు సాయంత్రం 6 గంటల సమయంలో స్టూడియో ఎదురు షాప్‌కు చెందిన వ్యక్తి శ్రీనివాసరావుకు ఫోన్ ద్వారా సమాచారం తెలియజేయడంతో స్టూడియో దగ్గరుకు వెళ్లి చూడగా దొంగతనం జరిగినట్లు గుర్తించినట్లు యజమాని శ్రీనివాసరావు తెలిపారు. డి 90 కెమెరా ఒకటి, రూ. 2500 నగదు చోరీకి గురైనట్లు పేర్కొన్నారు.

## 'అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి'


వినుకొండ,డిసెంబర్18,ప్రభాతవార్త: ప్రభుత్వం అంగన్‌వాడీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఏ. మారుతీ వరప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం నర్సరావుపేటలోని ఆర్డీవో కార్యాలయం వద్ద స్థానిక దీక్ష చేస్తున్న అంగన్‌వాడీ దీక్షా శిబిరంలో ఆయన పాల్గొని



సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మె చేయడం ప్రాథమిక హక్కు అని సమ్మె చేస్తున్న వారిని అధికారులు, ప్రభుత్వ పెద్దలు బెదిరించడం అప్రజాస్వామికం అన్నారు. తక్షణమే అంగన్‌వాడీలకు న్యాయం చేయాలన్నారు.

## ప్రజల హక్కులను పరిరక్షించడమే టిడిపి లక్ష్యం : డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట టౌన్, డిసెంబర్ 18 ప్రభాతవార్త : ప్రజల హక్కులను పరిరక్షించడమే తెలుగుదేశం లక్ష్యమని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. సోమవారం బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ అనే కార్యక్రమాన్ని పట్టణంలోని 32వ వార్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి ఆయన తెలుగుదేశం మినీ మేనిఫెస్టో వివరాలను తెలియజేసి మద్దతు తెలపాలని కోరారు. అనంతరం వార్డులోని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. నాలుగున్నరేళ్ళ పాలనలో వైకాపా చేసింది ఏమి లేదన్నారు. వేల కోట్ల విలువైన ప్రజా సంపదను మాత్రం వారు కొల్లగొట్టారని విమర్శించారు. మరో వంద రోజుల్లో ప్రజా ప్రభుత్వం రాబోతుందని తెలిపారు. ప్రజలందరూ తెలుగుదేశంపార్టీకి మద్దతు తెలపాలని, గెలిపించాలని డాక్టర్ అరవింద్‌బాబు కోరారు.



## ప్రభుత్వ ఆస్తులు కాపాడాలని ఆర్డీఓకు వినతి



నరసరావుపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త : ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు సోమవారం ఆర్డీవో శేషిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో పేదల భూములు ఆక్రమించిన వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడుకునే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఆక్రమణదారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. ఓట్లు వేసి గెలిపించిన ప్రజల ఆస్తులను ఏ విధంగా ప్రజా ప్రతినిధులు కాజేస్తారని ప్రశ్నించారు. పేదలను రోడ్డున పడేసేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పట్టణంలోని 4,5 వార్డుల పరిధిలోని క్రిష్టియన్‌పాలెం పరిసర ప్రాంతాల్లో పేదలు గుడిసెలు వేసుకొని జీవిస్తుంటే వాటిని ఎమ్మెల్యే అనుచరులు కూల్చివేశారన్నారు. గతంలో అధికారులు పట్టాలు ఇచ్చినా ప్రభుత్వ భూముల పేరుతో ఆక్రమించేందుకు అధికారపార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలించి పేదలకు న్యాయం చేయాలని డాక్టర్ అరవింద్‌బాబు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సింహాద్రియాదవ్, మొండితోక రామారావు, రమేష్, బాషా తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తల సమ్మెతో మూతబడ్డ కేంద్రాలు

కారంపూడి, డిసెంబరు 18 ప్రభాతవార్త: సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడి కార్యకర్తలు గత వారం రోజుల నుండి సమ్మెబాట పట్టారు. సమస్యలను పరిష్కరించకపోవడంతో ససేమిరా అంటున్నారు. మండలంలో సుమారు 54 అంగన్‌వాడి కేంద్రాలు ఉండగా ఏ కేంద్రంలో కూడా పిల్లలు లేకుండా పోయారు. 5 సంవత్సరాల్లోపు పిల్లలను అంగన్‌వాడి కేంద్రంలో చేర్పించాలని, గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని ప్రభుత్వం కోరినా కేంద్రాల మాత్రం మూతపడ్డాయి. అంగన్‌వాడి కార్యకర్తలకు కేంద్రాలతోపాటు అదనపు బాధ్యతగా బీఎల్‌ఓలుగా నియమించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎప్పుడు సమావేశం నిర్వహించినా, ఓటర్ల జాబితా, తదితర కార్యక్రమాలు ఉండటంతో అంగన్‌వాడీ కార్యకర్తలు స్పందించాలి కానీ యూనియన్ ఆదేశాల మేరకు సమ్మెబాట పట్టడంతో కేంద్రాలు బోసిపోయినట్లు కనిపిస్తున్నాయి. ప్రతిరోజూ కేంద్రానికి వచ్చే పిల్లలు తాళాలు వేసి ఉండటంతో చిన్నారులు ఆటలతో కాలక్షేపం చేస్తున్నారు.



## 'పేదల కోసం సీఎం జగన్ కీలక నిర్ణయం'



కారంపూడి, డిసెంబరు 18 ప్రభాతవార్త: పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారని వైకాపా నాయకులు చిలుకూరి చంద్రశేఖరరెడ్డి సోమవారం అన్నారు. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కింద రూ.25 లక్షల వరకు ఉచితవైద్యం అందించేందుకు చేపట్టిన కార్యక్రమం చాలా గొప్పదని అన్నారు. కార్పొరేట్ వైద్యశాలలకు ధీటుగా వైద్యరంగంపై దృష్టి పెట్టారని అన్నారు. ప్రభుత్వ వైద్యశాలలు అభివృద్ధి చేసి రూపురేఖలు మార్చారని అన్నారు. కొత్త ఆరోగ్యశ్రీ కారడ్డులు పంపిణీ చేసి అన్నిరకాల వైద్యసేవలు అందేవిధంగా స్పెషలిస్టు వైద్యులను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.

## తారురోడ్డు నిర్మాణానికి మోక్షం!

కారంపూడి, డిసెంబరు 18 ప్రభాతవార్త: వాహనదారులు ఎన్నో రోజులుగా ఇబ్బందులు పడటంతో తారురోడ్డు నిర్మాణానికి మహర్దశ కలిగింది. రోడ్డు గుంతలమయంగా ఏర్పడి ప్రమాదాలు జరగడంతో రోడ్డు నిర్మాణానికి ఆర్‌అండ్‌బీ అధికారులు చర్యలు తీసుకున్నారు. సుమారు రూ.4.50 కోట్లతో తారురోడ్డు పనులు చేపడుతున్నట్లు ఆర్‌అండ్‌బీ డీఈ గోపీకృష్ణ తెలిపారు. నరమాలపాడు నుండి ఒప్పిచరన్ల జంక్షన్ వరకు కోటి 40 లక్షలు, ఒప్పిచర్ల జంక్షన్ నుండి పేటసన్నెగండ్ల ఎన్‌ఎస్‌పీ కుడి కాలువ వరకు సుమారు రూ.2.90 కోట్లతో నాబార్డు నిధులతో పనులు చేపడతామని తెలిపారు. ఇప్పటికే రోడ్డుపై ఉన్న పాత తారురోడ్డును తొలగిస్తున్నామని రెండు రోజుల్లో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు.

## 'క్రీస్తు మార్గాన్ని అనుసరించండి'

విజయపురిసౌత్, డిసెంబరు 18 ప్రభాతవార్త: స్థానిక సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులుగా మాజీ జడ్పీటీసీ, వ్యవసాయ సలహా మండలి సభ్యులు శౌరెడ్డి గోపిరెడ్డి, ఫాదర్ అన్నెం తంబీ, నిమ్మగడ్డ



వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు. ముందుగా పాఠశాలలో కళావేదికపై అతిథులచే జ్యోతిప్రజ్వలన చేశారు. ఫాదర్ అన్నెం తంబి మాట్లాడుతూ క్రిస్టమస్ పండగ గురించి, యేసుక్రీస్తు జీవితం గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం గోపిరెడ్డి మాట్లాడుతూ యేసుక్రీస్తు అందరికీ ప్రభువు. ఆయన ఆచరించిన బాటలో నడవాలని, మీ తోటి వారితో ప్రేమతో మెలగాలని అలాగే ఆయన సూక్తులు విని పాటించాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం విద్యార్థులు యేసుక్రీస్తు జీవిత చరిత్ర కళ్లకు కట్టినట్లు తమ హావభావాలతో చూపించారు. చిన్నారులు యేసుక్రీస్తు భక్తిగీతాలు ఆలపించారు. నృత్తానయలు చేసి వీక్షకులను కట్టిపడేశారు. ఆటల్లో పాల్గొన్న విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఐక్యంగా ఉద్యమం బలోపేతం: .ప్రభుత్వం దిగిరాక తప్పదు

### -- ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వెలుగూరి రాధాకృష్ణమూర్తి

కొల్లిపర, డిసెంబరు 18 ప్రభాతవార్త: ప్రధానమైన మూడు కార్మిక సంఘాలు ఒకేతాటిపైకి వచ్చి ఐక్యంగా అంగన్‌వాడీ ఉద్యమాన్ని బలపరుస్తున్నాయని...ప్రభుత్వం దిగిరాక తప్పదని ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వెలుగూరి రాధాకృష్ణమూర్తి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రం కొల్లిపరలో అంగన్‌వాడీల సమ్మె 7 వ రోజుకు చేరుకోవటంతో ఏఐటీయూసీ నాయకులు శిబిరాన్ని





సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం నిరంకుశతత్వ వైఖరిని విడనాడాలన్నారు. ఏపిరైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగలకొట్టి కార్యకర్తలను భయభ్రాంతులు గురిచేసే చర్యలు విడనాడాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు, సీపీఎం, ఏఐటీయూసీ నాయకులు ర్యాలీగా వెళ్ళి తహశీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో అధికారులకు వినతి పత్రం అందజేసారు. అదేవిధంగా మండల పరిధిలోని జెముడుబాడులో అంగన్‌వాడీ కేంద్రంలో తాళాలు పగలకొట్టడానికి సచివాలయం సిబ్బంది రావటంతో జనసేన, టీడీపీ నాయకులు అడ్డుకుని నిరసన వ్యక్తం చేసారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం, హనుమంతరావు, జిల్లా అధ్యక్షుడు ఎ, అరుణకుమార్, సీఐటీయూ నాయకులు కోట చంద్రశేఖర్, మండల స్థాయి నాయకులు భూషణకుమారి, గెద్దం నిర్మలా జ్యోతి, అంగన్‌వాడీ మండల స్థాయి నాయకులు డి.శివపార్వతీ, ఆదిలక్ష్మీ, గుంటూరు స్వర్ణలత, దీప్తి, శ్రీలక్ష్మీ, సువర్ణలత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ యువసేన ఆధ్వర్యంలో వృద్ధులకు దుస్తుల పంపిణీ


కొల్లిపర, డిసెంబరు 18 ప్రభాతవార్త: ఎన్టీఆర్ యువసేన ఆధ్వర్యంలో మండల కేంద్రం కొల్లిపరలో సెమీక్రిస్మస్ కన్నుల పండువగా నిర్వహించారు. సెమీక్రిస్మస్‌ను పురస్కరించుకుని ఎన్టీఆర్ యువసేన



కమిటీ సభ్యులు వృద్ధులకు దుస్తులు పంపిణీ చేసారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ కమిటీ సభ్యులు భీమవరపు కోటిరెడ్డి, పిల్లి సత్యానందం, చిమటా హర్షవర్ధన్, మర్రెడ్డి సుధాకర్‌రెడ్డి, నీలాంబరం, బసివిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించిన పర్యవేక్షణ బృందం

పెదకాకాని, డిసెంబర్18ప్రభాతవార్త: పెదకాకానిలోని ఆరోగ్యకేంద్రాన్ని జాతీయ ఎన్సిడిసిడి స్కీనింగ్ మరియు పరివేక్షణ బృందం సోమవారం పెదకాకాని ఆరోగ్యకేంద్రంనిసందర్శించారు. ఈ బృందం ఆరోగ్యకేంద్రంలోని రికార్డులను, రిజిస్టర్లను తనిఖీచేసి. మండంలోని రక్తపోటు మరియు షుగర వ్యాధితో బాధపడుతున్న వారి వివరాలను చూసి వారికి ఎఫ్‌డిపి ద్వారా అందుతున్న సేవలను పరివేక్షించి సమీక్ష నిర్వహించారు. ఈకార్యక్రమంలో డాక్టర్. సందేశ్ ,డా. వరప్రసాద్, మెడికల్‌ఆఫీసర్లు .డాక్టర్. పి. ప్రవీణ్‌దీప్తి, డా. సింధూర. డా. పి. శ్రీను పాల్గొన్నారు.



## శాంతి సమాధానం క్రీస్తు ప్రేమలోనే ఉంటుంది: ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

తెనాలి, డిసెంబరు 18 ప్రభాతవార్త: ప్రపంచ మానవాలికి శాంతి సంధేశాలను అందించిన ఏసు క్రీస్తు వారి భోధనలు అనుచరించిన వారు శాంతి సమాధానాలతో జీవిస్తారని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు, సోమవారం సుల్తాన్‌బాద్‌లోని మార్త గ్రూప్ ఆఫ్ నర్సింగ్ ఇన్‌ట్యూషన్ కరస్పాడెంట్ యనమల ఈశ్వర్ ఆద్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఈరే మినిస్ట్రీస్ బిషఫ్ కె. సుధీర్‌కుమార్ అద్యక్షత వహించారు, ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ముఖ్య అతిధిగా హాజరై క్రిస్మస్ కేక్‌ను కట్ చేసారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఏసు క్రీస్తు పశువుల పాకలో జన్మించి లోకానికి ప్రేమ, దయ, ఆదరణ, కరుణ అందించిన మహోన్న తుడు అని అన్నారు. విద్యార్థులందరూ క్రీస్తు భోధనలు అనుఛరించాలని ఆయన కోరారు. ఈరే మినిస్ట్రీస్ బిషప్ కె. సుధీర్‌కుమార్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలన్ని క్రీస్తును అనుచరించి ఆయన భోధనలు ఆచరిస్తున్నారని, ప్రతి కుటుంబంలో శాంతి, సమాధానం ఆదరణ ఉండాలి. అంటే ఆయనను అనుచరించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నర్సింగ్ ఇన్‌టూ య్యషన్ కార్యదర్శి అండ్ కరస్పాడెంట్ యనమల ఈశ్వర్ అభినందనీయులన్నారు. అక్కిదాసు కిరణ్‌కుమార్, 28 వ వార్డు కౌన్సిలర్ యాతాటి అనిల్‌కుమార్, కౌన్సిలర్ దుబాయ్‌బాబు, పెరికల గిద్యోన్, కమలాకర్ ప్రకాష్, ప్రిన్సిపాల్ ఆదిలక్ష్మీ, పాస్టర్ శ్యామ్యూల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## 'యువగళం' విజయోత్సవ సభకు తరలిరండి

తెనాలి, డిసెంబరు 18 ప్రబాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర ముగింపుగా విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలేపల్లి గ్రామంలో నిర్వహించే బహిరంగ సభకు నియోజకవర్గ పార్టీ నాయకులు, శ్రేణులు పెద్ద ఎత్తున తరలి



రావాలని తెనాలి పట్టణ మండల పార్టీ అద్యక్షుడు సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పిలుపునిచ్చారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటూ వారి భవష్యత్తు పట్ల భరోసా కలిస్తూ లోకేష్‌బాబు 2017 గ్రామాలను కలుపుకుంటూ 3142 కిలో మీటర్ల, 97 నియోజకవర్గాలలో పాదయాత్రను కొనసాగించారని తెలిపారు, లోకేష్‌బాబుకు సంఘీభావం తెలుపుతూ ఈ నెల 20 వ తేదీన నిర్వహించు బహిరంగ సభకు తెనాలి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున విజయనగరం తరలి వెళుతున్నట్లు నాయకులు తెలిపారు. వైజాగ్ నుండి 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న పోలేపల్లి గ్రామ శివారులో బహిరంగ సభ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ సమావేశంలో తెలుగుదేశం నాయకులు తాడిబోయిన హరిప్రసాద్, ఈదర వెంకటపూర్ణచంద్, కేశన కోటేశ్వరరావు, కనక హరిబాబు, రవితేజ, అశోకవర్ధన తదితరులు పాల్గొన్నారు.

## పెదవడ్లపూడి లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

మంగళగిరి, డిసెంబర్ 18, ప్రభాతవార్త : క్రైస్తవుడిని అని చెప్పుకుంటూ కూడా సీఎం జగన్ దళితుల పట్ల చాలా దారుణంగా వ్యవహరిస్తున్నారని మాజీ క్రిస్టియన్ కార్పొరేషన్ చైర్మన్ మద్దిరాల మ్యానీ విమర్శించారు. పెదవడ్లపూడి టిడిపి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిధులుగా రాష్ట్ర మాజీ క్రిస్టియన్ సెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మద్దిరాల ఇమ్మానుయేల్, గుంటూరు క్రిస్టియన్స్ అధ్యక్షులు ఆదాం పాల్గొన్నారు. క్రీస్తు పుట్టుక గురించి సందేశం ఇచ్చి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో 2వేల మందికి ప్రేమవిందు



అందించారు. 100మంది వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కొవ్వొత్తులు ప్రదర్శించి సెమీ క్రిస్మస్ కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా మద్దిరాల మ్యానీ, జవ్వాది కిరణ్‌చంద్ మాట్లాడుతూ ఎన్నికల్లో గెలవడానికి క్రైస్తవులను వాడుకొన్న జగన్‌రెడ్డి గెలిచిన తర్వాత వారిని గాలికి వదిలేశారని విమర్శించారు. శత్రువుని కూడా ప్రేమించమని క్రిస్టియానిటి చెబుతుంటే వైసీపీ వాళ్ళు తనసొంత పార్టీని కూడా క్షమించే పరిస్థితుల్లో లేరని ఆరోపించారు. టిడిపి క్రైస్తవులకు పెద్దపీట వేసిందన్నారు. లోటు బడ్జెట్‌లో సైతం క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమం కోసం నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.3450కోట్లు ఖర్చుచేసినట్లు తెలిపారు. యేసుక్రీస్టు బోధనలు ప్రతి ఒక్కరూ అనుసరించి నీతివంతమైన జీవితాన్ని కొనసాగించాలని, అదేవిధంగా ఆయన సూచించిన యేసుక్రీస్తు జననం ప్రపంచానికి సంతోషకరమైన పర్వదినమని క్రీస్తుబోధనలు అనుసరిస్తూ ఆనందోత్సాహాల మధ్య క్రిస్మస్ పండుగ జరుపుకోవాలని, యేసుక్రీస్తు చల్లని దయ అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని తెలియజేశారు. సెమీ క్రిస్మస్ వేడుకల్లో గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సె క్రటరీ జవ్వాది కిరణ్‌చంద్, వేమూరి మైనర్‌బాబు, పార్థసారధి, గోవాడ దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

## 'కృష్ణుని ఆలయ నిర్మాణం ఆపాలని చూడడం దుర్మార్గం'

మంగళగిరి, డిసెంబర్ 18, ప్రభాతవార్త : మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని ఇందిరానగర్‌లో కృష్ణుని గుడి నిర్మాణం ప్రతిపాదన వివాదానికి దారితీసింది. కృష్ణుడి గుడి నిర్మాణం చేసుకునేందుకు ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి ని మంగళగిరి కి చెందిన యాదవ సంఘం నాయకులు కోరగా ఎందుకు ఎమ్మెల్యే ఆర్కే సానుకూలంగా స్పందించి, కృష్ణుడి గుడి నిర్మాణానికి ఎమ్మెల్యే ఆర్కే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీన్ని వ్యతిరేకిస్తూ మాజీ కౌన్సిలర్ మునగపాటి వెంకటేశ్వరరావు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నిలిపివేయాలంటూ కోర్టు స్టే ఇచ్చినట్లు తెలిసింది. అధికారులు కృష్ణుడి గుడి నిర్మాణాన్ని నిలుపుదల చేసి ఫెన్సింగ్ వేశారు. నిర్మాణంలో ఉన్న కృష్ణుని దేవాలయాన్ని



నిలుపుదల చేయాలన్న నిర్ణయం స్థానికంగా ఉత ్కంఠ భరిత వాతావరణాన్ని రేకెత్తించాయి. ఈ సందర్భంగా సోమవారం యాదవ సామాజిక వర్గం నేతలు ఎర్రాకుల తులసీరామ్ యాదవ్, కుర్ర శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఇందిరానగర్‌లో ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి సహృదయంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టడం జరిగింది. యాదవ సామాజిక వర్గానికి కూడా అన్ని సామాజిక వర్గాలతోపాటు కమ్యూనిటీ హాల్ కట్టిస్తానని ఎమ్మెల్యే ఆర్కే మాట ఇచ్చారు పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో కృష్ణుడి గుడి ప్రతిపాదన తేవడం వలన మీ సొంత నిధులతో గుడి కట్టుకోవాలని సూచించారు. కృష్ణుడి గుడి నిర్మాణం సొంత డబ్బులతో నిర్మాణం చేసుకుంటుంటే, అప్పటికే సదరు స్థలంపై కన్నేసిన ఆ మాజీ కౌన్సిలర్ మునగపాటి వెంకటేశ్వరరావు అనే వ్యక్తి అడ్డుపడుతూ పదేపదే కలెక్టర్లకు, మున్సిపల్ కమీషనర్లకు, అర్జీలు పెడుతూ కమ్యూనిటీ హాల్, కృష్ణుడి గుడిని కట్టుకోకుండా అడ్డుపడుతూ చివరకు కోర్టు నుంచి స్టే తీసుకొచ్చి కృష్ణుడి గుడి చుట్టూ ఫెన్సింగ్‌వాల్ వేయించడం జరిగిందని యాదవ సంఘం నాయకులు ఆవేదన వ్యక్తంచేశారు. ఎక్కడా లేనివిధంగా మంగళగిరిలోనే కృష్ణుడి గుడి కట్టుకుంటుంటే ఇంత రాద్ధాంతం చేయడం తగదని యాదవ సామాజిక వర్గనేతలు మండిపడ్డారు. ఈ సమస్యను పరిష్కరించకపోతే ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం అధ్యక్షుడిగా రాష్ట్రవ్యాప్తంగా యాదవులందరితో, కృష్ణుడి భక్తులతో, కలసి ఉద్యమాన్ని చేస్తామని హెచ్చరించారు. ఈ ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చేస్తామన్నారు. ఈ సమావేశంలో తోట శివరామ్, ఆలా శివాజీ, చింకా మహేష్, తాడిబోయిన గంగాధర్, తాడిబోయిన సుబ్బారావు, తోట శివశంకర్, నల్లగొర్ల గంగాధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## యాజమాన్యం, కార్మికుల సత్సంబంధాలకు పెద్దపీట: ఇందిరాదత్తు

మాచర్ల, డిసెంబర్ 18 ప్రభాతవార్తః కేసీపీ సంస్థలో యాజమాన్యం, కార్మికుల మధ్య సత్సంభందాలకు స్వర్గీయ వెలగపూడి లక్ష్మణ్‌దత్తు పెద్దపీట వేశారని కేసీపీ సంస్థల చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వెలగపూడి ఇందిరా దత్తు అన్నారు. పట్టణంలోని కేసీపీ ఫ్యాక్టరీ ఆవరణలో ఏర్పాటు



చేసిన లక్ష్మణ్‌దత్తు విగ్రహాన్ని ఆమె ఆవిష్కరించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికులందరి సమిష్టి కృషితోనే కేసీపీ సంస్థ అభివృద్ధి చెందుతుందన్నారు. ముమ్మందు కూడా కృషి చేస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. అలాగే సంస్థలో 20 యేళ్లుగా విధులు నిర్వహిస్తున్న 70 మంది ఉద్యోగులకు ఒక్కొక్కరికి 146 చదరపు గజాల స్థలాలను రిజిస్ట్రేషన్ చేయించి అందుకు సంబంధించిన పట్టాలను అందించారు. రూ. 15 లక్షల విలువైన స్థలాన్ని దానంగా ఇవ్వడంతో ఉద్యోగులంతా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేసీపీ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ కవితా దత్తు, డైరెక్టర్ చిట్టూరు రవికుమార్, సీనియర్ జనరల్ మేనేజర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెన్షనర్స్ డే

మాచర్ల, డిసెంబర్ 18 ప్రభాతవార్తః పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో సోమవారం పెన్షనర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 75 యేళ్లు నిండిన రిటైర్డ్ ఉద్యోగులను దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా హాజరైన అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి పూజల హనుమంతురావు మాట్లాడుతూ పెన్షనర్లతోపాటు ఉద్యోగులందరికీ పెండింగ్‌లో



ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈహెచ్‌ఎస్ కార్డులో అనారోగ్య సమస్యలన్నింటినీ నయం చేసుకునేలా ప్రభుత్వం ఆసుపత్రులకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు నందా నరసింహయ్య, గౌరవాధ్యక్షుడు మర్రెడ్డి, రామనాదశర్మ, ప్రధాన కార్యదర్శి ఫ్రాంక్లిన్, సంయుక్త కార్యదర్శి ఫ్రాంక్లిన్, రామకృష్ణారావు, గాలీబు, ఉపఖజానాధికారి రామానాయక్, చంద్రయ్య, పాపిరెడ్డి, నాగేశ్వరరావు, హరినాథ్, రాజ్యలక్ష్మి, బాలాజీ, మాబు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి: గోపాలరావు

గురజాల డిసెంబర్ 18 ప్రభాతవార్తః అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేకుంటే సీఎం కార్యాలయం ముట్టడిస్తామని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు హెచ్చరించారు. పట్టణంలో అంగన్‌వాడీలు నిర్వహిస్తున్న సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో జగన్‌మోహన్‌రెడ్డి అంగన్‌వాడీల వేతనం పెంచుతామని హామీనిచ్చారని, ఆ హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. అంగన్‌వాడీలకు కనీసం వేతనం రూ. 26



వేలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు ప్రకటించిన గ్రాడ్యూటీ అమలు చేయాలని, రిటైర్‌మెంట్, పెన్షన్ వంటి బెనిఫిట్స్ అమలు చేయాలని కోరారు. ముందుగా పట్టణంలో అంగన్‌వాడీలు భారీ ర్యాలీ జరిపారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం వద్దకు చేరుకొని ధర్నా జరిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమణకాంత్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కరాలపాటి జాని, టీడీపీ మాజీ జడ్పీటీసీ గనిపల్లి శ్యామ్‌లు అంగన్‌వాడీల సమ్మెకు సంఘీబావం తెలిపారు.

## లోకేష్, భువనేశ్వరిలను మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ 'చల్లగుండ్ల'



గురజాల డిసెంబర్ 18 ప్రభాతవార్తః గురజాల పట్టణానికి చెందిన టీడీపీ సీనియర్ నేత డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ సోమవారం గాజువాక నియోజకవర్గంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా లోకేష్, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరిలను సోమవారం కలిశారు. లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ముగియనుండడంతో డాక్టర్ శ్రీనివాస్ వారిని కలుసుకొని కొద్దిసేపు మాట్లాడారు. అనంతరం పాదయాత్రలో పాల్గొన్నారు.

## శ్రీపాతపాటమ్మ తిరునాళ్ల గోడప్రతులు ఆవిష్కరణ

గురజాల డిసెంబర్ 18 ప్రభాతవార్తః పట్టణంలో వేంచేసియున్న శ్రీపాతపాటమ్మ అమ్మవారి తిరునాళ్లను ఈనెల 22 నుంచి 27వ తేదీ వరకు వైభవంగా నిర్వహించారు. ఈ తిరునాళ్లకు సంబంధించి గోడప్రతులను సోమవారం గురజాల పట్టణంలో ప్రజాప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ




కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ పోలు వీరారెడ్డి, వైస్ చైర్మన్ షేక్ బడేజాని, దేవస్థాన పాలక మండలి చైర్మన్ కనకం ఆదినారాయన దత్తు, మాజీ జడ్పీటీసీ గనిపల్లి శ్యామ్, అంజిబాబు, కోఆప్షన్ సభ్యుడు గోళ్ల సైదయ్య, మాజీ సభ్యుడు నాగుల్‌మీరా, జక్కా నాగేశ్వరరావు, చింతపల్లి కొండలు తదితరులు పాల్గొన్నారు. కాగా అమ్మవారి సిడిమానుకు అలకరించే కాడుమానును గంగవరం గ్రామానికి చెందిన కోటేశ్వరరావు చారి అందించారు.

## తెలుగు రాష్ట్రాల స్థాయిలో వాలీబాల్ పోటీలు

దుర్గి, డిసెంబర్ 18, ప్రభాతవార్త : దుర్గిలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ఈ నెల 21 నుంచి తెలుగు రాష్ట్రాల స్థాయిలో వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నారు. క్రీస్తు లూథరన్ దేవాలయంలో జరిగే ఈ పోటీలను పాల్గొనదలిచిన క్రీడా జట్లు ఈ నెల 20వ తేదీలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. రూ.500లు ప్రవేశ రుసుం చెల్లించాలన్నారు. మొదటి బహుమతి రూ.20,116లు, రెండవ బహుమతి రూ.15,116లు, మూడవ బహుమతి రూ.10,116లు, నాల్గవ బహుమతి రూ.7,116లు, ఐదవ బహుమతి రూ.5,116లు అందించటం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు 9391104970, 6303388136 సెల్ నెంబర్లలో సంప్రదించాలన్నారు.

## దుర్గిలో 'వికసిత భారత్' సంకల్పయాత్ర

దుర్గి, డిసెంబర్ 18, ప్రభాతవార్త : దుర్గి, ఆత్మకూరు గ్రామాలలో సోమవారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర జరిగింది. ఇన్‌చార్జి ఎంపిడిఒ జియల్‌యన్ గుప్తా ఆధ్వర్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామాలలో సభలు నిర్వహించి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కేంద్రం అందిస్తున్న 17 రకాల సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం ఈ సంకల్పయాత్ర నిర్వహిస్తుందన్నారు. గ్రామస్తులతో కలసి సంకల్పయాత్ర ప్రతిజ్ఞ



చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి దుర్గి మండల అధ్యక్షులు వెలిదండి శ్రీనివాసరావు, గుమ్మడి నాసరయ్య, గ్రామ సర్పంచులు రాయపాటి మాణిక్యం, బొబ్బ నాగిరెడ్డి, అంగన్‌వాడి సూపర్‌వైజర్లు పద్మజ, బిజెపి నాయకులు జక్కా సీతారామయ్య, పంచాయితీ కార్యదర్శి కృష్ణ, అంబారావు, సుబ్రమణ్యం, రాఘవ, సచివాలయ, ఉపాధి, ఆరోగ్య, అంగన్‌వాడి, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు: నాని

నాని తాజా చిత్రం హాయ్ నాన్న మంచి బ్లాక్‌బస్టర్ విజయం అందుకుంది.. వైర ఎంటర్‌టైన్‌మెంట్ మొదటి ప్రొడక్షన్ వెంచర్‌గా రూపొందింది.. ఈచిత్రంతో శౌర్యన్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.మృణాల్ ఠాకూర్ హీరోయిన్.. బేబి కియారా కీలకపాత్రలో నటించింది.. డిసెంబర్ 7న విడుదలైన అన్నివర్గాల నుంచి ప్రశంసలు అందుకుంది. ఈనేపథ్యంలో యూనిట్ బ్లాక్‌బస్టర్ సెలబ్రేషన్స్ జరిపింది... నాని మాట్లాడుతూ, ఇది చాలా స్పెషల్ ఫిల్మ్ అని అన్నారు. ఈచిత్రాన్ని ఇంత మంచిగా ఆదరించిన తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు అని తెలిపారు. టీం




అంతా కష్టపడి పనిచేసిందన్నారు.. తనకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ జర్నీ ఇంత అద్భుతంగా మొదలైనందుకు థాంక్స్ అన్నారు. నిర్మాత విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ, శౌర్య కథ చెప్పినపుడే ఏడ్పించాడని అన్నారు. చాలా ఎమోషనల్ అయ్యానని అన్నారు. నానిగారు వెంటనే ఓకేచేశారని తెలిపారు. ఆయనకు ధన్యవాదాలు అని తెలిపారు. దర్శకుడు శౌర్యన్ మాట్లాడూత, మంచి హాయ్‌నాన్నలో భాగం కావటం ఆనందంగా ఉందన్నారు. నానిగారి వలనే ఇంత పెద్ద విజయం సాధ్యపడిందన్నారు. కార్యక్రమంలో ప్రియదర్శి, బేబీ కియారా, హేషం అబ్దుల్ తదితరులు మాట్లాడారు.

# రవితేజ 'ఈగల్' రిలీజ్ డేట్

మాస్‌మహారాజా రవితేజ, యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ ఈగల్.. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై తెరకెక్కుతోంది.. చిత్రం వచ్చేఏడాదిలో విడుదల కానుంది.. ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.. టీజర్ విడుదల తర్వాత ఇటీవల విడుదలచేసిన ఈగల్ ఊరమాస్ ఆంథమ్ చార్ట్‌బస్టర్‌గా నిలిచింది.. ఈసినిమాలో



రవితేజ మల్టి పుల్ షేడ్స్ ఉన్న పాత్రలో అలరించను న్నారు. అనుపమ పరమేశ్వర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. కావ్యథాపర్ మరో కథానాయిక.. నవదీప్, మధుబాల ఇతర పాత్రల్లో కన్పించనున్నారు.. టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. దావ్ జాంద్ సంగీతం అందిస్తున్నారు. 2024 సంక్రాంతి కానుకగా జనవరి 13న థియేటర్లలో విడుదల కానుంది.




నిహారిక కొణిదెల, వాట్ ది ఫిష్‌తో కమర్షియల్ కమ్ బ్యాక్ ఇస్తున్నారు.. ఇందులో ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. వరుణ్ కోరుకొండ ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. అత్యుత్తమ సాంకేతిక ప్రమాణాలతో భారీ స్థాయిలో రూపొందుతోంది.. సిక్స్ సినిమాస్‌పై విశాల్ బెజవాడ, సూర్య బెజవాడ నిర్మిస్తున్నారు. ఈచిత్రాన్ని పాన్ ఇండియాతోపాటు ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేసేందుకు ప్లాన్‌చేస్తున్నారు. ఫస్ట్‌లుక్‌లో నిహారిక చాలా స్టైల్‌గా నడుస్తూ కన్పించింది. ఎలిగెంట్ అవతార్‌లో మెరిసే వస్త్రధారణతో ఆకట్టుకున్నారు. యాక్షన్, డ్రివెన్ పాత్రలో ఆమె పాత్ర ప్రేక్షకులను అద్భుతంగా అలరించబోతుందని దర్శకుడు తెలిపార్లు. శక్తికాంత్ కార్తీక్ సంగీతం అందిస్తున్నారు.

# వ్యవసాయ పట్టభద్రుడి ప్రేమకథ

ఆర్పిఆర్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రాగుల ప్రసాదరావు, నిర్మాణ సారధ్యంలో వేణు గుడిపెల్లి దర్శకత్వం వహించిన యువరైతు స్వతంత్ర సినిమాలోని పాటను ప్రముఖ దర్శకుడు జాగర్లమూడి క్రిష్ తన ఫస్ట్ ఫ్రేం ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాణ సంస్థలో మధుర ఆడియో ద్వారా విడుదల చేశారు.. ప్రభాకర్ దమ్ము సంగీత దర్శకత్వం వహించారు..క్రిష్ మాట్లాడుతూ, రైతుకి కన్న తల్లి, నేల తల్లి ఇద్దరూ ఒకటే అన్నారు . ఈపాట చాలా బాగుందని అభినందించారు.




వ్యవసాయ పట్టభద్రుడి అందమైన హృద్యమైన ప్రేమ కథని, వ్యవసాయాన్ని జోడించి తీసిన చిత్రమన్నారు. కార్యక్రమంలో నిర్మాత రాగుల ప్రసాదరావు, సంగీత దర్శకుడు ప్రభాకర్ తదితరులు మాట్లాడుతూ, ఇందులోని భావోద్వేగాలు అద్భుతమని, ప్రకృతికి దగ్గరగా తీసుకెళ్లే చిత్రమన్నారు.




# ఆచితూచి అడుగులు

స్టార్ భామ శ్రుతిహాసన్...మళ్లీ తన కెరీర్‌పై ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది.. అందుకు ఆమె మానసికంగా కూడ ధృడపడిందని సమాచారం... అన్ని విషయాల్లోనూ ఆచితూచి అడుగులు వేస్తోంది.. అంతేకాకుండా గతంలో మారిదిగా కాకుండా మీడియాకు దొరక్కుండా ఉంటోందని అంటున్నారు. అవసరమైతే తప్ప అన్ని సందర్భాల్లోనూ మీడియా ముందుకు తీసుకురావటం లేదు.అంతేకాదు వ్యక్తిగత ఫొటోలు షేర్ చేయటం కూడ తగ్గించేసింది... ఏంచేసినా అన్నిటిని రహస్యంగా దాచేస్తోందని అంటున్నారు. వృతి, కెరీర్‌పరంగా కూడ అతే జాగ్రత్తలు తీసుకుంటోంది..

# 'డెవిల్' నుంచి 'దూరమే తీరమై..' లిరికల్ సాంగ్

డిఫరెంట్ మూవీస్‌తో తనదైన శైలిలో గుర్తింపు సంపాదించుకున్న హీరో నందమూరి కళ్యాణ్‌రామ్.. తాజా చిత్రం డెవిల్.. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేకన నామా దర్శక,నిర్మాతగా ఈసినిమాను రూపొందించారు.. డిసెంబర్ 29న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఇదొక పీరియడ్ డ్రామా .బ్రిటీషువారు ఇండియాను పరిపాలించిన కాలానికి సంబంధించిన కథతో



తెరకెక్కిన సినిమా కావటంతో నాటి పరిస్థితులను ఆవిష్కరించేలా భారీగా సినిమాను చిత్రీకరిం చారు.. డెవిల్ సినిమా నుంచి విడుదలైన ట్రైలర్, పాటలు, టీజర్ ఆకట్టుకున్నాయి.. ఈనేపథ్యంలో సోమవారం మేకర్స్ ఈమూవీనుంచి దూరమే తీరమై. అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు.. సమీర భరద్వాజ్ ఈపాటను రాసి పాడటం విశేషం.. అభిషేకన పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తూ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, భాషల్లో రిలీజ్ చేస్తున్నారు.. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందిస్తున్నారు.

# రావు రమేష్ 'మారుతినగర్ సుబ్రమణ్యం'

రావు రమేష్...తెలుగు ప్రేక్షకుల కు పరిచయం అవసరం లేని పేరు. తండ్రి దివంగత రావుగోపాలరావుకు తగ్గ తనయుడిగా, తనదైన డైలాగ్ డెలివరీతో ప్రేక్షకుల ను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఇపుడు ఓ సినిమాలో ప్రధాన పాత్రలో నటిస్తున్నారు.. ఆయన టైటిల్ పాత్రలో పిబిఆర్ సినిమాస్, లోకమాత్రమే సినిమాటిక్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం మారుతినగర్



సుబ్రమణ్యం..నటి ఇంద్రజ కీలకపాత్రధారి, లక్ష్మణ్ కావ్య దర్శకుడు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రావు రమేష్ గారిని ఇప్పటివరకు చూసిన దానికన్నా పదిరెట్లు ఎక్కువ ఎంటర్‌టైన్ క్యారెక్టర్‌లో కన్పిస్తారన్నారు. చిత్రీకరణ పరవంగా ఆయన ఎంతో సహాయం చేశార న్నారు. తెలుగు ప్రేక్షకులకు ఈచిత్రం ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తుందన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ, హైదరాబాద్ పరిసన ప్రాంతాల్లో షూటింగ్ చేశామన్నారు..

# 'సలార్ సీజ్‌ఫైర్' రిలీజ్ ట్రైలర్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ టైటిల్ పాత్రలో నటిస్తున్న భారీ బడ్జెట్ మూవీ సలార్ పార్ట్1 సీజ్ ఫైర్..ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ బ్యానర్‌పై ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో రూపొందింది.. ఈచిత్రం డిసెంబర్ 22న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానుంది.. సోమవారం ఏకర్స్ ఈ మూవీ నుంచి రిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేశారు.. ఇద్దరు పిల్లల మధ్య స్నేహం, వారు పెరిగి పెద్దయిన తర్వాత కాన్సార్ ప్రాంతానికి రాజు కావాలనుకున్న వాడిపై శత్రువులు దాడిచేస్తే




తన స్నేహితుడి కోసంప్రాణాలు పణంగా పెట్టి పోరాటం చేసే మరో స్నేహితుడు దేవా కథే.. సలార్ సీజ్‌ఫైర్. అని తెలుస్తోంది. ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. విడుదలైన ట్రైలర్, టీజర్, సాంగ్‌కు మంచి స్పందన వచ్చింది. యాక్షన్ సినిమాగానే కాకుండా ఎమోషనల్ కంటెంట్ ఉంటుందని తెలుస్తోంది. నవంబర్ 22న విడుదల కానుంది.


# యదార్ధ సంఘటనల 'ఆపరేషన్ వాలెంటైన్'

సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్ గత ఏడాది విడుదలైన విజయవంతమైన చిత్రం మేజర్ ..తర్వాత మరో దేశభక్తి చిత్రం ఆపరేషన్ వాలెంటైన్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్, మానుషీ చిల్లర్ జంటగా నటిస్తున్నారు.. ఈచిత్రం మోషన్ టీజర్ గతవారం విడుదలైంది.. ప్రేక్షకుల ఉత్సాహాన్ని రెట్టింపుచేస్తూ సోమవారం ది ఫస్ట్ స్ట్రైక్ టీజర్‌ను విడుదల చేశారు.. శక్తి ప్రతాప్ సింగ్ హడా దర్శకత్వం వహిస్తున్నారు. హీరో వరుణ్‌తేజ్ కొన్ని పవర్‌ఫుల్ డైలాగులతోపాటు అద్భుతమైన నటనతో ఆకట్టుకున్నారు. ఈ సినిమా కథ మన వైమానిక దళ హీరోల ధైర్యసాహ సాలు, దేశాన్ని రక్షించటంలో వారు ఎదుర్కొనే సవాళ్ల నేపథ్యంలో ఉంటుంది.. నిజమైన సంఘటనల నుంచి ప్రేరణ పొంది ఆపరేషన్ వాలెంటైన్ రూపొం దుతోంది.. ఈ చిత్రం వచ్చేఏడాది ఫిబ్రవరి 16న తెలుగు, హిందీ భాషల్లో విడుదల కానుంది.



# అరాచకంగా ఉండే 'రాచరికం'

చిల్ బ్రోస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ ఈశ్వర్ నిర్మిస్తున్నచిత్రం రాచరికం.. విజయ్ శంకర్ హీరోగా అప్సరారాణి హీరోయిన్‌గా రాబోతున్న ఈ మూవీకి సురేష్‌లంకలపల్లి కథ, కథనం అందిస్తూ దర్శకత్వం వహిస్తునాననరు. తాజాగా ఈసినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. తొలిసన్నివేశానికి నిర్మాత రాజ్‌కందుకూరి క్లాప్ ఇచ్చారు. నిర్మాత డిఎస్ రావు




కెమెరా స్విచ్చాన్‌చేశారు. నిర్మాత ఈశ్వర్ స్క్రిప్టును అందజేశారు. వెంగి సంగీతం అందిస్తున్నారు. దర్శకుడు మాట్లాడుతూ, రాచరికం అనే సినిమా.. గ్లింప్స్‌కు మంచి స్పందన వస్తోందన్నారు. సహకరించిన టీంకు థాంక్స్ అన్నారు.. నిర్మాత ఈశ్వర్ మాట్లాడుతూ, దర్శకుడు సురేష్‌తో ఆరునెలలుగా ప్రయాణం చేశానని, సినిమా అద్భుతంగా వస్తుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో విజయ్ శంకర్, అప్సరా రాణి, ప్రాచీ థాకర్, విజయ రామరాజు మాట్లాడారు.

# 'పిండం' విజయోత్సవం

ప్రముఖ హీరో శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటించిన చిత్రం పిండం.. సాయికిరణ్ దైదా దర్శకుడిగా పరిచయం అయ్యారు. అవసరాల శ్రీనివాస్, ఈశ్వరీరావు ముఖ్యపాత్రల్లో నటించారు. ఈనెల 15న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలై ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంటూ హిట్ టాక్ తెచ్చుకుంది.. ఈనేపథ్యలో యూనిట్ సోమవారం ప్రసాద్ ల్యాబ్స్‌లో విజయోత్సవ సభను జరిపారు. హీరో శ్రీరామ్ మాట్లాడుతూ, నిజాయితీగా పనిచేస్తే దాన్ని గెలిపిస్తారనే నమ్మకాన్ని మరోసారి అందించారన్నారు. 15ఏళ్ల తర్వాత తనకు సోలో విజయాన్ని అందించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు.. కార్యక్రమంలో దర్శకుడు సాయికిరణ్ దైదా, నటుడు రవివర్మ, రచయిత కవి సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రం



## వారణాసిలో ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ

**వారణాసి,డిసెంబరు 18:** ప్రధాని మోడీ రెండు రోజుల పర్యటనలో భాగంగా తన నియోజకవర్గం వారణాసిలో ఉన్నారు. దీనిలో భాగంగా సోమవారం ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యానకేంద్రమైన స్వర్‌వేద్ మహామందిరాన్ని ప్రారంభించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి ఈ కేంద్రాన్ని పరిశీలించారు. ఒకేసారి 20వేల మంది ఏకకాలంలో ధ్యానం చేసుకునేందుకు వీలుగా దీనిని నిర్మించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ 'ఇక్కడ గడిపే ప్రతిక్షణం అద్భుతంగా ఉంటుంది.

కాశీ నాకెప్పుడూ సొంతింటికొచ్చిన అనుభూతి నిస్తుంది. సాధువుల మార్గదర్శకత్వంలో నూతన నిర్మాణాలు, అభివృద్ధి విషయంలో కాశీ ప్రజలు సరికొత్త రికార్డులు సృష్టించారు. అందుకు ఈ మహామందిరం ఓ నిదర్శనం' అని నరేంద్ర మోడీ అన్నారు. అలాగే వారణాసినుంచి ఢిల్లీ మధ్య నడిచే రెండో వందే భారత్ రైలును ప్రారంభించనున్నారు. ఉత్తర రైల్వే వర్గాల కథనం ప్రకారం ఆ రైలు కాషాయ రంగులో ఉండనుంది. డిసెంబరు 10 నుంచి ఈ రైలు సేవలు అందించనుంది. ఇక ఆదివారం సాయంత్రం నమో ఘాట్ వద్ద కాశీ తమిళ సంగమం రెండో ఎడిషన్‌ను ప్రధాని ప్రారంభించారు. దీనిలో భాగంగా డిసెంబరు 17-30 మధ్య సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇందుకోసం తమిళనాడు నుంచి వందల సంఖ్యలో ప్రతినిధులు పాల్గొంటారు. ఈ సందర్భంగా మోడీ ప్రసంగాన్ని కృత్రిమ మేధ సాయంతో అనువదించారు. 'తమిళనాడు నుంచి వచ్చిన వారంతా ఇయర్ ఫోన్స్ ధరించాలని కోరుతున్నాను. ఈ సాంకేతికత నా హిందీ ప్రసంగాన్ని తమిళంలో అనువదిస్తుంది. ఇది నాకు తొలి అనుభవం' అని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మరింత చేరువకావడానికి ఈ సాంకేతికత ఉపకరిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా కాశీ తమిళ సంగమం ఎక్స్‌ప్రెస్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఇది వారణాసి నుంచి కన్యాకుమారి మధ్య రాకపోకలు సాగిస్తుంది.



# క్వీన్స్‌లాండ్‌లో భారీ వరదలు

## విమానాశ్రయంలోకి వర్షం నీరు

**కాన్‌బెర్రా, డిసెంబరు 18:** ఆస్ట్రేలియాలోని ఉత్తర క్వీన్స్‌లాండ్‌లో జాస్పర్ తుఫాన్ కారణంగా రికార్డుస్థాయిలో వర్షాలు కురిశాయి. 1977లో నమోదైన భారీ వరదల రికార్డును ఇవి దాటేసి ఉంటాయని క్వీన్స్‌లాండ్ ప్రీమియర్ జాన్ మైల్స్ పేర్కొన్నారు. 24 గంటల వ్యవధిలో బ్లాక్ మౌంటైన్‌లో 625 మిల్లీమీటర్ల వర్షం పడినట్లు అక్కడి వాతావరణ శాఖ వెల్లడించింది. మరికొన్ని ప్రాంతాల్లో 300 మిల్లీమీటర్ల మేర వర్షం కురిసినట్లు తెలిపింది. తుఫాన్ మొదలైన నాటి నుంచి 20 చోట్ల మీటరుకుపైగా వర్షపాతం నమోదైనట్లు పేర్కొంది. డెయిన్‌ట్రీ నదీ పరీవాహక ప్రాంతంలో మొత్తం 820 మిల్లీమీటర్ల వర్షపాతం రికార్డైంది. ఇటీవల కాలంలో ఆస్ట్రేలియాలో ఒక ప్రదేశం ఈ స్థాయిలో వర్షపాతం చవిచూడడం ఇదే తొలిసారి అని అధికారులు భావిస్తున్నారు. ఫలితంగా నదులు, కాల్వలు కట్టలు తెంచుకొన్నాయి. కెయిర్న్స్ ఎయిర్‌పోర్టును మూసివేశారు. ఇక్కడ కొన్ని విమానాలు రెక్కల వరకు నీట మునిగాయి. కెయిర్న్స్ నగరంలో ఏకంగా 2 మీటర్ల వర్షపాతం నమోదైంది.

దీంతో అక్కడ భారీ వరదలు విరుచుకుపడ్డాయి. భారీ సంఖ్యలో ప్రజలు ఇళ్లను వీడి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. మరికొందరు అక్కడే చిక్కుకుపోయారు. వైద్యశాలలు కూడా నీట మునిగాయి. కెయిర్న్స్ నగరంలోకి మొసళ్లు కొట్టుకొచ్చాయి. ఇప్పటికే సహాయక బృందాలు రంగంలోకి దిగినట్లు అధికారులు వెల్లడించారు. నగరంలో దాదాపు 300 మందిని రక్షించారు. పోర్ట్ డగ్లస్‌కు ఉత్తరాన ఉన్న పుజాల్‌పుజాల్ నగరం పూర్తిగా నీటిలో చిక్కుకుపోయింది. దీనికి బాహ్యప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ఈ వరదలకు ఎంత లేదన్నా బిలియన్ డాలర్ల వరకు నష్టం వాటిల్లినట్లు భావిస్తున్నారు.

# బైడెన్ కాన్వాయ్‌ని ఢీకొన్న కారు

**విల్మింగ్టన్, డిసెంబరు 18:** అగ్రరాజ్యం అమెరికాలో భద్రతా వైఫల్య ఘటన కలకలం రేపింది. అధ్యక్షుడు జో బైడెన్ కాన్వాయ్‌లోని వాహనాన్ని ఓ ప్రైవేట్ కారు ఢీకొంది. శ్వేతసౌధం తెలిపిన వివరాల ప్రకారం, అధ్యక్షుడు జో బైడెన్, ఆయన సతీమణి జిల్ ఆదివారం రాత్రి డెలావర్‌లోని తమ పార్టీ ప్రచార కార్యాలయానికి వెళ్లారు. అక్కడ డిన్నర్ ముగించుకుని బైడెన్ దంపతులు ఆఫీసు బయట ఉన్న కాన్వాయ్ వద్దకు వస్తుండగా, ఓ కారు వేగంగా దూసుకొచ్చి యుఎస్ సీక్రెట్ సర్వీస్ వాహనాన్ని ఢీకొంది. అనంతరం మరో వాహనంపైకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించింది. ఆ సమయంలో జిల్ బైడెన్ అధ్యక్ష వాహనంలో కూర్చుని ఉండగా, జో బైడెన్ వాహనానికి సమీపంలోనే ఉన్నారు. బైడెన్‌కు కేవలం 130 అడుగుల దూరంలో ఈ ఘటన జరిగింది. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది బైడెన్‌ను వేగంగా అధ్యక్ష వాహనంలోకి తీసుకెళ్లారు. మరోవైపు ఘటనకు పాల్పడిన వాహనాన్ని సీక్రెట్ సర్వీస్ సిబ్బంది చుట్టుముట్టి సదరు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఘటన నేపథ్యంలో బైడెన్ దంపతులను వెంటనే వైట్‌హౌస్‌కు తరలించినట్లు అధికారులు వెల్లడించారు. అధ్యక్షుడు, ప్రథమ మహిళ సురక్షితంగా ఉన్నట్లు తెలిపారు.

# న్యూఇయర్ వేడుకల్లో భారీగా డ్రగ్స్?

## రాచకొండ పోలీసులకు పట్టుబడ్డ రాజస్థాన్ స్మగ్లర్లు


రాజస్థాన్ స్మగ్లర్ల నుంచి స్వాధీనం చేసుకున్న డ్రగ్స్‌ను మీడియాకు చూపుతున్న రాచకొండ కొత్వాల్ సుధీర్ బాబు

**హైదరాబాద్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:** నూతన సంవత్సర వేడుకల్లో డ్రగ్స్ సరఫరా చేసేందుకు రాజస్తాన్‌కు చెందిన ఇద్దరు స్మగ్లర్లు ఓపియంతో పాటు పాపి స్ట్రాను రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు తీసుకురాగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న రాచకొండ పోలీసులు ఇద్దరు నేరగాళ్లను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 58 లక్షల రూపాయల విలువైన మూడున్నర కిలోల ఓపియం, 45 గ్రాముల పాపిస్ట్రాతో పాటు రెండు లక్షల 85 వేల రూపాయల నగదు ఒక ద్విచక్ర వాహనం, రెండు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను రాచకొండ కొత్వాల్ గొట్టె సుధీర్ బాబు సోమవారం మీడియాకు వెల్లడించారు. రాజస్తాన్‌లోని జోద్‌పూర్‌కు చెందిన శశిపాల్ బిష్ణోయ్(31) కొంతకాలంగా శివార్లలోని కొంపల్లిలో వుంటూ చిన్నపాటి పనులు చేస్తున్నాడు. ఇతను గతంలో నేరెడ్‌మెట్‌లో ఓపియం స్మగ్లింగ్ కేసులో అరెస్టయ్యాడు. ఒకసారి జైలుకు వెళ్లినప్పటికీ ఇతను తన తీరును మార్చుకోకుండా మళ్లీ డ్రగ్స్ దందాను సాగించాలని భావించాడు. ఇందుకోసం ఏఎస్ రావు నగర్‌లో వుంటున్న రాజస్థాన్ వాసి మదన్‌లాల్ బిష్ణోయ్ (36)తో మంతనాలు జరిపాడు. నూతన సంవత్సరం దగ్గర పడుతుండడంతో జంట నగరాలలో డ్రగ్స్‌కు మంచి డిమాండ్ వున్న విషయాన్ని శశిపాల్ బిష్ణోయ్ తెలుసుకుని రాజస్తాన్‌లోని జోద్‌పూర్‌లో తనకు తెలిసిన డ్రగ్స్ స్మగ్లర్ల నుంచి తక్కువ ధరకు మూడున్నర కిలోల ఓపియంతో పాటు 45 గ్రాముల పాపిస్ట్రాను కొనుగోలు చేశాడు. ఈ మాదకద్రవ్యాలను రాజస్తాన్ నుంచి బస్సులో హైదరాబాద్‌కు తరలించాడు, ట్రావెల్ బ్యాగ్‌లో దీనిని దాచి వుంచి నగరానికి తరలించిన తరువాత తన మిత్రుడు మదన్‌లాల్ బిష్ణోయ్‌తో కలిసి ఈ సరుకును తమకు నమ్మకంగా వుండే వారికి అధిక ధరకు అమ్మేందుకు యత్నించాడు.

దీనిపై పక్కా సమాచారం అందుకున్న మల్కాజిగిరి ఎస్ఓటి పోలీసులు సోమవారం ఉదయం ఏఎస్‌రావు నగర్ వద్ద ఒక ద్విచక్ర వాహనంపై వెళుతున్న శశిపాల్ బిష్ణోయ్, మదన్‌లాల్ బిష్ణోయ్‌లను అదుపులోకి తీసుకుని, వారి వద్ద వున్న ట్రావెల్ బ్యాగ్‌ను తనిఖీ చేయగా అందులో మూడున్నర కిలోల ఓపియం, 45 గ్రాముల పాపిస్ట్రాతో పాటు రెండు లక్షల 85 వేల రూపాయల నగదు లభ్యమయ్యింది. పట్టుబడ్డ ఓపియం, పాపిస్ట్రా నూతన సంవత్సర వేడుకల్లో అమ్మేందుకు వీరు తెచ్చినట్లు తేలింది.

పట్టుబడ్డ నిందితులవద్ద రెండు సెల్‌ఫోన్లు వుండగా వాటిని జప్తు చేశారు. నిందితులను తదుపరి విచారణ నిమిత్తం నేరెడ్‌మెట్ పోలీసులకు అప్పగించారు. కాగా రాజస్థాన్ స్మగ్లర్లను అరెస్టు చేసి భారీగా ఓపియం సహా పాపిస్ట్రాను పట్టుకున్న మల్కాజిగిరి ఎస్ఓటి పోలీసులను కమిషనర్ సుధీర్‌బాబు అభినందించారు. ఈ సమావేశంలో మల్కాజిగిరి ఎస్ఓటి డిసిపి సుధీర్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# తమిళనాడులో భారీ వర్షాలు

## జనజీవనం అస్తవ్యస్తం

**చెన్నై, డిసెంబరు 18:** తమిళనాడును భారీ వర్షాలు ముంచెత్తాయి. ఫలితంగా ప్రధాన రహదారులన్నీ జలమయంగా మారాయి. దాంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ఈ వానలతో దక్షిణ తమిళనాడుకుచెందిన తిరునెల్వేలి, తూత్తుకుడి, తెన్కాసి, కన్యాకుమారి జిల్లాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఆయా జిల్లాలో సోమవారం విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల కార్యకలాపాలు నిలిచిపోయాయి. విమానాలు, రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వర్షాల కారణంగా పాపనాశం, పెరుంజని, పెచుపారై డ్యాముల నుంచి నీటిని వదలడంతో తిరునెల్వేలి, తూత్తుకుడి, తెన్కాసి జిల్లాలోని పలు ప్రాంతాల్లో భారీగా వరదచేరింది. లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లు నీట మునిగాయి. సోమవారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. అవసరమైతే ప్రభావిత ప్రాంతాల నుంచి ప్రజలను తరలించడానికి సిద్ధంగా ఉండాలని ఆయా జిల్లాల కలెక్టర్లను స్టాలిన్ ఆదేశించారు. ప్రస్తుతం భారీస్థాయిలో ఎన్డీఆర్ఎఫ్, పోలీసు బలగాలను మోహరించారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దని హెచ్చరించారు.

ఈనెల ప్రారంభంలో మిగ్‌జాం తుపాను ప్రభావంతో తమిళనాడు ఉక్కిరిబిక్కిరైంది. దాని నుంచి కోలుకుంటున్న సమయంలో మళ్లీ భారీ వర్షాలు తమిళనాడును అతలాకుతలం చేస్తున్నాయి. తూత్తుకుడిలో విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కొన్ని విమానాలను దారి మళ్లించారు. మరికొన్ని సర్వీసులను రద్దు చేశారు. వందేభారత్ సహా 17 రైళ్లు రద్దయ్యాయి.

# జ్ఞానవాపి కేసులో కీలక మలుపు

## వారణాసి కోర్టుకు సీల్డ్ కవర్‌లో నివేదిక సమర్పించిన ఎఎస్‌ఐ

**వారణాసి, డిసెంబర్ 18:** జ్ఞానవాపి మసీదుపై శాస్త్రీయ సర్వే నివేదికను భారత పురావస్తు శాఖ సోమవారం వారణాసిజిల్లా కోర్టుకు సమర్పించింది. సీల్డ్ కవర్‌లో ఈ నివేదికను ఆర్కియాలజికల్ సర్వే స్టాండింగ్ కౌన్సిల్ అమిత్ శ్రీవాత్సవ అందజేశారు. వారణాసి జ్ఞానవాపి మసీదు కాంప్లెక్స్ సర్వే నివేదికను సమర్పించేందుకు కోర్టు గత వారంలో ఎఎస్ఐకి వారం రోజులపాటు గడువు పొడిగించింది. కోర్టుకు సోమవారం నాడు సర్వే నివేదికను అందజేసినట్లు హిందూ వర్గం తరఫు న్యాయవాది మదన్ మోహన్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. సుప్రసిద్ధ కాశీవిశ్వనాథ్ ఆలయానికి ఆనుకుని ఉన్న జానవాపి మసీదును 17వ శతాబ్దంలో నిర్మించడానికి ముందు అక్కడ హిందూ ఆలయం ఉండేదా లేదా అనే విషయాన్ని నిర్ధారించేందుకు ఎఎస్ఐ ఈ శాస్త్రీయ సర్వేను నిర్వహించింది. శాస్త్రీయ సర్వేకు వారణాసి జిల్లా కోర్టు అనుమతించడం, జిల్లా కోర్టు తీర్పును అలహాబాద్ హైకోర్టు సమర్థించడంతో, హైకోర్టు తీర్పును జ్ఞానవాపి కమిటీ సుప్రీంకోర్టులో సవాలు చేసింది. సుప్రీంకోర్టు సైతం హైకోర్టు ఆదేశాలపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. దీంతో శాస్త్రీయ సర్వే ప్రారంభానికి ఆటంకాలు తొలగిపోయాయి.

# మరో వందే భారత్ రైలు

# ప్రారంభించిన ప్రధాని మోడీ



**వారణాసి, డిసెంబర్ 18:** ప్రధాని నరేంద్ర మోడీ మరో వందే భారత్ రైలును పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ రైలు వారణాసి -ఢిల్లీ మధ్య సర్వీసులందించనుంది.ప్రధాని నరేంద్ర మోడీ ఉత్తరప్రదేశ్ పర్యటన కొనసాగుతోంది. నియోజకవర్గం వారణాసిలో సోమవారం ఆయన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారణాసి నుంచి ఢిల్లీకి మరో కొత్త వందేభారత్ రైలును ప్రధాని ప్రారంభించారు. అధునాతన చేర్లతో తీర్చిదిద్దిన ఈ రైలుకు పచ్చజెండా ఊపారు. అలాగే, పలు గూడ్స్ రైళ్లను సైతం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్తర్ ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్యతో పాటు పలువురు పాల్గొన్నారు. వారణాసి-ఢిల్లీ మార్గంలో ఇప్పటికే ఒక వందేభారత్ రైలు నడుస్తుండగా.. ఇది రెండోది. ఈ రైలులో వైఫై సేవలతోపాటు టాయిలెట్లు, డిఫ్యూజ్డ్ ఎల్ఇడి లైటింగ్, ప్రతి సీటువద్ద ఛార్జింగ్ పాయింట్లు, టచ్ బెస్డ్ రీడింగ్ లైట్లు వంటి అధునాతన సౌకర్యాలు ఈ రైలులో ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం సర్వీసులందిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటి వరకు 34 రైళ్లు ఉండగా.. తాజాగా ప్రారంభించిన రైలుతో మొత్తం వందే ఎక్స్‌ప్రెస్‌ల సంఖ్య 35కి చేరింది.

ఈ రైలు మంగళవారం మినహా ఆరు రోజుల్లో 6 గంటలకు వారణాసిలో బయల్దేరి రాత్రి 11.05 గంటలకు తిరిగి వారణాసి చేరుకుంటుంది. అలాగే, దేశంలో తొలిసారి 2019 ఫిబ్రవరిలో మొదలైన వందే భారత్ రైలు గురువారం మినహా ఢిల్లీలో ప్రతిరోజు ఉదయం 6గంటలకు బయల్దేరి మధ్యాహ్నం 2గం.లకు వారణాసి చేరుకుంటుంది. తర్వాత మధ్యాహ్నం3గం.కు బయల్దేరి రాత్రి 11 గంటలకు తిరిగి చేరుకుంది.



# అర్ధరాత్రి ఒంటి గంట వరకూ న్యూ ఇయర్ వేడుకలకు అనుమతి

**కర్ణాటక, డిసెంబరు 18:** కొత్త యేడాది అంటే ఐటి సిటీలో ఉత్సవ వాతావరణం నెలకొంటుంది. డిసెంబరు ఆఖరి రోజు సాయంత్రం నుంచి జనవరి 1వ తేదీ తెల్లవారే వరకూ రోడ్లు, కూడళ్లలో నగరవాసులు మజాచేస్తారు. ఈనేపథ్యంలో రాబోయే నూతన సంవత్సర సంబురాలపై బిబిఎంపి, పోలీస్ శాఖ మార్గదర్శకాలను విడుదల చేశాయి.

31వ తేదీ అర్ధరాత్రి ఒంటిగంటలోగా న్యూ ఇయర్ వేడుకలను ముగించాలి. బెంగళూరు ఎంజీ రోడ్డు, బ్రిగేడ్ రోడ్డు, ఇందిరా నగర్‌లో న్యూ ఇయర్ సంబురాలకు అనుమతి ఉంది. ఆ రోజు రాత్రి 10 గంటల అనంతరం 31వ తేదీ రాత్రి నగరంలోని ప్రముఖ ఫ్లై ఓవర్లు బంద్. ఎంజీ రోడ్డు, బ్రిగేడ్ రోడ్డులో 200కుపైగా సిసిటివి అమర్చడంతో ఎలంటి అసాంఘిక ఘటనలు జరగకుండా నియంత్రణ. రాత్రి 8 గంటల నుంచి ఈ రోడ్లలో వాహన సంచారం నిషేధం. సంబురాలకు వచ్చే వారికి ప్రత్యేక పార్కింగ్ వ్యవస్థ. మహిళల భద్రత కోసం భారీగా మహిళా పోలీసుల మోహరింపు. అర్ధరాత్రి ఒంటిగంట తర్వాత బార్, పబ్‌లను మూసివేయాలి. సామూహిక న్యూ ఇయర్ విందు వినోదాలకు అనుమతి తప్పనిసరి. లౌడ్ స్పీకర్లు, టపాసులు కాల్చడంపై ఆంక్షలు. రాత్రి ఒంటి గంట వరకు మెట్రో రైలు, సిటీ బస్సులు తిరుగుతాయి.

# క్రిస్మస్ వేడుకల్లో కాల్పులు

## 16 మంది మృతి

**మెక్సికో, డిసెంబరు 18:** క్రిస్మస్ ముందస్తు వేడుకల్లో చోటు చేసుకున్న కాల్పుల ఘటనలో 16 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. మెక్సికోలోని గ్వానాజువాటో రాష్ట్రంలోని సాల్వటియెర్రా నగరంలో ఈ ఘటన చోటు చేసుకుంది. మెక్సికో పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఆదివారం రాత్రి సాల్వటియెర్రా నగరంలో ఓ ప్రాంతంలో క్రిస్మస్ ముందస్తు వేడుకలు నిర్వహించారు.

వేడుకలు ముగిసిన తర్వాత అక్కణ్నుంచి వెళ్లిపోతున్న వారిపై ఆరుగురు వ్యక్తులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 16 మంది మృతి చెందగా, 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. మరణించిన వారిలో ఎక్కువమంది యువతీయువకులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కాల్పులు జరిపిన వ్యక్తులను నిర్వాహకులు వేడుకకు ఆహ్వానించలేదని, వారి గుర్తింపును ప్రశ్నించడంతో కాల్పులు జరిపినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# హిందువులు హలాల్ మాంసం తినొద్దు

## కేంద్రమంత్రి గిరిరాజ్‌సింగ్ సంచలన వ్యాఖ్యలు



**పాట్నా, డిసెంబరు 18:** హిందువులు హలాల్ మాంసం తినడం మానేయాలని కేంద్రమంత్రి గిరిరాజ్‌సింగ్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం దేశ వ్యాప్తంగా తీవ్ర సంచలనంగా మారాయి. బిహార్‌లోని తన సొంత పార్లమెంటు నియోజకవర్గమైన బెగుసరాయ్‌లో పర్యటించిన గిరిరాజ్‌సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ముస్లింల ఆహారపు అలవాట్లపైనా కేంద్రమంత్రి స్పందించారు. తాను ముస్లింలను గౌరవిస్తానని స్పష్టం చేశారు. ముస్లింలు.. వారి మతాచారాల ప్రకారం హలాల్ చేసిన మాంసాన్ని మాత్రమే తింటారని పేర్కొన్నారు. అలాంటి వారిని తాను అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. సనాతన ధర్మంలో ఎప్పటి నుంచో జంతుబలి ఉందని గిరిరాజ్‌సింగ్ వెల్లడించారు. మత ఆచారం ప్రకారం హలాల్ చేసిన మాంసాన్ని తినే ముస్లింలను తాను గౌరవిస్తానని చెప్పారు. ఈ క్రమంలోనే హిందువులు వెంటనే హలాల్ మాంసాన్ని తినడం ఆపేయాలని హితవు పలికారు. హిందువులు జట్కా మాంసాన్ని మాత్రమే తినాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రి గిరిరాజ్‌సింగ్ కోరారు.

ఒక్క వేటుతో జంతువును చంపేసి దాని నుంచి వచ్చిన మాంసాన్ని జట్కా మాంసం అన్నారు. హిందువులు తమ ఆహార ఆచారాలకు కట్టుబడి ఉండాలని కేంద్రమంత్రి సూచించారు. ఈ సందర్భంగా హలాల్ మాంసాన్ని తినం అని ప్రతిజ్ఞ చేయాలని తన మద్దతుదారులను గిరిరాజ్ సింగ్ కోరారు. హిందువులు హలాల్ మాంసాన్ని తిని తమను తాము భ్రష్టు పట్టించుకోకూడదంటూ కేంద్రమంత్రి హితవు పలికారు. ఎల్లప్పుడు జట్కా మాంసం తినేందుకు కట్టుబడి ఉండాలని సూచించారు. ఈ క్రమంలోనే కేవలం జట్కా మాంసాన్ని అమ్మేందుకు రిటైల్ ఔట్‌లెట్‌లను ఏర్పాటు చేసే కొత్త వ్యాపార మార్గాల వైపు మళ్లాలని వ్యాపారులకు కేంద్ర మంత్రి సూచించారు. ఈ విషయంపై కొన్ని వారాల క్రితమే బిహార్ సిఎం నితీష్‌కుమార్‌కు కూడా గిరిరాజ్ సింగ్ లేఖ రాశారు. ఉత్తరప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ సర్కార్ లాగా హలాల్ అని లేబుల్ చేసిన ఆహార ఉత్పత్తుల అమ్మకాలపై నిషేధం విధించాలని కేంద్రమంత్రి విజ్ఞప్తి చేశారు. హిందువులు ఖాళీ సమయాల్లో సాయంత్రం పూట దేవాలయాన్ని సందర్శించాలని స్థానికులకు సూచించారు.

ఇక పార్లమెంట్‌లో భద్రతా వైఫలం కుట్ర వెనుక ఉన్నదెవరో త్వరలో బయటపడుతుందని గిరిరాజ్ సింగ్ తెలిపారు. పార్లమెంట్‌లో జరిగిన దాడి.. రైతుల ఉద్యమం లాంటిదేనని పేర్కొన్నారు. ఇందులోకూడా టూల్‌కిట్ గ్యాంగ్ హస్తం ఉందని తీవ్ర ఆరోపణలు చేశారు. పార్లమెంట్‌లో దాడి ఘటనపై విచారణ జరుగుతోందని.. ఘటనకు కారణమైన వాళ్లు ఎవరో త్వరలో తేలుతుందని పేర్కొన్నారు.

రైతుల ఉద్యమ సమయంలో టూల్‌కిట్ గ్యాంగ్ ఎలా బయటపడిందో అలాగే పార్లమెంట్ ఘటన వెనుక ఉన్నదెవరో త్వరలో తెలుస్తుందని కేంద్ర మంత్రి గిరిరాజ్‌సింగ్ స్పష్టం చేశారు.

# ఢిల్లీ సిఎంకు మరోసారి ఇడి నోటీసులు!



**న్యూఢిల్లీ, డిసెంబర్ 18:** ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో విచారణ కోసం ఈ నెల 21న తమ ముందు హాజరుకావాలని ఇడి తన నోటీసులలో పేర్కొన్నది.

కాగా, ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఇప్పటికే ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, ఆప్ రాజ్యసభ సభ్యుడు సంజయ్‌సింగ్ ఈ కేసులో అరెస్టయ్యారు. సిఎం కేజ్రీవాల్‌ను ఇప్పటికే ఈ కేసులో ఒకసారి విచారించగా ఇప్పుడు మరోసారి నోటీసులు పంపింది.



హుండీ లెక్కింపులు పర్యవేక్షిస్తున్న ఇఓ

# వైభవంగా శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామివార్ల కల్యాణోత్సవం

## హుండీ లెక్కింపుల ద్వారా రు.4కోట్లు ఆదాయం

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 18, ప్రభాతవార్త :** దుర్గమ్మ ఆలయంలో భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను సోమవారం నాడు లెక్కించగా రు.4కోట్ల 24 లక్షల 12 వేల 325లు లభించినట్లు ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. బంగారం 670 గ్రాములు, వెండి 8కెజిల 150 గ్రాములు హుండీల ద్వారా భక్తులు సమర్పించుకున్నారన్నారు. మొత్తం 27 రోజుల్లో భక్తులు సమర్పించిన కానుకలు



దాతలకు దుర్గమ్మ మొమోంటో అందజేస్తున్న దృశ్యం

లెక్కించామన్నారు. ఇక విదేశీ కరెన్సీలో 865 యుఎస్ఏ డాలర్లు, 75 ఇంగ్లాండ్ పౌండ్లు, 20 కెనడా డాలర్లు, 95 ఆస్ట్రేలియా డాలర్లు, 10 ఐర్లాండ్ పౌండ్లు, 5 యురోలు, 68 సింగపూర్ డాలర్లు, 10 ఇరాన్ రియాల్స్, 17 మలేషియా రింగెట్లు, 102 క్వతార్ రియాల్స్, 445 యుఎఇ దిర్హమ్స్, 7 కువైట్ దీనార్లు భక్తులు కానుకలుగా దుర్గమ్మకు సమర్పించారన్నారు. ఇక ఆన్‌లైన్ ద్వారా రు.1,31,417ల విరాళాలు అందాయన్నారు.

**వైభవంగా సుబ్రహ్మణేశ్వరుని కళ్యాణోత్సవం:** దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ వల్లీ దేవ సేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివార్లకు సోమవారం వైభవంగా కళ్యాణోత్సవాన్ని ఆగమ పండితులు నిర్వహించారు. మార్గశిర శుద్ధ షష్టి సందర్భంగా నిర్వహించిన ఈ కళ్యాణోత్సవంలో ముందుగా శ్రీ స్వామి అమ్మవార్లను ముచ్చటగా ముస్తాబు చేసి వేదికపై వేంచేపు చేశారు. వేదమంత్రాల పఠనాలతో శ్రీ స్వామి వారి తరపున అమ్మవార్లకు మంగళసూత్రధారణ గావించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**దుర్గమ్మ సేవలో ఎండోమెంట్ కమిషనర్:** దుర్గమ్మను సోమవారం రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ దర్శించుకున్నారు. దుర్గమ్మ దర్శనం అనంతరం ఆయనకు ఇఓ కెఎస్ రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబులు దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందజేయగా వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**నిత్యాన్నదాన పథకానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి సోమవారం విజయవాడకు చెందిన డివిఎన్ పోత రాజురు.1,01,116ల విరాళాన్ని అందచేశారు. వారికి దుర్గమ్మదర్శనం ప్రత్యేకంగా కలిగించిన తరువాత ప్రసాదం, మెమంటో, శేషవ స్త్రాలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# 'యువగళం-నవశకం'ను చరిత్రాత్మకంగా నిలుపుదాం

**20న విజయనగరం జిల్లా పోలపల్లిలో భారీ ఏర్పాట్లు**

**హాజరుకానున్న చంద్రబాబు, పవన్, నందమూరి బాలకృష్ణ**

**19న వివిధ ప్రాంతాల నుంచి 5 ప్రత్యేక రైళ్లు**

**ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వెల్లడి**



**అమరావతి, డిసెంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర ముగిసిన సందర్భంగా బహిరంగ సభను చరిత్రలో నిలుపుదామని ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. ఒక్క అడుగుతో మొదలై యువత ఆకాంక్షలకు, ఆశయాలకు నిలువుటద్దంగా 'యువగళం' నిలిచిందన్నారు. 226 రోజులపాటు ప్రజలకు భరోసా కల్పిస్తూ 3,132 కిలోమీటర్లు విజయవంతంగా సాగిందన్నారు. ఈనెల 20న విజయనగరం జిల్లా పోలిపల్లిలో నిర్వహిస్తున్న యువగళం-నవశకం సభను చారిత్రాత్మకంగా నిలుపుదామన్నారు.. కార్యక్రమంలో తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్, హిందూపురం ఎమ్మెల్యేనందమూరి బాలకృష్ణ,పార్టీనాయకులు, కార్యర్తలు హాజరుకానున్నారని తెలిపారు.

**'యువగళం-నవశకం' సభకు ప్రత్యేక రైళ్లు:** రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించాలన్న లక్ష్యంతో నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ప్రజల మద్దతుతో విజయవంతమైందని అచ్చెన్నాయుడు వివరించారు.. ఈనెల 20న విజయనగరంజిల్లా పోలిపల్లిలో జరిగే సభకు హాజరయ్యేందుకు ప్రజలు,కార్యకర్తలు, అభిమానుల కోసం రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి 5 ప్రత్యేక రైళ్లను ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. ఈ రైళ్లు 19వ తేదీన ఆయా ప్రాంతాలనుంచి స్టార్ట్ అవుతాయని చెప్పారు. ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుని పెద్దఎత్తున సభకుహాజరై విజయవంతం చేయాలని కోరారు.

**రైళ్లు బయలుదేరు వివరాలు:** 1వ రైలు చిత్తూరు నుంచి ఉదయం 11 గంటలు బయలుదేరుతుందని, ఉదయం 11 గంటలకు శ్రీపాకలలో ఆగుతుందన్నారు. మధ్యాహ్నం 1.45కి రేణిగుంటలో ఆగుతుందన్నారు. 2వ రైలు తిరుపతి నుంచి మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరుతుందని తెలిపారు. మధ్యాహ్నం 3గంటలకు శ్రీకాళహస్తిలో ఆగుతుందని, అనంతరం సాయంత్రం 4 గంటలకు గూడూరులో ఆగుతుందన్నారు. 3వ రైలు రైల్వే కోడూరు నుంచి ఉదయం 7 గంటలకు బయలుదేరి రాజంపేటలో ఉదయం 7.30కి ఆగుతుందని, పొద్దుటూరులో ఉదయం 9.10కి చేరుకుంటుందన్నారు. జమ్మలమడుగులో ఉదయం 9.40కి ఆగుతుందన్నారు. 4వ రైలు ధర్మవరం నుంచి ఉదయం 7 గంటలకు బయలుదేరి అనంత పురంలో ఉదయం 7.45కి ఆగుతుందన్నారు. గుత్తిలోఉదయం 9.15కి ఆగుతుందన్నారు. 5వ రైలు నెల్లూరు నుంచి రాత్రి 8 గంటలకు బయల దేరి, కావలిలో రాత్రి 8.30కి ఆగి, ఒంగోలులో రాత్రి 9.30కి ఆగుతుందని అచ్చెన్నాయుడు వెల్లడించారు.

# అభిమానం పేరుతో పిచ్చిచేష్టలు సరికాదు

**ఆర్టీసి ఎండి సజ్జనార్**

**బస్సుల ధ్వంసం ఘటనలో కేసు నమోదు**

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** అభిమానం పేరుతో చేసే పిచ్చిచేష్టలు సమాజానికి శ్రేయస్కరం కాదని టిఎస్ఆర్టీసి ఎండి విసి సజ్జనార్ అన్నారు. ప్రజలను సురక్షితంగా, క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చే ఆర్టీసి బస్సులపై దాడి చేయడమంటే సమాజంపై దాడిచేసి నట్లేనని పేర్కొన్నారు. బిగ్‌బాస్ ఫినాలే పూర్తి అయిన తరువాత విజేతగా నిలిచిన పల్లవి ప్రశాంత్, రన్నరప్ అమర్ అభిమానుల మధ్య గొడవ జరిగింది. ఈ గొడవలో ఆర్టీసీ బస్సుల అద్దాలను ఫ్యాన్స్ ధ్వంసం చేశారు. తాజాగా ఈ ఘటనపై సజ్జనార్ స్పందించారు. అభిమానం పేరుతో ఫ్యాన్స్ చేసే గొడవలను టిఎస్ఆర్టీసి యాజమాన్యం ఏమాత్రం ఉపేక్షించదని స్పష్టం చేశారు. ఆర్టీసి బస్సులు ప్రజల ఆస్తి అనీ, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని స్పష్టం చేశారు. కాగా, ఫ్యాన్స్ దాడి ఘటనలో ఆరు ఆర్టీసి బస్సులు ధ్వంసం అయ్యాయి. ఈ ఘటనపై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఆర్టీసి అధికారులు ఫిర్యాదు చేశారు. బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఆరు బస్సులు, ఒక పోలీసు వాహనం, రెండు ప్రైవేట్ వాహనాలను అభిమానులు ధ్వంసం చేశారనీ, సిసిటివి, విడియో ఆధారాలతో పోలీసులు నిందితుడిని గుర్తించినట్లు సమాచారం.

# బిగ్‌బాస్ అభిమానుల దాడిలో ఆరు ఆర్టీసి బస్సులు ధ్వంసం

**రెండు పోలీస్ వాహనాలపై కూడా దాడి**

**కంటెస్టెంట్ల కార్లు ధ్వంసం.. పలు సెక్షన్ల కింద కేసులు నమోదు**





**హైదరాబాద్ (ఫిల్మ్ నగర్), డిసెంబరు 18, ప్రభాతవార్త:** శనివారం రాత్రి బిగ్ బాస్ ఫైనల్ ముగిసిన అనంతరం హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్ వెలుపల జనం అత్యుత్సాహం చూపించారు. స్టూడియో నుంచి బయటికొచ్చే కార్లపై దాడికి తెగబడ్డారు. ఆదివారం ఫైనల్స్ జరిగిన విషయం తెలిసిందే. ఈ ఫైనల్ నేపథ్యంలో బిగ్‌బాస్ 7 షూటింగ్ జరుగుతున్న అన్నపూర్ణ స్టూడియోకు అమర్, ప్రశాంత్ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అయితే పల్లవి ప్రశాంత్ బిగ్‌బాస్ సీజన్ 7 విజేత అని ప్రకటించగానే ప్రశాంత్ అభిమానులు సంబరాలు చేసుకున్నారు. ఈ సంబరాలలో విజేత రన్నర్ ఆఫ్ ఇరువురి అభిమానుల మధ్య అత్యుత్సాహంతో మొదలైన వాగ్వాదం పరస్పరదాడులకు దారితీసింది. ఒకరినొకరు తోసుకుంటూ పిడుగుద్దులు గుద్దుకున్నారు. తొలత రన్నరఫ్ అమర్‌దీప్ కారు అద్దాలను ధ్వంసం చేశారు. కాసేపటికి బయటికొచ్చిన ఈ సీజన్ కంటెస్టెంట్ అశ్విని శ్రీపాత, సీజన్ కంటెస్టెంట్ గీతురాయల్ వాహనాలపై దాడి చేశారు. స్టూడియో ముందు నుంచి అటుగా వెళుతున్న ఆరు ఆర్టీసి బస్సులపై దాడికి తెగించారు. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఇరు వర్గాలను చెదరగొట్టారు. ఈ ఘటనపై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో టిఎస్ఆర్టిసి అధికారులు ఫిర్యాదు చేశారు. బాధ్యులపై చట్టప్రకారం చర్య తీసుకోవాలని కోరారు. ఇక ఈ దాడులను సుమోటుగా స్వీకరించి జూబ్లీహిల్స్ పోలీసులు పల్లవి ప్రశాంత్‌తో పాటు అతని అభిమానులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. పోలీసులు ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కౌలు రైతులకు రైతుభరోపా పెట్టుబడి సాయానికి దరఖాస్తు చేసుకోండి

**విజయవాడ,డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** రైతుభరోసా అర్హులైన అభ్యర్థులంతా తక్షణం దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ కమీషనర్ చేవూరి హరికిరణ్ కోరారు. సోమవారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన 2019 నుండి ప్రతి సంవత్సరం మూడు విడతలలో వైయస్ఆర్ రైతు భరోసా పథకం లబ్ది 13,500/- అర్హులైన కుటుంబాలకు అందించడం జరుగుతుందని వివరించారు.. అదే విధంగా 2023-24 సంవత్సరంలో కూడా ఇప్పటికే రెండు విడతల లబ్ధి రైతులకుఅందించడం జరిగింది. మూడో విడత లబ్ధి జనవరి 2024లో అందించాల్సి ఉన్నది. అందుకు గాను అర్హులై ఉండి కూడా ఈ సంవత్సరం లో లబ్ధి పొందని కౌలు రైతుల/అటవీ భూమి సాగుదారులకొరకు 17.12.2023 నుండి నమోదు చేసుకొనుటకు రైతు భరోసా పోర్టల్‌లో అవకాశం కల్పించడం జరిగినది. కావున అట్టికౌలు రైతులు లేదా అటవీ భూమి సాగుదారులెవరైనా ఉన్నట్లైతే సంబంధిత రైతు భరోసా కేంద్రం లోని వ్యవసాయసహాయకులను సంప్రదించి మీ యొక్క వివరాలను నమోదు చేసుకోవలసిందిగా కోరుచున్నాము. కౌలు రైతులు వారి వివరాలు నమోదు చేసుకొనుటకు కౌలు ఒప్పంద పత్రమైన పంట సాగుదారు హక్కు పత్రం (సి సి ఆర్ సి)మరియు ఆధార్ నకలు, అటవీ భూమి సాగుదారులు సంబంధిత పట్టా మరియు ఆధార్ నకలుతో నమోదుచేసుకోవలసి ఉంటుంది. ఈ అవకాశం 30 డిసెంబరు 2023 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది కావున అర్హులైన రైతులందరూ సద్వినియోగ పరచుకోవలసిందిగా కోరారు.

# కష్టాలు వింటూ, కన్నీళ్లు తుడుస్తూ..

ముఖి సమావేశాలు, 12 ప్రత్యేక కార్యక్రమాలు, 8 రచ్చ బండ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల నుంచి రాతపూర్వకంగా 4,353 వినతిపత్రాలు అందాయి. లక్షలాది ప్రజలు నేరుగా లోకేష్ కలుసుకుని తమ కష్టాలను చెప్పుకున్నారు. లోకేష్‌ను కుటుంబ సభ్యుడిగా మాదిరిగా భావించి బాధలు చెప్పుకుంటూ నీరాజనాలు పట్టారు. 226 రోజులు సుదీర్ఘ పాదయాత్రలో కోటిన్నరమందిప్రజలు యువనేతతో కనెక్ట్ అయ్యారు. జనగళమే యువగళంగా సాగిన లోకేష్ పాదయాత్ర ప్రజాచైతన్యం సాధించడంలో అంచనాలకు మించి విజయవంతమైంది. చైతన్యానికి మారుపేరు విజయవాడ వంటి నగరంలో ప్రజలు స్వచ్ఛందంగా రోడ్లపైకి వచ్చి తెల్లవాఝామున 3.30 వరకు ఎదురుచూడటం యువనేత లోకేష్‌పై నెలకొన్న అభిమానం, నమ్మకానికి అద్దంపడుతోంది. యువగళం పాదయాత్ర చిత్తూరు జిల్లా దాటకముందే 108 అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3 ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి విజయదుందుభి మోగించడంతో అధికారపార్టీలో ప్రకంపనలు చెలరేగాయి. లోకేష్ పాదయాత్ర ప్రజాచైనత్యంలో సంపూర్ణంగా విజయం సాధించింది. లోకేష్ తాను పాదయాత్ర నిర్వహించే అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో బహిరంగసభలు నిర్వహించి మాటలతూటలతో ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించారు. ఇప్పటివరకు పాదయాత్ర సాగిన 97 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 70 చోట్ల బహిరంగ సభల్లో ప్రసంగించారు. రాష్ట్రంలో నాలుగేన్నరళ్ల సీఎంజగన్ పాలనా వైఫల్యాలు, దోపిడీ విధానాలు, ఎండగట్టడమేగాక, ప్రతి బహిరంగ సభలో ఆయనా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు చేస్తున్న అవినీతి ఆధారాలతో సహా బట్టబయలు చేస్తుండటంతో అధికారపార్టీ నేతలకు ముచ్చెమటలు పడుతున్నాయి. సమాధానం చెప్పలేని అధికారపార్టీ ఎమ్మెల్యేలు వ్యక్తిగత దూషణలతో ఎదురుదాడికి దిగారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోవచ్చాక ఆయా నియోజకవర్గాలో తాము ఏంచేస్తామని స్పష్టంగా చెబుతూ రాబోయే ఎన్నికలో టిడిపి అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరిన తీరు ప్రజలను ఆకట్టుకుంది. టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి, వైఎస్సార్సీ ప్రభుత్వం కొనసాగుతున్న విధ్వంసం , అవినీతి సెల్ఫీలతో వివరిస్తూ ప్రజల్ని చైతన్యపరిచారు. లోకేష్ సెల్ఫీ చాలెంజ్‌లు అధికారపార్టీని ఉక్కిరిబిక్కిరి చేశాయి. 226 రోజుల సుదీర్ఘ పాదయాత్రలో లోకేష్ తో 3.5 లక్షలమందికిపైగా అభిమాన్లు ఫోటోలు దిగారు. సెల్ఫీవిత్ లోకేష్ కార్యక్రమంతోపాటు దారిపొడవునా తనను కలిసేందుకు వచ్చిన ఏ ఒక్కరినీ నిరాశపర్చకుండా ఓపికగా ఫోటోలు దిగారు. పాదయాత్రలో తన దృష్టికి వచ్చిన క్లిష్టసమస్యలపై లోకేష్ వేగంగా స్పందించారు. వివిధ సమస్యలపై ప్రభుత్వానికి 600కు పైగా లేఖలు రాశారు. కమ్యూనిటీ పరంగా సమస్యలతోపాటు పెన్షన్లు, ఇళ్లు, విద్య, వైద్యపరమైన పలు వ్యక్తిగతమైన వినతిపత్రాలు కూడా యంత్రాంగానికి రిఫర్ చేసి లేఖలు రాశారు. పాదయాత్రలో కొనసాగుతున్న సమయంలో లోకేష్‌ను లక్షలాది ప్రజలు కలుసుకుని తమ సమస్యలను చెప్పుకున్నారు. మరికొందరు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో కన్నీళ్లు పెట్టుకున్న సమయంలో వారిని ఊరడించి నేనున్నానంటూ అండగా నిలచారు. సమస్య తీవ్రతనుబట్టి ప్రతి జిల్లాలోనూ లోకేష్ వ్యక్తిగత నిధులతో సాయం అందించారు. సంబంధిత బాధితుల వివరాలు తీసుకుని, వారికిసాయం అందించేవరకు సహాయ కుల ద్వారావాకబుచేస్తూఆపన్నులో ధైర్యంనింపారు.

**యువగళం సైనికులకు కృతజ్ఞతాభినందనలు - నారా లోకేష్ :** అధికార పార్టీ సైకోలు ఎన్నో కవ్వింపు చర్యలకు పాల్పడినా సంయమనతో లక్ష్యాన్ని చేరుకునేందుకు సహకరించారు, వారిద్దరికీ కృతజ్ఞతాభినందనలను టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. ఈ సుదీర్ఘమైన మజిలీలో యువగళం పవిత్రయజ్ఞాన్ని ముందుకు నడిపించడంలో యువగళం కమిటీల పాత్ర అనిర్వచనీయమన్నారు. యాత్ర కొనసాగుతున్న సమయంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రేయింబవళ్లు నా వెన్నంటే ఉంటూ సేవలందించారన్నారు. దాదాపు ఏడాదిపాటు కుటుంబాలకు దూరంగా ఉండి అందించిన సేవలు జీవితంలో మరువలేనన్నారు. రాబోయే రోజుల్లో టిడిపి సాధించబోయే అప్రతిహతమైన విజయాలకు మన యువగళం పునాది వేసిందని ఆయన పేర్కొన్నారు. మరో మూడు నెలల్లో చంద్రన్న నేతృత్వంలో ఏర్పాటుయ్యే ప్రజా ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. చారిత్రాత్మకమైన యువగళం క్రతువులో భాగస్వాములైన ప్రధాన సమన వ్యయకర్త కిలారీ రాజేష్, వివిధ కమిటీల సమన్వయకర్తలు, వివిధ కమిటీల సమన్వయకర్తలు, సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# కచ్చితమైన లెక్కలు ఇవ్వండి

**అధికారులు జవాబుదారీగా ఉండాలి**

**ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి**

**పాలేరు నియోజకవర్గ సమీక్ష సమావేశంలో మంత్రి పొంగులేటి**



**ఖమ్మం,డిసెంబరు 18, ప్రభాతవార్త :** అధికారులు ప్రజలకు జవాబు దారిగా ఉండాలని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ,హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పనులపై మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ప్రజలు ఆశించిన ఆశయాల మేరకు, వారి నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయబోమని అన్నారు. ప్రతీ అంశంలో రాష్ట్ర వ్యాప్తంగా శ్వేత పత్రం విడుదల చేస్తామన్నారు. అధికారులు తమ తమ శాఖలకు సంబంధించి ఖచ్చితమైన లెక్కలు ఇవ్వాలన్నారు. సమీక్షలో పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, రోడ్లు భవనాలు, డబుల్‌బెడ్ ఇళ్లు , వైద్యం, రిజిస్ట్రేషన్, ఎక్సైజ్ శాఖల పనులపై సమీక్ష చేశారు. మిషన్ భగీరథ ద్వారా క్షేత్ర స్థాయిలో ఎంత మంది ప్రజలు, ఎన్ని గృహాలకు తాగునీటి సరఫరా చేస్తున్నది నివేదిక సమర్పించాలన్నారు. విద్యుత్ ఎన్ని గంటలు ఇస్తున్నది తెలపాలన్నారు. జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలకు స్థల కేటాయింపు, ఫ్యాకల్టీ, పూర్తి స్థాయిలో కళాశాల నడిచేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలో పంచాయతీరాజ్‌కు సంబంధించి 2 సబ్ డివిజన్లు ఉన్నట్లు, 143 గ్రామ పంచాయతీలు ఉండగా, 95 గ్రామ పంచాయతీలకు స్వంత భవనాలు ఉండగా, 43 భవనాలు ఇజిఎస్ కింద మంజూరయి పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. మిగిలిన 5 గ్రామ పంచాయతీల భవనాల నిర్మాణానికి ఇజిఎస్ కింద ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. సీతారామ ప్రాజెక్టు కింద 2 ప్యాకేజీల పనులు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. అవసరం లేని చోట భూసేకరణలు చేసిన దగ్గర అవసరాలకు పనికివచ్చే భూములను చుట్టుపక్కల గ్రామాల నిరుపేదలకు పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్లు, భవనాల శాఖ ద్వారా నియోజకవర్గ పరిధిలో 5 కాలనీల్లో 97 గృహ నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నట్లు, 2 కాలనీల్లో సంక్రాంతి లోగా పూర్తయే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటికి కేటాయించిన డబల్ బెడ్ రూం ఇండ్లు, గ్రామ సభ ద్వారా, లాటరీ ద్వారా, ఏ ప్రాతిపదికన కేటాయించింది నివేదిక సమర్పించాలన్నారు. తహశీల్దార్లు ఇప్పటికి జారీచేసిన పొజిషన్ సర్టిఫికెట్లు, పాస్ బుక్‌లు పునఃపరిశీలించి తప్పులు జరిగితే సరిదిద్దాలన్నారు. అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని, రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. వైద్యానికి సంబంధించి పాలేరు నియోజకవర్గంలో ఎన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ఎంతమంది సిబ్బంది ఉన్నది, ఎంత మంది ఖాళీలు ఉన్నవి నివేదిక ఇవ్వాలన్నారు. ఇచ్చిన మాట ప్రకారం గ్రామాల్లో బెల్ట్ షాపులు లేకుండా చూడాలన్నారు. ఆర్థిక వ్యవస్థను అతికొద్ది రోజుల్లో గాడిలోకి తెస్తామని, వేతనాలు 1-5వ తేదీలోగా ఇచ్చేలా చర్యలు చేపడతామని అన్నారు. ప్రారంభమయి 50 శాతానికిపైగా పురోగతిలో ఉన్న పనులను పూర్తి చేయాలని, మంజూరయిన పనులు పునః సమీక్షించి, ప్రాధాన్యత ప్రకారంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

**పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో**

# బూత్ కమిటీలు, మండల కమిటీల ఏర్పాటు

**రాష్ట్రంలో పర్యటించనున్న నడ్డా, అమిత్ షా**

**బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి సునిల్ బన్సాల్**

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో పాత, కొత్త నేల కలయికతో బూత్ కమిటీలు, మండల కమిటీలను ఏర్పాటు పూర్తిచేసి పని విభజన చేయాలని బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ సునిల్ బన్సాల్ ఆదేశించారు. సోమవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సునిల్ బన్సాల్ ముఖ్యఅతిథి హాజరై పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన అంశాలపై కార్యకర్తలను దిశానిర్దేవనం చేశారు. ఈనెలాఖరులో పార్టీ జాతీయ అధ్యక్షులు జెపి నడ్డాగానీ, కేంద్రహోంమంత్రి అమిత్ షాగానీ పర్యటనకు రానున్నట్లు తెలిపారు. పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి పార్టీ సమాయత్తంపై హైదరాబాద్‌లోనే చర్చించనున్నా మన్నారు. అత్యధిక ఎంపి స్థానాల్లో గెలుపొందడమే లక్ష్యంగా, పార్టీ శ్రేణులకు జాతీయ నాయకత్వం దిశానిర్ధేశనం చేయనుంది.

# సింగరేణి ఎన్నికలపై కౌంటర్ దాఖలు చేయండి

**ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు**

**విచారణ 21కి వాయిదా**

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలను వాయిదా కోరటంపై కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 21 కి వాయిదా వేసింది. ఈ నెల 27 న ఎన్నికలు జరపాలని నోటిఫికేషన్ జారీ అయిన విషయం తెలిసిందే. కొత్త ప్రభుత్వం ఏర్పడినందున పోలింగ్ సిబ్బంది, కేంద్రాల ఏర్పాటుకు కొంత సమయం అవసరమని, అందుకే ఎన్నికలు మార్చి నెలలో నిర్వహించేందుకు అనుమతించాలని అభ్యర్థిస్తూ తెలంగాణ ఇందన శాఖ కార్యదర్శి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సోమవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా గతంలో జరిగిన విచారణ సందర్భంగా శాసనసభ ఎన్నికలతో సంబంధం లేకుండా ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయాన్ని కోర్టు ప్రశ్నించింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ తదుపరి విచారణను కోర్టు వాయిదా వేసింది.

వాస్తవంగా 2017లోనే గుర్తింపు సంఘం ఎన్నికలు జరగాల్సి ఉంది. పలు కారణాలతో వాయిదా పడుతూ వస్తున్నాయి. అక్టోబర్‌లోనే ఎన్నికలు జరగాల్సి ఉండగా శాసనసభ ఎన్నికలు ఉన్నందున ఈ నెల 27కి వాయిదా పడ్డాయి. ఈసారి ఎన్నికలు వాయిదా వేయాలని కోరుతూ సర్కారే కోర్టును ఆశ్రయించింది. కాగా, ఇప్పటికే ఎన్నికల ప్రచారాన్ని కార్మిక సంఘాలు హోరెత్తిస్తున్నాయి. కోర్టు తీర్పు ఎలా ఉంటుంది....ఈ నెల 27న ఎన్నికలు జరపాలని ఆదేశిస్తుందా? లేదా అనే విషయం సింగరేణి పరిధిలో ఉత్కంఠను రేకెత్తిస్తోంది.

# ప్రిన్సిపల్ సెక్రటరీగా పదోన్నతి పొందిన శ్రీదేవసేన

**పదోన్నతితో పాఠశాల విద్యలో కమిషనర్‌గా కొనసాగింపు**

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్య డైరక్టర్‌గా కొనసాగుతున్న 2008 బ్యాచ్‌కి చెందిన ఐఎఎస్ అధికారిణి శ్రీదేవసేనకి పదోన్నతి లభించింది. ఐఎఎస్‌గా 15 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసుకున్న నేపథ్యంలో లెవల్ 14 పే మాట్రిక్స్‌గా పదోన్నతి పొందారు. దీంతో ఇప్పటి వరకు పాఠశాల విద్య డైరక్టర్‌గా కొనసాగిన శ్రీదేవసేన ఇకపై పదోన్నతి పొందిన అనంతరం పాఠశాల విద్య కమిషనర్‌గా కొనసాగనున్నారు. శ్రీదేవసేనకి పదోన్నతి పొందిన అనంతరం బదలీ కాకుండా ప్రస్తుతం కొనసాగుతున్న పోస్టులోనే పాఠశాల విద్య డైరక్టర్ నుంచి పాఠశాల విద్య కమిషనర్‌గా కొనసాగుతారని సోమవారం ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులో పేర్కొంది.

# అసెంబ్లీ సమావేశాల తర్వాతే టిఎస్ కేబినెట్ విస్తరణ?

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి పది రోజులు పూర్తి కావడంతో రెండో విడత మంత్రివర్గ విస్తరణపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ సాగుతోంది. రాష్ట్ర కేబినెట్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు 17 మంది మంత్రులు ఉండాలి. అయితే, కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డితో పాటు 11 మంది మాత్రమే మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో మరో ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. అసెంబ్లీ సమావేశాల తర్వాత మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశం ఉంది. ఈ మేరకు మంగళవారం ఢిల్లీలో అధిష్ఠానంతో సీఎం రేవంత్ చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది. మంత్రి పదవులు కోసం పోటీ పడుతున్న వారి జాబితా పెద్దగానే ఉన్నప్పటికీ సామాజిక వర్గాలు, సీనియార్టీ, ఏళ్ల తరబడి పార్టీని నమ్ముకుని వారికి మంత్రి పదవులు దక్కే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

# హాస్టళ్లలో సౌకర్యాలపై నిపుణుల కమిటీ

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని హాస్టళ్లు, ఆశ్రమ పాఠశాలల్లో వసతులు, విద్యాబోధన ఇతర అంశాలపై అధ్యయనానికి నిపుణుల కమిటీ వేయాలని హైకోర్టు నిర్ణయించింది. తదుపరి విచారణ సందర్భంగా ఈ మేరకు ఆదేశాలు జారీ చేయనున్నట్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే తెలిపారు. పాఠశాలల్లో వసతులు, బోధనా సిబ్బంది లేమిపై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యం(పిల్)ను సిజె నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం సోమవారం విచారించింది. పిటిషనర్ల తరపున న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. నేషనల్ కమిషన్ ఫర్ ది ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ యాక్ట్, 2019ను అమలు చేయడం లేదని, వందలాది పాఠశాలల్లో సౌకర్యాల కరవయ్యాయని, కొన్ని పాఠశాలల్లో విద్యార్థినుల పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని నివేదించారు. ఇదే పరిస్థితి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో కూడా ఉందని విన్నవించారు. వాదనలు విన్న ధర్మాసనం వచ్చే విచారణ సందర్భంగా నిపుణుల కమిటీని వేస్తామని, కమిటీ నివేదిక ఆధారంగా తగు ఆదేశాలను జారీ చేస్తామని సిజె చెప్పారు. తదుపరి విచారణను రెండు వారాలు వాయిదా వేశారు.

# ఉచితంగా ఇంటి స్థలాలంటూ నిరుపేదలకు ఆశలు!



మీడియాతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

### ఒక్కొక్కరి వద్ద రూ.200 తీసుకొని హద్దులతో 120 గజాల భూమి అప్పగింత

### జగిత్యాలకు భారీగా తరలివచ్చిన మహిళలు.. ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా

### ఏడుగురు సిపిఎం నాయకులపై కేసు నమోదు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ఉచితంగా ఇంటి స్థలాలు ఇస్తున్నామని తెలుపడంతో అనేకమంది మహిళలు తరలివచ్చి ధరఖాస్తు చేసుకుంటు న్నారు. జగిత్యాల జిల్లా రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామ శివారులో 220 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. కాగా గత మూడు నెలల నుండి సిపిఎం నాయకులు ఈ ప్రభుత్వ భూమిలో నిరుపేదలకు ఉచితంగా 120 గజాల ప్లాటు ఇస్తున్నామని తెలప డంతో జగిత్యాల జిల్లాలోని అనేక ప్రాంతాల నుండి అనేకమంది విషయం తెలియడంతో సోమవారం జగిత్యాల జిల్లా నుండి కాక సిరిసిల్ల, వరంగల్, కరీంనగర్, సిద్దిపేట, పెద్దపల్లి తదితర జిల్లాల నుండి మహిళలు సుమారు 5000 మంది వరకు జగిత్యాల చేరుకున్నారు. మొదట కలెక్టర్ కార్యాలయం అక్కడ పోలీస్ బందోబస్తు ఎక్కువగా ఉండడం చేత కలెక్టర్‌ను కలవలేకపోయారు. అక్కడ నుండి ఆర్డీవో కార్యాలయం చేరుకొని ధర్నా నిర్వహించారు. అనంతరం ఒక్కొక్కరి వద్ద నుండి ధరఖాస్తులు మహిళలు తరలిరాగా వారి వద్ద నుండి రూ.200 తీసుకుంటూ 120 గజాల ఇంటి స్థలానికి హద్దులపెట్టి వారి పేర్లు నమోదు చేసుకుంటు న్నారు. ఇట్టి తీసుకొని ఆర్డీవో కార్యాలయంలో అందజేశారు. పట్టించుకోని రెవెన్యూ అధికారులు, గత మూడు నెలల నుండి ప్రభుత్వ భూమిలో ఇంటి స్థలాలు ఇస్తున్నట్లు సిపిఎం నాయకులు ప్రచారం చేయడంతో అనేకమంది తరలివస్తూ రూ.200 వారి వద్ద తీసుకొని 120 గజాల భూమి హద్దులు పెట్టి వారి పేరు నమోదు చేసుకుని వారికి అప్పగించడంతో ఆ స్థలంలో గుడిసెలు నిర్మించు కున్నారు. ప్రభుత్వం భూమి కేటాయింపుపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఈరోజు 5000 పైన మహిళలు జగిత్యాలకు వచ్చి ధర్నాలు చేయడం ఎంత వరకు సమంజసం అని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**సిపిఎం ఆధ్వర్యంలో మహిళల ర్యాలీ, ధర్నా**

ఇల్లులేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో పిలుపునివ్వగా వివిధ ప్రాంతాల నుంచి మహిళలు జగిత్యాలకు పెద్దఎత్తున తరలివచ్చారు. ఆ ధార్‌కార్డులు, ధరఖాస్తులతో జిల్లా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. కలెక్టరేట్ నుంచి భారీ ర్యాలీగా యావర్‌రోడ్డు మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు వెళ్లిన మహిళలు ధర్నా చేపట్టి అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. మహిళలతో కలిసి సిపిఎం రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరై వారితో ర్యాలీలో పాల్గొన్నారు. నర్సింగాపూర్‌లోని ప్రభుత్వ భూమిలో పేదలు గుడిసెలు వేసుకునేందుకు ప్రోత్సహించిన ఏడుగురు సిపిఎం నాయకులపై జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.



# రవాణా, బిసి శాఖ మంత్రిగా పొన్నం బాధ్యతల స్వీకారం

### టిఎస్ఆర్టీసి, రవాణా శాఖకు చెందిన మూడు ఫైళ్లపై సంతకం

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈమేరకు సోమవారం ఆయన తెలంగాణ సచివాలయంలోని తన చాంబర్‌లో వేద పండితుల పూజా కార్యక్రమంతో బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పొన్నం కుటుంబ సభ్యులు, పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. కాగా, మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం పొన్నం టీఎస్ఆర్టీసీ, రవాణా శాఖకు సంబంధించిన మూడు ఫైళ్లపై సంతకం చేశారు. మొదటగా ఆర్టీసీ ఫైల్‌పై రూ.375 కోట్ల నిధులు విడుదల చేస్తూ మొదటిసంతకం చేశారు. మంత్రితో రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వాణి ప్రసాద్ సంతకం చేయించారు. ఆర్టీసీకి 3వ త్రైమాసిక బడ్జెట్ కింద పలు రాయితీలకై రూ.375 కోట్ల నిధులు మంత్రి పొన్నం విడుదల చేశారు. బస్‌పాస్‌లకు రాయితీల ఖర్చు రీయింబర్స్‌మెంట్ కోసం రూ.212.50 కోట్లను విడుదల చేస్తూ ఒక ఫైలుపై సంతకం చేశారు. అలాగే, అదే సంవత్సరానికి గాను రూ.162.50ను విడుదల చేస్తూ మరొక ఫైల్‌పై ఎల్. రాజ్యలక్ష్మి, హెడ్ ట్రాన్స్‌పోర్ట్ కానిస్టేబుల్‌కు రూ.లక్ష మెడికల్ క్లెయిమ్ మంజూరు చేస్తూ మూడో ఫైల్‌పై సంతకం చేశారు. అలాగే, కరోనా సమయంలో మృతి చెందిన రవాణా శాఖ ఉద్యోగి పందు బాబు కుటుంబానికి రూ.లక్ష పరిహారంకు సంబంధించిన ఫైల్‌పై కూడా పొన్నం సంతకం చేశారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పొన్నంను మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు వివేక్, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డితో పాటు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు బుర్రా వెంకటేశం, వాణి ప్రసాద్, టీఎస్ఆర్టీసీ ఎండి విసి సజ్జనార్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కిటకిటలాడుతున్న ఆర్టీసి బస్సులు

### • జీరో టికెట్ జారీతో తేలిన లెక్క

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** తెలంగాణలో మహాలక్ష్మి పథకం ఆర్టీసీ బస్సులపై పెద్ద ప్రభావమే చూపిస్తోంది. గతంతో పోలిస్తే ప్రతీ రోజు 13 లక్షల మేర ప్రయాణికుల సంఖ్య పెరిగింది. అదనంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్న వారిలో 90 శాతం మహిళలే అని ఆర్టీసీ అధికారులు పేర్కొంటున్నారు. ఈ కారణంగా ఆర్టీసీకి రోజువారీ ఆదాయం దాదాపు రూ.4.50 కోట్లు పెరిగినట్లు లెక్కలు చెబుతున్నాయి. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించినందున టికెట్ రూపంలో నేరుగా ఆర్టీసీకి ఆదాయం తగ్గింది. అయితే, ఈ పథకంతో ఆర్టీసీ కోల్పోయే ఆదాయాన్ని ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ చేయనున్నందున సంస్థకు అదనపు ఆదాయం సమకూరుతుంది. గతంలో సాధారణ రోజుల్లో ఆర్టీసీకి ప్రతీ రోజూ రూ.13 నుంచి 14 కోట్ల వరకు ఆదాయం వస్తుండగా, ఇప్పుడది రూ.18.25 కోట్లకు చేరుతోంది. గతంలో సాధారణ రోజుల్లో ప్రతీ రోజు ఆర్టీసీ బస్సుల్లో 25 నుంచి 30 లక్షల మంది ప్రయాణించే వారు. ఇప్పుడా సంఖ్య 43 లక్షలు దాటుతోందని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. దీంతో ఈ పథకం ప్రారంభమయ్యాక 40 శాతం పెరిగినట్లు అధికారులు గుర్తించారు. సాధారణంగా ఆర్టీసీ బస్సుల్లో సోమవారం రద్దీ అధికంగా ఉంటుంది. మామూలు రోజుల్లో సగటున 28 లక్షల మంది ప్రయాణిస్తే సోమవారాల్లో ఆ సంఖ్య దాదాపు 6 లక్షలు అధికంగా ఉంటుంది. గత సోమవారం 51 లక్షల మంది ప్రయాణించినట్లు ఆర్టీసీ అధికారులు తేల్చారు. మూడు రోజుల నుంచి జీరో టికెట్ జారీతో మహిళలు ఎక్కడి నుంచి ఎక్కడికి వెళుతున్నారు ? ఎంతమంది ప్రయాణిస్తున్నారు అనే అంశాలపై ఆర్టీసీ అధికారులకు స్పష్టత వచ్చింది. దీనికి ఎంత చెల్లించాలో లెక్కించి ప్రభుత్వం ఆ మొత్తాన్ని ఆర్టీసీకి చెల్లించనుంది.

# ఆసిఫాబాద్ జడ్‌పి చైర్‌పర్సన్ పదవికి ఎన్నికలు నిర్వహించాలి

### రాష్ట్ర ఎన్నికల సంఘానికి బిఎస్‌పి డిమాండ్

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పదవికి తక్షణమే ఎన్నికలను నిర్వహిం చాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, రాష్ట్ర కార్యనిర్వహక కమిటీ కార్యదర్శి అర్షద్ హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి కందికంటి విజయ్‌కుమార్ రాష్ట్ర ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018 ప్రకారం ఏజెన్సీ ఏరియాలోని ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పదవి ఎస్టీ(మహిళ)కు రిజర్వు చేయబడ్డస్థానంలో జనరల్ కేటగిరీకి చెందిన ప్రస్తుత జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావును తాత్కాలికంగా చైర్మన్‌గా ఎంపిక చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమన్నారు. రాజ్యాంగం ప్రకారం ఆదివాసీ గిరిజన మహిళలకు కేటాయించిన స్థానంలో దక్కిన హక్కులను ఆధిపత్య వర్గాలు తమ చేతుల్లోకి తీసుకునే ప్రయత్నం చేస్తున్నారని ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. జిల్లాలో మొత్తం 15 జడ్‌పీటీసీలకు గానూ నలుగురు ఆదివాసీ గిరిజన మహిళలు జడ్‌పీటీసీలుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎటువంటి కాలయాపన చేయకుండా తక్షణమే ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పదవికి ఎన్నికలు నిర్వహించి ఆస్థానంలో ఎస్టీ(మహిళ)ను ఎంపిక చేయాలని కోరారు. ఇందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి ఎన్నికలు జరిగేలా చూడాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.

# జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలి

### గ్రామాల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయండి

### అధికారులతో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**మంథని - ప్రభాతవార్త:** ప్రజాసంక్షేమం అభివృద్ధి ద్యేయంగా ప్రజలకు పాలన అందించే విదంగా అధికారులు ప్రజలకు జవాబుదారి తనంతో విధులునిర్వహించాలని గ్రామాల అబివృద్ధి కోస వాటి అవసరాల కోసం ప్రణాళికలు సిద్దం చేయాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం మంథని మండల పరిషత్తు అధ్యక్షుడు కొండ శంకర్ అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్తు సర్వసబ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా మండలస్థాయి అధికారులకు ప్రజలు వినతి పత్రాలు అందిస్తే వాటిని సత్వరమే పరిష్కారం అయ్యేవిదంగా చూడాలన్నారు. ముఖ్యంగా రెవెన్యూ అధికారులు ఈవిషయంలో తగు జాగ్రత్తలు వహించాలన్నారు. రాష్ట్రంలో ఎన్నికల తరువాత ప్రజల నిర్ణయం మేరకు నూతన ప్రభుత్వం ఏర్పాటైందని ఇక పై మంథని నియోజకవర్గంలో వ్యక్తి కేంద్రంగా కాకుండా ప్రజల కేంద్రంగా ప్రజాసంక్షేమం, అభివృద్ధి ద్యేయంగా పాలన సాగుతుందన్నారు. ప్రభుత్వ పాలనలో అన్ని జవాబుదారి తనం తీసుకవస్తామన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ అధికారులు ఇకనుండి నిబంధనలకు అనుగుణంగా విధులను నిర్వహించాలన్నారు. అధికారులపైన ఏలాంటి రాజకీయ ఒతి _డిలు ఉండవని ప్రజలకు సుపరిపాలన అందించటంలో తనవంతు పూర్తి సహకారం ఉంటుందన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరుగ్యారెంటీల అమలు దిశగా ప్రభుత్వం


మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

చిత్త శుద్దితో పనిచేస్తుందన్నారు. అర్హులైన వారందరికి ఆరుగ్యారెంటీలు అందేవిధంగా అధికారులు తమవంతు కృషిచేయాలన్నారు. మంథని అభివృద్దికి పటిష్ట చర్యలు తీసుకోవటం జరుగుతుందని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిదులు కేటాయించి త్వరిత గతిన అభివృద్ది అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు గ్రామాల అభివృద్దికి సమగ్ర ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు.

# 20న డిఇఇసెట్ సర్టిఫికెట్ వెరిఫికేషన్

### 30న సీట్ల కేటాయింపు

### డిఇఇ సెట్ కన్వీనర్ శ్రీనివాసాచారి

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని డైట్ కాలేజీల్లో డీఈఈసెట్‌లో ప్రవేశాల కోసం గతంలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరు కాని వారు ఈ నెల 20న జిల్లాల్లోని డైట్ కాలేజీల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం హాజరుకావాలని డీఈఈసెట్ కన్వీనర్ శ్రీనివాసాచారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీటు కోసం వెబ్ ఆప్షన్లను ఈ నెల 22 నుంచి 27 వరకు ఇవ్వాలని సూచించారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 30న సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన అభ్యర్థులు జనవరి 1, నుంచి 3 వరకు ఫైనల్ అడ్మిషన్ లెటర్‌ను డౌన్‌లోడ్ చేసుకొని జనవరి 5 లోపుగా కాలేజీల్లో చేరాలని పేర్కొన్నారు. జనవరి 8 నుంచి క్లాసులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. 2023-25 విద్యా సంవత్సరంకు సంబంధించిన అడ్మిషన్లను పూర్తి చేయనున్నట్లు చెప్పారు.



నర్సాపూర్‌లో భూనిర్వాసిత రైతుల పాదయాత్ర

# కొండపోచమ్మ సాగర్ కెనాల్ ప్రాజెక్ట్‌ను రద్దు చేయాలి

### భూనిర్వాసితుల భూములను కాపాడాలంటూ రైతుల పాదయాత్ర

**నర్సాపూర్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** కొండపోచమ్మ సాగర్ సంగారెడ్డి కెనాల్ మెయిన్ ప్రాజెక్ట్ కాలువ రిచ్ 2 కాలువ పనులు రద్దు చేయాలని. భూసేకరణ నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల రైతులు కాళేశ్వరం బాధితుల భూసాదన కమిటీ అధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలుద్దాం భూములను కాపాడుదా మన్న కార్యక్రమంలో భాగంగా సోమవారం పలు గ్రామాల రైతులు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్ర మండల పరిధిలోని పెద్ద చింతకుంట శివారులోని జలహనుమాన్ ఆలయం వద్ద ప్రారంభమై హైదరాబాద్‌లోని ప్రజాభవన్ వరకు కొనసాగనుంది. ఈ పాదయాత్రలో తిమ్మాపూర్, పిల్లుట్ల, బ్రాహ్మణపల్లి, గొల్లపల్లి లింగాపూర్, పెద్దచింతకుంట, చిన్నచింతకుంట గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు. రైతులు మాట్లాడుతూ మా గ్రామాల నుండి వెళుతున్న కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్ట్ పనులు నిలిపి వేయాలని ప్రాజెక్ట్ ను పూర్తిగా రద్దు చేయాలన్నారు.

# మంత్రుల పేషీల్లో మునుపటి సిబ్బందికి బైబై


### పాతవారిని పక్కన పెట్టాల్సిందే

### పిఎ, ఓఎస్డీ, పిఆర్వోల నియామకంలో ఆంక్షలు

### ముఖ్యమంత్రి కార్యాలయ పర్యవేక్షణలో రిక్రూట్‌మెంట్

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** ఇప్పటికే అధికారుల ప్రక్షాళన ప్రారంభించిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తాజాగా మంత్రుల పేషీల్లో సిబ్బంది నియామకం విషయంలోనూ దృష్టి సారించింది. మంత్రుల కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది నియామకం విషయంలో పలు జాగ్రత్తలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా మంత్రుల పేషీల్లో సిబ్బంది నియామకం పట్ల పలు ఆంక్షలు విధించింది. ఇష్టానుసారంగా సిబ్బందిని నియమించుకునే వీలు లేకుండా పరిమితిలు విధించింది. పర్సనల్ సెక్రటరీ (పీఎస్‌న), ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (ఓఎస్‌డీ) నుండి పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ (పీఆర్వో) వరకూ ఎవరిని నియమిస్తున్నా ముందు ముఖ్యమంత్రి కార్యాలయం అనుమతి తప్పనిసరి చేసింది. సీఎం కార్యాలయ అధికారుల పర్యవేక్షణ, అనుమతిని తప్పనిసరి చేసింది. మంత్రులు సిఫారసు చేసిన వారిపై అవసరమైతే ఇంటిలిజెన్సీతో విచారణ చేయించిన తదుపరే వారిచ్చే నివేదిక ఆధారంగా ముఖ్యమంత్రి కార్యాలయం సంబంధిత సిబ్బందికి అనుమతిని ఇవ్వనుంది. గత ప్రభుత్వంలో మంత్రుల వద్ద పని చేసిన వారినెవరినీ ప్రస్తుత మంత్రులెవరూ నియమించు కోరాదని సీఎం కార్యాలయం నుండి అంతర్గతంగా స్పష్టమైన ఆదేశాలు వచ్చాయి. ప్రధానంగా గత ప్రభుత్వంతో సన్నిహిత సంబంధాలు కలిగిన వారు, అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకూడదని నిర్ణయించింది. గత ప్రభుత్వ హయంలో పలువురు మంత్రుల పీఏ, పీఎస్, పీఆర్వోలపై విమర్శలు వచ్చాయి. సీఎం పీఏగా అజిత్‌రెడ్డిని ఉన్నపళంగా పక్కన పెట్టారు. సీఎం పీఆర్వో విజయకుమర్ అకస్మాత్తుగా రిజైన్ చేశారు. అదేవిధంగా మంత్రుల పేషీల్లో మియాపూర్ భూ కుంభకోణంలో పీఎస్ పాత్ర, మరో మంత్రి పేషీలో పనిచేసిన హరీష్, అశోక్‌లను క్యాసినో కేసులో ఈ డీ విచారించడం, ఇంకో మంత్రి పీఆర్వో సెటిల్‌మెంటలు వంటి పలు సంఘటనలు గత ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చాయి. అటువంటి సంఘటనలు ప్రస్తుత ప్రభుత్వంలో పునరావృతం కాకుండా ఉండేలా చర్యలు తీసుకుంటోంది. అంతేకాకుండా మంత్రుల కార్యాలయాల్లో జరిగే కార్యకలాపాలను ప్రతిక్షాలకు లీక్ చేసేవారు, ఇతర పార్టీల సానుభూతి పరులకు ఎక్కడా చోటు లేకుండా సిబ్బంది నియామకం పట్ల ఆచి తూచి నిర్ణయం తీసుకోవాలని సూచనలు చేసినట్లు సమాచారం. మంత్రుల వద్ద పనిచేసేందుకు ఆసక్తి చూపే అధికారులు, సిబ్బంది పట్ల జాగరూకతతో, వారి గుణగణాలు, చివరకు వారి కుటుంబ సభ్యుల వివరాలను కూడా సేకరించాల్సి ఉంటుంది. ప్రతీ మంత్రీ తమ పేషీల్లో పనిచేసే అధికారులు, సిబ్బంది వివరాలను ముందుగా ముఖ్యమంత్రి కార్యాలయానికి విధిగా పంపాల్సి ఉంటుంది. ఇంటిలిజెన్సీ వర్గాల నుండి రిపోర్టు తెప్పించుకుని వాటిని పూర్తి స్థాయిలో పరిశీలించిన తర్వాతే వారి నియామకం పట్ల తుది నిర్ణయం తీసుకోనుంది.

# లిఫ్ట్ ఇస్తానని మాయమాటలు చెప్పి యువతిపై అర్ధరాత్రి సామూహిక అత్యాచారం


నిందితుల వివరాలను వెల్లడిస్తున్న ఎసిపి జైపాల్‌రెడ్డి

### ఐదుగురు నిందితుల అరెస్టు, రిమాండ్

**హైదరాబాద్ (తార్నాక), డిసెంబరు 18, ప్రభాతవార్త:** తార్నాకలో లిఫ్ట్ పేరిట ఓ యువతిపై ఐదుగురు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ సంఘటన లాలాగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ నెల 7న ఘటన జరిగినా పోలీసులు గోప్యంగా ఉంచారు. ఘటన గురించి ఈస్ట్‌జోన్ ఎసిపి జయపాల్‌రెడ్డి, సిఐ మధులత తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 7న అర్ధరాత్రి లాలాగూడ రైల్వేక్వార్టర్స్ వద్ద లాలాపేట్‌కు చెందిన ఓ యువతి ఒంటరిగా నడుచుకుంటూ వెళుతుండగా ఆమె వద్దకు లాలాపేటకు చెందిన బర్నా ఏసు (32) ఆక్టివాపై వచ్చి తాను డ్రాప్ చేస్తానంటూ మాయ మాటలు చెప్పడమే కాకుండా తార్నాకలో దింపుతానని లిఫ్ట్ ఇచ్చాడు. అయితే ఆమెను మాటల్లోపెట్టి ప్రశాంత్‌నగర్‌లోని రైల్వే క్వార్టర్స్ ప్రాంతం లోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లాడు. వెంటనే తన స్నేహితులైన మల్కాజిగిరి చెందిన సేతు మధుయాదవ్ (31), మౌలాలి ప్రంశాంత్‌నగర్‌కు చెందిన సిరిగిరి ప్రశాంత్‌కుమార్ అలియాస్ మిల్కీ బాయ్(20), వస్తం తరుణ్ కుమార్ అలియాస్ పూరి(20), ఉప్పుగూడకు చెందిన కేజోజు రోహిత్ అలియాస్ టక్కర్ కిట్టు(19)లను ఫోన్‌చేసి రప్పించుకున్నాడు. ఆ తర్వాత ఆమెపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారు. అనంతరం నిందితులు ద్విచక్రవాహనంపై ఆమెను తార్నాకలో వదిలిపెట్టి వెళ్లారు. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తామని బెదిరించారు. దీంతో బాధితురాలు భయం తో మిన్నకుండిపోయింది. అయితే కుటుంబసభ్యులు ఆమె అన్య మనస్కంగా, మూభావంగా ఉండటంతో గమనించి ప్రశ్నించగా అసలు విష యం బయటపడింది. దీంతో బాధితురాలి కుటుంబసభ్యులు వెంటనే లాలాగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే పోలీసులు 10 రోజుల తరువాత నిందితులను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. విలేకరుల సమావేశంలో డిఐ ప్రభాకర్, ఎస్సైలు నాగరాజు, సాహెద్ పాష, ప్రకాశ్ రెడ్డి, ఆంజనేయులుతోపాటు క్రైం సిబ్బంది పాల్గొన్నారు.

# కాల్వపల్లి గ్రామమంతా వింత వ్యాధి?

### భయాందోళనలో గ్రామస్తులు...

### ఒకరికి వస్తే ఇంట్లో అందరికీ వచ్చినట్టే

### ముందు జ్వరం, కీళ్లవాపు, దురద, నొప్పులు

### గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు?

**గరిడేపల్లి, డిసెంబరు 18, ప్రభాతవార్త :** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలోని కాల్వపల్లి గ్రామంలో అంతుచిక్కని వ్యాధి కలవరం సృష్టిస్తుంది. గ్రామంలోని ఒక వీధిలో మొదలైన ఈవింత వ్యాధి 20రోజులలో గ్రామం మొత్తం వ్యాపించింది. దీంతో గ్రామస్తులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఈవ్యాధి ఇంటిలో ఒకరికి వస్తే చాలు ఇంటిల్లిపాది వ్యాపిస్తుంది. దీంతో గ్రా మస్తులు ఏం చేయాలో పాలుపోని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. జ్వరంతో మొదలయ్యి రెండు రోజుల్లో జ్వరం తగ్గి అనంతరం కీళ్ల వాపు, విపరీతమైన నొప్పులు వస్తున్నాయని, ఈకీళ్లవాపు నొప్పులు వచ్చిన వారిలో కొంతమంది నడిచే పరిస్థితి కూడా లేదని గ్రామస్తులు తెలిపారు. స్థానిక ఆర్ఎంపిలతో పాటు హుజుర్‌నగర్, కోదాడు, ఖమ్మం ఆసుపత్రులకు వెళ్లి చికిత్స చేయించుకున్నప్పటికి పలితం లేదని, ఇరవై రోజులైనా నొప్పులు తగ్గటం లేదని తెలిపారు. విషయం తెలిసిన వైద్య బృందం ఒకరోజు క్యాంపు నిర్వహించి రక్తనమూనాలు సేకరించా రు. అయితే రక్త పరీక్షల్లో ఏమి తేలలేదని, కేవలం వైరల్ ఫీవర్ అంటున్నారని గ్రామస్తులు తెలిపారు. అయితే ఒకరితో మొదలయ్యి నేడు ఊరంతా పాకిందని దాదాపు గ్రామంలో ఈవ్యాధి సోకని వారు ఎవరులేరని మాజి స ర్పంచు సూరయ్య తెలిపారు. ఈవ్యాధి సోకిన వారిని ఎవరైన చూసేందుకు వస్తే వారికి కూడా వ్యాపిస్తున్న విషయాన్ని గమనించినట్లు ఆయన తెలిపారు. అదే గ్రామానికి చెందిన సత్యనారాయణ అనే బస్సు డ్రైవర్ ఈవ్యాధి బారిన పడి 20రోజులయ్యిందని ఖమ్మం ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకున్నట్లు తెలిపారు. అక్కడ రక్త పరీక్షలో వైరల్ జ్వరంగా తేలినట్లు వైద్యులు తెలిపినట్లు చెప్పారు. అయితే జ్వరం తగ్గిన అనంతరం భరించలేనంత కీళ్ల నొప్పులు, వాపులు, దురద వసుందని జ్వరం తగ్గి 20 రోజులు దాటినా ఇప్పటికి కీళ్ల నొప్పులు తగ్గలేదని తెలిపారు.


కాల్వపల్లిలో ఈ వ్యాధి సోకి వాపుతో ఒక వ్యక్తి కాళ్లు

**మండల వైద్యాధికారి వివరణ**

మండలంలోని కాల్వపల్లిలో ఈరకమైన వ్యాధి సోకిన విషయం వాస్తవమేనని తెలిపారు. ఈవిషయం తెలిసిన వెం టనే అప్రమత్తమై గ్రామంలో రక్త నమూనాలు సేకరించినట్లు తెలిపారు. అయితే రక్త పరీక్షల్లో డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా లాంటి వ్యాధులున్నట్లు తేలలేదని తెలిపారు. ఈవిషయాన్ని జిల్లా వైద్యాధికారులకు తెలియచేసినట్లు తెలిపారు. కాల్వపల్లిలో మంగళ వారం నుంచి మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.




## వన్డేల్లో కివీస్‌పై పాకిస్థాన్ మహిళా జట్టు తొలి విజయం

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** పాకిస్థాన్ మహిళల జట్టు వన్డేల్లో న్యూజిలాండ్‌పై తొలి విజయం సాధించింది. న్యూజిలాండ్ గడ్డపై జరిగిన మూడో వన్డేలో ఉత్కంఠ రేపిన సూపర్ ఓవర్ థ్రిల్లర్‌లో కివీస్‌ను 3 పరుగుల తేడాతో మట్టి కరిపించింది. సూపర్ ఓవర్‌లో మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ వికెట్ నష్టపోకుండా 11 పరులు కొట్టింది. అనంతరం న్యూజిలాండ్ 2 వికెట్ల నష్టానికి 8 పరుగులు మాత్రమే చేసింది. దాంతో పాకిస్థాన్ వన్డేల్లో న్యూజిలాండ్‌పై డెవినే చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది.



సూపర్ ఓవర్‌లో తొలుత పాక్ బ్యాటింగ్ చేసి 11 పరుగులు బాదింది. అమేలియా కేర్ వేసిన తొలి బంతికి అలియా బౌండరీ బాదింది. రెండో బాల్‌కు రన్ రాలేదు. మూడు, నాలుగో బంతికి రెండేసి పరుగులు వచ్చాయి. ఐదో బంతికి సింగిల్, ఆరో బంతికి ఫాతిమా సనా రెండు పరుగులు తీసింది. అనంతరం న్యూజిలాండ్ బ్యాటర్ అమేలియా కేర్ సదియా ఇక్బాల్ వేసిన రెండో బంతికే ఔటయ్యింది. ఆ తర్వాత డెవినే ఒకసిక్స్ కొట్టింది. ఆఖరి బంతికి డేవినే ఔట్ కావడంతో న్యూజిలాండ్ 8 పరుగులకే పరిమితమైంది. మొదట ఆడిన న్యూజిలాండ్ 8 వికెట్ల నష్టానికి 251 పరుగులు చేసింది. అమేలియా కేర్ 77 పరుగులు, మడ్డీ గ్రీన్ 65 పరుగులతో అర్థ శతకాలతో రాణించారు. భారీ ఛేదనలో పాకిస్థాన్ బ్యాటర్లు బిస్మాహ్ మరూఫ్ 68 పరుగులు, అలియా రియాజ్ 44 పరుగులు దంచికొట్టారు. మిగతా బ్యాటర్లు చేతులెత్తేయడంతో పాక్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 251 పరుగులు చేసింది. స్కోర్లు సమ కావడంతో విజేతను నిర్ణయించేందుకు అంపైర్లు సూపర్ ఓబర్ నిర్వహించారు.




## ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో మళ్లీ నంబర్ 1 స్థానానికి భారత్ జట్టు

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** ప్రపంచ టెస్ట్ చాంపియన్ షిప్ 2023-25 పాయింట్ల పట్టికలో భారత్ జట్టు మళ్లీ నవంబర్ 1 స్థానానికి ఎగబాకింది. ఆస్ట్రేలియాతో జరిగిన పెర్త్ టెస్ట్‌లో పాకిస్థాన్ ఓటమితో రెండో స్థానంలో ఉన్న టీమిండియాకు కలిసొచ్చింది. దీంతో పాయింట్ల పట్టికలో భారత్ మొదటి స్థానానికి చేరుకుంది. ఇక ఆస్ట్రేలియా చేతిలో భారీ ఓటమితో పాకిస్థాన్ రెండో స్థానానికి పడిపోయింది. ప్రస్తుతం భారత్, పాక్ 66.67 శాతం విజయాలతో ఉన్నాయి. 50 శాతం విజయాలతో న్యూజిలాండ్ మూడో స్థానంలో నిలిచింది. స్వదేశంలో న్యూజిలాండ్‌పై చారిత్రాత్మక టెస్ట్ విజయం సాధించిన బంగ్లాదేశ్ నాలుగు, ఆస్ట్రేలియా ఐదు, వెస్టిండీస్ ఆరు స్థానాల్లో పాయింట్ల పట్టికలో కొనసాగుతున్నాయి. వరుసగా రెండు సార్లు వరల్డ్ టెస్ట్ చాంపియన్ షిప్ ఫైనల్ చేరిన టీమిండియా అనూహ్యంగా ఆఖరి మెట్టుప తడబడింది. దాంతో ఈ సారి ఎలాగైనా టెస్ట్ మ్యాచ్‌ను దక్కించుకోవాలనే కసితే భారత్ ఆటగాళ్లు ఉన్నారు. వరల్డ్ టెస్ట్ చాపియన్ షిప్ 2023-25 సైకిల్‌లో భాగంగా 2024 సంవత్సరంలో భారత్ 16 టెస్ట్‌లు ఆడనుంది. ప్రస్తుతం రోహిత్‌శర్మ నేతృత్వంలోని భారత్ రెండు టెస్టుల సీరిస్ కోసం దక్షిణాఫ్రికాలో పర్యటిస్తోంది. ఈ నెల 26 నుండి ఇరు జట్ల మధ్య టెస్ట్ సమరం షురూ కానుంది. వచ్చే ఏడాది జనవరిలో ఇంగ్లండ్ జట్టు భారత్ పర్యటనకు రానుంది. నాలుగు టెస్టుల సిరీస్‌లో మొదట టెస్టు 2024 జనవరి 25న హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో జరగనుంది.

## ఐపీఎల్ మాక్ వేలంలో భారీ ధర పలికిన ఆటగాళ్లు

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు (ఐపీఎల్) సంబంధించి జరిగే వేలానికి ముందు నిర్వహించిన మాక్ వేలంలో పలువురు ఆటగాళ్లకు భారీగా ధర పలికింది. వేలానికి ఈ నెల 19వ తేదీన జరిగే వేలానికి ముందు సోమంవారం జియో సినిమా దీన్ని నిర్వహించింది. ఈ వేలంలో భారీధర కొల్లగొట్టిన వారిలో అగ్రస్థానంలో స్టార్క్ ఉండగా, రెండోస్థానంలో కమిన్స్ ఉన్నా డు. అలాగే ఎవరూ ఊహించని విధంగా శార్దూల్ ఠాకూర్ కూ అధిక ధర పలికింది. ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్‌తో పాటు, ఆ జట్టు సారధి పాట్ కమిన్స్‌లు ఈ మాక్ వేలంలో భారీ ధరను దక్కించుకున్నారు. మిచెల్ స్టార్క్ గతంలో ప్రాతినిధ్యం వహించిన బెంగుళూరుకు చెందిన రాయల్ ఛాలెంజర్స్ అతడిని ఏకంగా 18.5కోట్ల రూపాయలుపెట్టి దక్కించు కుంది.




ఇక వన్డే ప్రపంచ కప్‌లో అందరి దృష్టిని ఆకర్షించిన దక్షిణాఫ్రికా స్టార్ పేసర్ రెరాల్డ్ కోయెట్జ్ కూడా 18 కోట్ల రూపాయల మేర ధర పలకగా, ఆసిస్‌కు చెందిన పాట్ కమిన్స్‌ను హైదరాబాద్‌కు చెందిన సన్ రైజర్స్ రూ. 17.50కోట్లు వెచ్చించి సొంతం చేసుకుంది. గత 2సీజన్లలో అటు బ్యాటింగ్ తో పాటు, బౌలింగ్‌లో కూడా విఫలమవుతున్న శార్దూల్ ఠాకూర్ అయితే ఏకంగా రూ.14 కోట్ల చొప్పున ధర దక్కించుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. భారత మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, పార్థీవ్ పటేల్, అనిల్ కుంబ్లేతో పాటు, ఆర్సీబీ మాజీ డైరక్టర్‌ఐక్ హెసెన్, ఇంగ్లండ్ మాజీ సారధి ఇయాన్ మోర్గాన్‌లు ఈ మాక్ వేలంలో పాల్గొన్నారు. హైదరాబాద్ తరపున ఈ వేలంలో పాల్గొన్న మోర్గాన్, కమిన్స్‌కు భారీ ధరకు వెచ్చించగా, గుజరాత్ తరపున పార్థీవ్ పటేల్ కోయెట్జ్ కోసం పోటా పోటీగా వేలం పాడాడు. ఇక తన సుదీర్ఘ కెరీర్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌తోనే ఆడిన సురేశ్ రైనా, సీఎస్కే ప్రతినిధిగా వ్యవహరించిన హసరంగ, ట్రావిస్ హెడ్, జోష్ హెజిల్‌వుడ్ వంటి ఆటగాళ్లను దక్కించుకున్నాడు. పంజాబ్ కింగ్స్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న అనిల్ కుంబ్లే, శార్దూల్ ఠాకూర్‌కు 14 కోట్ల రూపాయల చొప్పున ధర పలకడం విశేషం. లంక యువ పేసర్ దిల్షాన్ మధుశంకను కోల్‌కతా నైట్ రైడర్స్ 10.50 కోట్ల రూపాయలకు దక్కించుకుంది. అయితే మాక్ వేలంపాటలో అత్యధిక ధర పలికిన ఆటగాళ్లంతా ప్రధానంగా బౌలర్లే కావడం గమనార్హం. దుబాయ్‌లో ఈ నెల 19వ తేదీన జరగనున్న అసలైన వేలంలో కూడా ఈ 10 ఫ్రాంచైజీలు బౌలర్ల మేదే దృష్టి సారించనున్నట్లు సమాచారం.

## నవీన్ ఉల్ హక్‌కు భారీ షాక్

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** గత ఏడాది ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీతో గొడవపడి అతడి అభిమానుల ఆగ్రహానికి గురైన అఫ్ఘానిస్తాన్ పేసర్ నవీన్ ఉల్ హక్‌కు భారీ షాక్ తగిలింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వేదికగా జరిగే ఇంటర్నేషనల్ లీగ్ టీ20 (ఐఎల్‌టీ 20) ఈ అఫ్ఘనిస్థాన్ పేసర్‌పై 20 నెలల పాటు నిషేధం విధించింది. ఈ లీగ్‌లో షార్జా వారియర్స్ తరపున ఆడుతున్న నవీన్ రెండుతో పాటు, మూడో సీజన్‌కూ దూరమవనున్నాడు. కోహ్లీ అభిమానులతో మ్యాంగో మ్యాన్ అని పిలిపించుకున్న నవీన్ నిషేధానికి కారణం ఏమిటనేది తెలుసుకుంటే ఐఎల్‌టీ 20లో భాగంగా నవీన్ ఉల్ హక్ షార్జా వారియర్స్ తరపున ఆడుతున్నాడు. అయితే వచ్చే జరుగబోయే రెండో సీజన్ కోసం ఇటీవలే రిటెన్షన్ ప్రక్రియ కూడా మొదలైంది. ముందస్తు ఒప్పందంలో భాగంగా షార్జా టీమ్ నవీన్‌ను రెండో సీజన్‌లో కూడా రిటైన్ చేసుకుంది. ఆ మేరకు అతడికి పేపర్లు పంపినా అగ్రిమెంట్ మీద సంతకం చేయ లేదు. దీనిపై పలు మార్లు అతడిని సంప్రదించినా నవీన్ నుండి ఏ స్పందనా రాకపోవడతో షార్జా జట్టు అఫ్టాన్ పేసర్ నిబంధనలను ఉల్లంఘించాడని ఆరోపిస్తూ ఇంటర్నేషనల్ లీగ్ టీ 20 క్రమశిక్షణా కమిటీకి ఫిర్యాదు చేసింది. దీంతో విచారణ చేపట్టిన డిసిప్లినరీ కమిటీ నవీన్‌పై ఇంటర్నేషనల్ లీగ్ టీ 20లో 20 నెలల పాటు నిషేధం విధించింది.




## ఐటి రంగంపై ఆర్థికమాంద్యం ఎఫెక్ట్..

**న్యూఢిల్లీ, డిసెంబరు** 18: ఐటి రంగం ఈ యేడా ది తీవ్ర ఒడుదుడుకుల మధ్య కొట్టుమిట్టాడుతోంది. గతంలో ఎన్న డూ లేనంతగా ఈ యేడాది వేలాది మంది ఉద్యోగులు కొలువులు కోల్పోయి రోడ్డున పడ్డారు. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, సేల్స్ ఫోర్స్, ట్విట్టర్ ఇలా ఒకటేమిటి అనేక సంస్థలు ఖర్చు తగ్గింపులో భాగంగా వేలాది మందిని తొలగించాయి. ఇక పింక్‌స్లిప్‌ల బాధ వదిలి పోయిందనుకుంటున్న వేళ ఐటి రంగంలో మరోమారు కుదుపు కనిపిస్తోం ది. ప్రపంచ ఆర్థిక మాంద్యం నేపథ్యంలో బెంగ ళూరులోని ఐటి సంస్థలు షాకింగ్ నిర్ణ యాలు తీసుకుంటున్నాయి.



ఉద్యోగుల వార్షిక వేతన పెంపు, ఉద్యోగులకు ప్రమో షన్లు నిలిపి వేయాలని నిర్ణ యించాయి. బెంగళూరు కేంద్రంగా పనిచేసే దిగ్గజ ఐటి సంస్థ ఇన్ఫోసిస్ తన ఉద్యోగు లకు ఇచ్చే వార్షిక పెంపును 10శాతం లోపుకే పరిమితం చేసింది. అమెరికా, యూరప్‌లో ప్రధాన కార్యాలయాలు కలిగి బెంగళూరులో సేవలందిస్తున్న గ్లోబల్ ఐటి కంపెనీల్లోనూ దాదాపు ఇదే పరిస్థితి నెలకొంది. నిజానికి ఉద్యోగాల తొలగింపులు ఈ యేడాది మొదట్లోనే ప్రారంభమైనప్పటికీ ఆరు నెలల్లో అంతా సమసిపోయి మళ్లీ ఐటి రంగం పట్టాలెక్కుతుందని భావించారు. అయితే పరిస్థితి మళ్లీ మొదటికే రావడం ఆందోళన కలిగిస్తోంది. ఇక కొత్తగా అడుగు పెట్టిన సంస్థలైతే పెంపు మాటనే పక్కనపెట్టే శాయి. సాధారణంగా ఐటి కంపెనీల్లో వార్షిక పెంపు 20శాతం వరకు ఉంటుంది. ప్రమో షన్లు పొందిన వారికి ఇది దాదాపు 50 శాతం వరకు ఉంటుంది. అయితే ఈ సారి ప్రమోషన్లను నిలిపివేశారు. ఇప్పటికే ప్రమో షన్లు పొందిన వారికి కూడా 10 నుంచి 20శాతంలోపే పెంపు ఇస్తున్నట్లు తెలిసింది. అమెరికా ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న కంపెనీ ఉద్యోగి ఒకరు తెలిపారు. ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే 2007, 2009 నాటి పరిస్థితులు కనిపిస్తున్నాయని ఐటి నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉద్యోగుల స్థానాన్ని ఆక్రమిస్తుండడం ఆందోళన కలిగిస్తోందని ప్రముఖ టెక్ కంపెనీ సీనియర్ హెచ్‌ఆర్ మేనేజర్ ఒకరు తెలిపారు.

# వాణిజ్యం

## సంపద సృష్టిలో రిలయన్స్ టాప్

**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** స్టాక్ మార్కెట్లో రిల యన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్‌ఐఎల్) హవా కొనసాగుతోంది. గత ఐదేళ్లలో ఈ కంపెనీ షేర్లు ఇన్వెస్టర్లకు రూ.9,63,800 కోట్ల సంపద సృష్టించి పెట్టాయి. ఇదే సమయంలో అదానీ గ్రూప్ ప్రధాన కంపెనీ అదానీ ఎంటర్‌ప్రైజెస్ టాప్ ఆల్‌రౌండ్ వెల్త్ క్రియేటర్‌గా నిలిచినట్లు ఒక నివేదిక వెల్లడించింది. ఈ లెక్కన 2018లో అదానీ ఎంటర్‌ప్రైజెస్ కంపెనీ షేరు గత ఐదేళ్ల లో యేటా 78శాతం చొప్పున ఇన్వెస్టర్లకు లాభా లు పంచింది. స్టాక్ మార్కెట్లో కంపెనీల పని తీరు ఆధారంగా ఈ నివేదిక రూపొందించింది. ఇన్వెస్టర్లకు అత్యధికంగా రూ.9,63,800 కోట్ల సంపద సృష్టించడంతో రిలయన్స్ ఇండస్ట్రీస్



వరుసగా ఐదోసారీ ఈ జాబితాలో అత్యధిక సంపద సృష్టికర్తగా నిలిచింది. టిసిఎస్ రూ.6,77,400 కోట్లు, ఐసిఐసిఐ బ్యాంకు రూ.4,15,500 కోట్లు, ఇన్ఫోసిస్ రూ.3,61,800 కోట్లు, భారతీ ఎయిర్‌టెల్ రూ.2,80,800 కోట్లు వరుసగా తర్వాతి స్థానాల్లో నిలిచాయి. గత ఐదేళ్లలో అత్యంత వేగంగా సంపద సృష్టించిన టాప్ 10 కంపెనీల షేర్లలో రూ.10 లక్షల మదుపు చేస్తే, ఆ పెట్టుబడుల విలువ యేటా 59శాతం వృద్ధితో ఇప్పుడు రూ.కోటికి చేరినట్లు నివేదిక తెలిపింది. కాగా గత ఐదేళ్లలో దేశంలోని టాప్-100 లిస్టెడ్ కంపెనీలు ఇన్వెస్టర్లకు రూ.70.5 లక్షల కోట్ల సంపద సృష్టించి పెట్టాయి. అంతకు ముందు ఐదేళ్లలో సృష్టించిన రూ.92.2 లక్షల కోట్లతో పోలిస్తే ఇది తక్కువే. ఇదే సమయంలో సంపద సృష్టి వేగం కూడా 28శాతం నుంచి 21 శాతానికి పడిపోయింది. అయితే బిఎస్ఇ సెన్సెక్స్ వృద్ధి రేటు 12శాతంతో పోలిస్తే ఇది తొమ్మిది శాతం ఎక్కువని నివేదిక వెల్లడించింది.

## 10% ఉద్యోగులకు ఉడాన్ ఉద్వాసన

ముంబై, డిసెంబరు 18: ఇ-కామర్స్ యూనికార్న్ ఉడాన్ రూ.2,800 కోట్ల మూలధనాన్ని సమీకరించిన తర్వాత తాజాగా 150 మంది ఉద్యోగులను అంటే 10శాతం తొలగించినట్లు తెలిపింది. ఉడాన్ తన సరఫరా గొలుసును బలోపేతం చేయడానికి, తాజా నిధులతో ఇతర సంస్థలతో తమ భాగస్వామ్యాన్ని పెంచడానికి ప్రణాళిక వేసినట్లు పేర్కొంది. ఇప్పటి వరకు కంపెనీలోని ఎఫ్‌ఎంసిజి బృందం దేశ వ్యాప్తంగా పనిచేసేదని సంస్థ ప్రతినిధులు తెలిపారు. కానీ ప్రస్తుతం క్లస్టర్ వారీగా కార్యకలాపాలు నిర్వహించనున్నట్లు కంపెనీ ఒక నివేదికలో తెలిపింది. కొన్ని సంవత్సరాలుగా స్థిరమైన వ్యాపారాన్ని నిర్మించడానికి భారీగా పెట్టుబడులు పెట్టామని, వ్యాపారాన్ని మరింత మెరుగుపరచడానికి, స్థిరంగా వృద్ధి చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. అయితే అందులో భాగం గా కంపెనీ ఇప్పటికే గణనీయమైన పురోగతి సాధించిందని కంపెనీ ప్రతినిధి ఒకరు తెలిపారు. కంపెనీ తాజాగా నవంబర్ లో రూ.990 కోట్ల మేర కన్వర్టబుల్ నోట్లను సేకరిం చిన తర్వాత ఉడాన్10శాతం ఉద్యోగులను తొలగించినట్లు తెలిసింది. కంపెనీ కార్యకలాపాల్లో వస్తున్న మార్పు తో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ యేడాది ఇప్పటి వరకు రూ.2800 కోట్ల మేర నిధులు సమీకరించింది. గతేడాది జూన్ నుంచి నవంబర్ వరకు 500 మంది ఉద్యోగులను తొలగించింది. ఇదిలా ఉండగా, 2025లో ఇనిషి యల్ పబ్లిక్ ఆఫర్‌గా స్టాక్ మార్కెట్లోకి రానున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. ఉడాన్‌ను 2016లో ముగ్గురు ఐఐటి పూర్వ విద్యార్థులు అమోద్ మాల్వియా, సుజీత్ కుమార్, వైభవ్ గుప్తా స్థాపించారు. వీరు గతంలో ఫ్లిప్‌కార్ట్‌లో పనిచేశారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14